VISALAANDHRA, VIJAYAWADA-4, Phone. 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 38 | విజయవాడ • 21-4-1964 మంగళవారం [6 పేజీలు 7 న.పై

వ్యక్తుల, గ్రూపుల స్వప్రయోజనాలకు బ్యాంకులు తోడ్పడినట్లయితే జాతీయకరణ అనివార్యం

కేంద్ర గనులు, ఉక్కు-శాఖమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరిక

బ్యాంకింగ్ పరిశ్రమ నిర్వహణలో నూతన భావాలను స్వీకరించటం అవసరమని ప్రకటన

మంగుళూరు, ఏప్రిల్ 19

"బ్యాంకులు దేశ ప్రయోజనాల కనుగుణంగా, సమర్థవంతంగా పనిచేసినట్లయితే వాటిని జాతీయం చేయవలసిన అవసరం ఉండదు. అలాకాక బ్యాంకులను వ్యక్తిగత ప్రయోజనాలకుగాని, ఒక గ్రూపు దోపిడీ చేయడానికిగాని వినియోగించుతూ ఉంటే దానిని అరికట్టుటకు వేరే మార్గం లేదనుకుంటే అప్పుడు అనివార్యంగా బ్యాంకులను జాతీయం చేయవలసి రావచ్చునని" ఉక్కు, గనుల శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నారు.

బ్యాంకింగు పరిశ్రమలో పాతకాలపు భావాలకు స్వస్తిచెప్పి నూతన భావాలకు దేశ ప్రయోజనాలకు అవకాశం యివ్వాలని, అపుడేదేశం అభివృద్ధి చెందుతుందని ప్రజలు పొదుపుచేసే డబ్బు సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అన్నారు.

మణిపాల్‌లో రూ 12 లక్షల నిలువ చేసే ఒక బ్యాంకు భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రిగా విదంగా అన్నారు.

బ్యాంకులు కేవలం ఆస్తులపైనే కాక ప్రజలభావాలపై ఆధారపడి ఉండాలి. నూతన సంస్థలను, నూతన పరిశ్రమలను నిర్మించగల్గిన ప్రజాశక్తిపై ఆధారపడాలి. అప్పుడే ప్రజలు పొదుపు చేసిన డబ్బు దేశాభివృద్ధికి వినియోగింపబడం సాధ్యమవుతుంది.

నూతన భావాలకు అనుగుణ్యంగా నడువలేనివారు కొంతకాలం పక్కకు తప్పకోవాలి. వచ్చే పదిహేను సంవత్సరాలు దేశం అభివృద్ధి చెందడానికి అవకాశం యిస్తాయి. ఆ తరువాత కావలిస్తే ఇంకా రంగంలో ఉంటే నూతన పరిణామాలలో చేతులు కలపవచ్చు.

నూతన భావాలను అమలుజేయడంలో తప్పులు చేయడం కాదు. చేసిన తప్పునే తిరిగి చేయడం అనలు సమస్య. మన తప్పు ఏమిటో తెలుసుకొనే విజ్ఞత ప్రదర్శించాలి.

తెలుసుకున్న తరువాత చేసిన ఈ తప్పు అంగీకరించడానికి ధైర్యంకల్గి ఉండాలి

"జాతీయాభివృద్ధికి తోడ్పడిన బ్యాంకులు, అట్టి బ్యాంకులను నిర్వహించుతున్నవారు లేకపోలేదు. కాని అదే సమయంలో వ్యక్తి ప్రయోజనాలకు స్వార్థపరత్వానికి బ్యాంకులను వినియోగించుకుంటున్న ఉదాహరణలు కూడా ఉన్నాయి. ఇటువంటివారిపై ఒక కన్ను వేసి ఉంచాలి"

బ్యాంకులను జాతీయంచేసి నంతమాత్రాన పురాతన భావాలను వదలలేకపోతే, అప్పుడు ఈ జాతీయకరణ చేయబడిన బ్యాంకులు అభివృద్ధికి బదులు, నిరాశా నిస్పృహలకు, మందకొడితనానికి నిలయాలవుతాయి. అందుచేత చిట్టచివరకు యిది ప్రభుత్వరంగమా, లేక ప్రైవేటురంగమా? అనే విషయాన్ని అటుంచి ఈ బ్యాంకులను నిర్వహించేది ఎవరూ అన్నది ప్రధాన సమస్య అవుతుంది. అంటే నూతన విధానాలను అవలంబించేవారిపై అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

సౌఖ్యలుహాండే ధనికులు ఇకా ఎక్కువ సౌఖ్యాలు పొందడంకోసం గాక దారిద్ర్యంతో బాధపడుతున్న లక్షలాది ప్రజల పరిస్థితులను మెరుగుపరచడానికి వారి పట్ల నూతన విధానాలను అవలంబించడానికి ప్రజలు ముందుకు నడవాలి. అదే మన జాతీయ లక్ష్యంగా ఉండాలి" అన్నారు.

బ్యాంకులు నిజాయితీగా ప్రవర్తించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఎక్కువ డిపాజిట్లను పొందగలవు. బ్యాంకులు అభివృద్ధి చెందడానికి వీటిపట్ల ప్రజల నమ్మకం ఎక్కువ కావాలి. ఈ బ్యాంకులు మొత్తం దేశాభివృద్ధికి తోడ్పడాలి అన్నారు.

గుత్త సంస్థల విచారణ కమిటీ

మే నెల మొదట్లో విచారణ ప్రారంభం

మద్రాసు, ఏప్రిల్ 19

భారతప్రభుత్వం నియమించిన గుత్త సంస్థల విచారణకమిటీ తన కార్యక్రమాన్ని మే మొదటిమొంటి ప్రారంభిస్తుందని ఈకమిటీ సభ్యుడు శ్రీ ఆర్. సి. దత్తు నేడిచ్చిన పత్రికలవారికి తెలియ జేశారు.

శ్రీ దత్తు హైదరాబాదునుంచి నేటి ఉదయం మద్రాసుకు వచ్చారు. భారతదేశం మొత్తం మీద కంపెనీల చట్టంక్రింద రిజిస్టరయిన కంపెనీలు 25,500 ఉన్నాయని శ్రీ దత్తు తెలియజేశారు

శ్రీ దత్తు యిచ్చుట నుండి పుదుచ్చేరి వెళ్ళారు అక్కడ ప్రెంచి చట్టాలనుండి భారత చట్టాలలోనికి మార్చుటవలన వచ్చిన సమస్యలనుగురించి కంపెనీలచట్టం అమలుజరిపే అధికారులతోచర్చలు జరుపుతారు. మాజీ ప్రెంచి ప్రాంతాలలో సుమారు యాభై కంపెనీలు ఉన్నాయి వీటిలో నాలుగు పబ్లిక్ రంగంలో ఉన్నాయి

శ్రీ దత్తు రేపు యిక్కడకు తిరిగి వచ్చిన తరువాతనగరంలోని వాణిజ్యమండలిసభ్యులను కలుసుకుంటారు.

పంచదార ధరలు పంపిణీపై కంట్రోలు

శాశ్వతంగావుంటుందని శ్రీ స్వరణ్ సింగ్ ప్రకటన

కాన్పూర్, ఏప్రిల్ 19

పంచదార ధరలపైన, పంపకంపైన కంట్రోళ్ళుశాశ్వతరూపంధార్చినవని, ఇందానిపై ఎవరికీ ఎట్టి సందేహం ఉండనవసరం లేదని కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడిక్కడ అన్నారు.

పంచదార పరిశ్రమ, బెల్లం, కండసార మూడింట మధ్యచెరకును సమానంగా పంపకం చేసే విధానాన్ని రూపొందించవలసిన అవసరం ఉందనీ, అదేవిధంగా చెరకు ఫ్యాక్టరీ అవసరాలను తీర్చకుండా నే ఇతరవాటికి ఎందుకు మళ్ళించారో కూడ తెలుసుకో వలసి ఉందని ఆయన అన్నారు.

ఆహారమంత్రి నేడిక్కడ భారత పంచదార సాంకేతిక నిపుణులు, దక్కన్‌పంచదార సాంకేతిక నిపుణుల సంయుక్త మహాసభలో ప్రసంగిస్తూ పంచదార ఫ్యాక్టరీలులేని ప్రాంతాలలో లక్షలాది ఎకరాలసుకూడ చెరకు వ్యాపించి ఉన్నదని అన్నారు.

పంచదార, బెల్లం, కండసార తయారికి కావలసిన చెరకును పొందేందుకు వీలుగా తగిన విధానాన్ని రూపొందించవలసిన అవసరం ఉంది అని ఆయన అన్నారు.

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత పారిశ్రామికీకరంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించింది. దేశంలో సరియైన వనరులు, లేకపోయినప్పటికీ మన సాంకేతిక నిపుణుల సామర్థ్యం, పట్టుదల, కృషివల్లనే ఇంత అభివృద్ధి చెందామని ఆయన అన్నారు. పంచదార పరిశ్రమ సంవత్సరానికి దాదాపు రూ॥ 150 కోట్లను రైతులకు చెల్లించుచుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దాదాపు 40 కోట్లు చెల్లించుచుంది. గతమూడు సంవత్సరాలలో పంచదార ద్రవ్యాన్ని తగినంతగా చెరకు పరిశ్రమ సంపాదించిందని ఆయన అన్నారు.

ఉత్తర భారత దేశంలో పంచదార పరిశ్రమను సహాయ పడేందుగాను తీసుకొనే చర్యలను ఆహార మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

సగటు రాబడి పెరిగే విధంగా చెరకు ఉత్పత్తిని పెంచాలి. ఫ్యాక్టరీలు, బెల్లం, కండసార మూడింటిమధ్య చెరకు సమానంగా పంపకం చేసే విధానాన్ని రూపొందించవలసిన అవసరం ఉందనీ, అదేవిధంగా చెరకు ఫ్యాక్టరీ అవసరాలను తీర్చకుండా నే ఇతరవాటికి ఎందుకు మళ్ళించారో కూడ తెలుసుకో వలసి ఉందని ఆయన అన్నారు.

షేక్ అబ్దుల్లాకు జ్వరం తగ్గుదల

శ్రీనగర్, ఏప్రిల్ 19

షేక్ అబ్దుల్లాకు నేటి సాయంత్రం జ్వరతీవ్రత బాగా తగ్గిపోయి ఆయన బాగా ఉల్లాసంగా ఉన్నారు.

ఆయనకు వైద్యం చేస్తున్న డాక్టర్లు ఆయన కుమారుడు డా॥ ఫరూక్‌లు ఒక రోజంతా సంపూర్తి విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు సలహా యిచ్చారు.

హోలాని మసూదీ, రాజకీయ మహాసభ అధ్యక్షుడు ఘులాం మహమ్మద్ కారా, పైలెట్ ప్రాజెక్ట్ అధ్యక్షుడు ఘులాం రసూల్ కోచన్‌లతో షేక్ అబ్దుల్లా రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిపై చర్చలు జరిపారు.

షేక్ అబ్దుల్లాకు గఫర్‌ఖాన్ సందేశం

శ్రీనగర్ ఏప్రిల్ 19

షేక్ అబ్దుల్లా త్వరలోనుండి విడుదల అయి సందుకు హర్షం ప్రకటిస్తూ ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ ఒకసందేశంపంపారు. సర్హద్దు పాకిస్తాన్‌లోని పద్దాన్ నుండి శ్రీ గఫర్‌ఖాన్ ఈ సందేశం పంపారు.

ఢిల్లీకి అమెరికా వ్యవసాయ మంత్రి రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

అమెరికా వ్యవసాయశాఖ మంత్రి ఆర్విల్ ఎల్. ఫ్రీమన్ వారం రోజులపాటు పనిమీదఢిల్లీలో పర్యటించడానికి నేటిక్కడికి వచ్చారు. కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ రాంసుభాగ్‌సింగ్ ఆయనకు స్వాగతం ఇచ్చారు.

మూడింటిమధ్య చెరకు పంపకం సమానంగా ఉండే విధానాన్ని రూపొందించాలి. చెరకును సక్రమంగాను, పూర్తిగా వినియోగించుకోవడంగా ఉపయోగించుకునేందుకు ఆధునిక పరిశ్రమలు, యంత్రాలు అవసరం.

గోపాలుని రక్షించిన గోవులమంద

సూరత్, ఏప్రిల్ 20

గుజరాత్ రాష్ట్రం, డాంగ్స్ జిల్లాలో వనార్ గ్రామం సమీపంలోఉన్న అరణ్యంలో గత వారం ఒకగోపులమంద పశువుల కాపరిని పెద్దపులి దాడిజరకుండా తప్పించడమేకాక, సమైక్యశక్తితో ఎదిరించి పెద్దపులినే మట్టుబెట్టిన సాహసిక ఘటన ఒకటి నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ సంఘటన యిలా జరిగింది:

పశువుల కాపరి తన ఆలమందను మేతకై అరణ్యప్రాంతంలో ఉన్న పచ్చగడి మీదుకు తోలుకు పోయాడు, ఆ సమయంలో చెట్ల గుబురుల మాటున దాగి వున్న పెద్దపులి, ఐయిటికివచ్చి ఆలమందపై బడింది. ఇదిచూసిన పశువులకాపరి పెద్దపులినెదిరించి దానితో కొనసేపు తన చేతిక్రర్రతో పోరాడాడు. అయితే చివరకు పెద్దపులి వ్యూహాతాల ఫలితంగా పశువుల కాపరి తీవ్రంగా గాయపడి, పరిస్థితి విషమించడం కనిపెట్టింది ఆలమంద. వెంటనే అవన్నీ సమైక్యంగా పెద్దపులి నెదిరించి, పోరాడి చివరకు తమ కొమ్ములతో దానిని మట్టుబెట్టి, పశువుల కాపరిని కాపాడాయి.

తీవ్రంగా గాయపడిన ఆ పశువుల కాపరి ఆస్పత్రిలో చేర్చబడ్డాడు. అయితే అతని పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

ఆటలమ్మ వ్యాధికి సోవియట్ మందు

భారతదేశంలో ఉత్పత్తి

లెనిన్‌గ్రాడ్, ఏప్రిల్ 11

బొంబాయిలోని హాఫ్కిన్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు లెనిన్‌గ్రాడ్‌లో వున్నంతకాలమూ ప్రఖ్యాత సోవియట్ వైరసాలజిస్టు అనతోలి స్కొరొబిన్‌స్కీతో పుండ్ ఆయన జరిపిన పరిశోధనల గురించి తెలుసుకొన్నారు.

సోవియట్ దేశం ఆటలమ్మ వ్యాధికి రూపొందించిన మందు అనేక లక్షల బాలలను కాపాడుతున్నదని ఈ భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్త అన్నారు. భారతదేశంలో యీ మందు ఉత్పత్తిని గురించి ఆయన మాట్లాడుతూ "ప్రజారోగ్యశాఖ యీ పనిని తన ప్రముఖ కర్తవ్యంగా స్వీకరిస్తున్నదని" అన్నారు.

అనేక సోవియట్ రిపబ్లిక్‌లలో ఒకటి మొదలుకొని ఎనిమిదేళ్ళ మధ్య వయస్సుగల బాలలందరికీ యీ మందు టీకాలు యివ్వబడ్డాయని లెనిన్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ స్కొరొబిన్‌స్కీవ్ తెలియజేశారు. ఈ మందువల్ల మెలాంటి దుష్ఫలితాలూ కలుగవు.

అమెరికా క్యూబాల మధ్య సర్దుబాటువైఖరి

ఉభయదేశాల మధ్య శాంతికి ఫైడల్ కాస్ట్రో సూచన

న్యూయార్క్, ఏప్రిల్ 19

అమెరికా, క్యూబా దేశాల మధ్య శాంతి, ఉభయ దేశాలు పరస్పరం సర్దుబాటు వైఖరి ప్రదర్శించే విధానంపై ఆధారపడి ఉందని క్యూబా ప్రధాని కాస్ట్రో నేడు అన్నారు.

అమెరికా బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీకి ఇచ్చిన ఇంటర్‌వ్యూలో ఆయన మాట్లాడుతూ క్యూబా ఎడల అధ్యక్షుడు కెన్నెడీ ప్రభుత్వవైఖరి మారిందని తాను విశ్వసించినట్టుగా అన్నారు.

"అమెరికా అధ్యక్ష పదవి వహించి మూడు సంవత్సరాలు గడచిన పిమ్మట కెన్నెడీ తన ప్రారంభ లోపాలు కంటె మరింత అనుభవాన్ని పొంద గలిగాడు"

"క్యూబా ఎడల తాను చేసిన తప్పులను తనకు తానే కెన్నెడీ ఒప్పుకొనే పరిణామంలో ఉన్నాడని నా అభిప్రాయం. దానిని గురించి నేను ఊహాగానం చేయదలచుకోలేదు. అయితే అమెరికా ప్రభుత్వ వైఖరిలో ఏదో కొంతమార్పు జరుగుతున్నదనడానికి నా దగ్గర సాక్ష్యం కూడా ఉన్నది.

"కాని అధ్యక్షుడు జాన్‌సన్ అభిప్రాయం మేమిటో క్యూబా ప్రజలకు తెలియదు. క్యూబా ఎడల అతను ఏమిచేయనున్నాడో మా ప్రజలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

డాక్టర్ కాస్ట్రో ఇంకా ఇలా అన్నారు:

"ఏ మినహాయింపులు చేయటానికి మేం సిద్ధంగా ఉన్నామో తెలుసుకోవాలని మీరు ఆసుగుతున్నారు. అమెరికా, క్యూబా ఉభయ దేశాలు పరస్పరం యిచ్చి పుచ్చుకునే దోరణిని ప్రదర్శించాలని నేను భావిస్తున్నాను. పరస్పర సౌకర్యాలను కల్గించుకోవటంలోను, ఆత్మగౌరవంతోను కూడినదే శాంతియుత విధానం" అని ఆయన అన్నారు.

ఫిబ్రవరి 22 వ తేదీన హవానాలో ఈ ఇంటర్‌వ్యూ జరిగింది.

శ్రీనగర్‌లో అమెరికా గూఢచారి

శ్రీనగర్, ఏప్రిల్ 19

అమెరికా గూఢచారిశాఖకు చెందిన మహాన్ యిటీవల శ్రీనగర్‌కు రావటం ఎంతో ఆసక్తిని రేకెత్తించింది.

ఇతను శ్రీనగర్‌లో ఇరవై నాలుగంటలు కాలం మాత్రం ఉన్నాడు. ఇక్కడున్న యీ కాలంలో వ్యతిరేక రాజకీయ ముఠాలకు చెందిన కొందరితో దీర్ఘకాల సంభాషణలు జరిపాడు.

మహాన్ అమెరికాలోని కన్సర్వేటివ్‌పార్టీకి చెందిన వాడు. మాజీ ఉపాధ్యక్షుడు నిక్సన్‌కు వ్యక్తిగత స్నేహితుడు.

"రెండు చైనాలంటూ లేనట్లే, ఒకే దేశంలో రెండు కమ్యూనిస్టుపార్టీలూ ఉండవు"

పోటీ కమ్యూనిస్టుపార్టీలను ప్రోత్సహించుతున్న చైనా నాయకులపై సింహళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఖండన

మాస్కో, ఏప్రిల్ 19

"సామ్రాజ్యవాదులు చెప్పే రెండు చైనా సిద్ధాంతాన్ని మేము ఎన్నడూ గుర్తించలేదు. అదే విధంగా సింహళంలో రెండు కమ్యూనిస్టు పార్టీలున్నాయని చెప్పే పెకింగ్ సిద్ధాంతాన్ని కూడా మేము ఎన్నటికీ గుర్తించం" అని సింహళ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పీటర్ కుసేమన్ విస్పష్టంగా ప్రకటించారు.

ఇతర పార్టీల అంతరంగిక వ్యవహారాలలో చైనాకమ్యూనిస్టుపార్టీ జోక్యంచేసుకొంటున్నందుకుతీవ్రంగాఖండించుతూ, సింహళకమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి పీటర్ కుసేమన్ ప్రానిన వ్యాసాన్ని నేను ప్రచురించాను.

సింహళ కమ్యూనిస్టుపార్టీ 7 వ మహాసభ గురించి వ్యాఖ్యానించుతూ చైనా అనుకూల వర్గాలు పార్టీలో సాగించుతున్న విచ్ఛిన్నకర కార్యకలాపాలను కుసేమన్ విమర్శించారు. "ప్రపంచకమ్యూనిస్టు ఉద్యమ సూత్రాలను బాహాటంగా ఎత్తిరించి పోరాడుతున్న చైనా సిద్ధాంతాలకు, ఈ విచ్ఛిన్నకుల సిద్ధాంతాలకు స్పష్టంగా సంబంధాలు కనబడుతున్నాయి. అంతేకాక ఈ విచ్ఛిన్నకులు సింహళపార్టీని చీల్చి ముక్కలుగా చేయాలని ప్రయత్నిస్తున్నారు." అన్నారు.

తిరిగి ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభను జరపాలని శ్రీ కుసేమన్ తెలుపుతూ చైనా ప్రచారకులను ఇలా సమాధానమిచ్చారు.

"సింహళంలో జరిగిన ఏ కమ్యూనిస్టు పార్టీమహాసభ నిజమైనదో సింహళంలోని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించుకుంది గాని పెకింగ్ కాదు. సింహళ కమ్యూనిస్టుపార్టీకి నాయకులు ఎవరో, సభ్యులు ఎవరో సింహళ కమ్యూనిస్టు పార్టీ యే తేల్చుకుంది. ఇక మీదు ఎదుటివారి ప్రమేయం ఏమాత్రం ఈ విషయాన్ని ఇప్పుడే స్పష్టం చేస్తున్నాము.

సామ్రాజ్యవాదులు చెప్పే "రెండు చైనాల" సిద్ధాంతాన్ని సింహళ కమ్యూనిస్టుపార్టీ ఎన్నడూ అంగీకరించదు.

అదే విధంగా సింహళంలో రెండు కమ్యూనిస్టుపార్టీలున్నాయనే చైనా సిద్ధాంతాన్ని మేము ఎన్నటికీ గుర్తించం"

సిరియన్ కమ్యూనిస్టు పార్టీ ఖండన

బెయూట్, ఏప్రిల్ 11

"అల్ అహ్రామ్" అనే లెబనీస్ వార పత్రికలో ప్రానిన ఒక వ్యాసంలో సిరియన్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి హోలెట్ బగ్దాష్ చైనా నాయకుల విచ్ఛిన్నకర దర్యలను ఖండించారు. "చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు జాతీయ దురహంకారంతో కండ్లు మూసుకుపోయి లెనిన్ పార్టీని, అన్ని మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీలనూ ద్వేషిస్తున్నారు" అని బగ్దాష్ వ్రాశారు. చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు, కృశ్చేవ్ నాయకత్వంలోని లెనిన్ పార్టీపైన టాట్స్కీ వాదులు పారికాలంలో చేసిన ఆరోపణలనే చేస్తున్నారని ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలప్రజలకు సోవియట్ దేశం తమకుచేస్తున్న సహాయాన్ని మెచ్చుకొంటున్నారనీ, జాతీయ విముక్తి ఉద్యమాలకు సోవియట్ దేశం యిస్తున్న మద్దతును గుర్తిస్తున్నారనీ, చైనా నాయకులు చెప్పే అబద్ధాలకు మోసపోరనీ ఆయన వ్రాశారు.

లావోస్ పరిస్థితి:

తిరుగుబాటుదార్ల ప్రభుత్వం గుర్తింపుకు జెనీవా సమావేశ సహాధ్యక్షుల నిరాకరణ

వియంతియాన్, ఏప్రిల్ 19

వియంతియాన్‌లోని ప్రస్తుత 'విప్లవ సమితి' లో నీలాంటి సంబంధాలూ పెట్టుకో దానికి జెనీవా సమావేశ సహాధ్యక్షులయిన బ్రిటిష్, సోవియట్ ప్రతినిధులు నిరాకరించారు. సాధ్యమైనంతవరకు వారు చూడగోరారు. కాని, ఆయన ఎక్కడున్నదీ గతరాత్రి నుండి తెలియకుండేలేని ఒకబ్రిటిష్‌అధికారి పత్రికలవారికి చెప్పారు. యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘ సభ్యులయిన భారత, కెనడా, పోలెండు ప్రతినిధులుకూడా ఈ తిరుగుబాటు సంస్థతో సంబంధాలు పెట్టుకోవానికి నిరాకరించారని ఆయన తెలిపారు. ప్రెంచి ప్రభుత్వ ప్రతినిధికూడా అంతే చేశారు.

అమెరికా వైఖరి

వాషింగ్టన్, ఏప్రిల్ 19

లావోస్‌లో తిరుగుబాటు చేసి అధికారాన్ని స్వాధీనం చేసుకోడాన్ని తమ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తున్నదంటూ అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ ఈ విషయమై లావోస్ వ్యవహారానికి సంబంధించిన ఇతర ప్రభుత్వాలలో సంప్రదింపులు జరుపుతారు.

సౌవన్న ఫూమా నాయకత్వాన్నున్నజాతీయ ప్రభుత్వాన్నీ బ్రిటన్ బలపరుస్తుందని ఆప్రకటన తెలియ చేసింది.

లావోస్‌పై జెనీవా మహాసభ సహ అధ్యక్షులుగా బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఆర్. ఎ. బట్లర్ ఈ విషయమై లావోస్ వ్యవహారానికి సంబంధించిన ఇతర ప్రభుత్వాలలో సంప్రదింపులు జరుపుతారు.

సౌవన్న ఫూమా వయస్సు 63 సంవత్సరాలు. 1962 నుండి మిశ్రమ మంత్రి వర్గానికి అయన నాయకత్వం వహిస్తున్నారు.

పార్టీలోనే ఉంటూ పోటీపార్టీకి చాలా కాలంగా సన్నాహాలు

పంజాబురాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మల్ హోత్రా ఖండన

జలంధర్, ఏప్రిల్ 19

అతివాదనాయకులని చెప్పబడేవారు పార్టీలో ఉంటూనే చాలాకాలంగా పోటీపార్టీకి సన్నాహాలు జరుపుతూ వచ్చారనీ, దాంగే లేఖలు కేవలం ముసుగు మాత్రమేననీ పంజాబు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి అవతార్‌సింగ్ మల్‌హోత్రా నేడుపత్రికల వారికి తెలియ జేశారు.

32 మంది సభ్యుల సస్పెన్షన్ సముచితమైన చర్యయేనని శ్రీ మల్‌హోత్రా ఉద్ఘాటించారు. పార్టీలో వేరేపార్టీని నీవు నడుపదలచారనీ అందుచేత వీరిపై దర్యాప్తునుకోవలసి వచ్చిందనీ ఆయన అన్నారు. దేశంలోని యింకు మిందు అన్నిరాష్ట్ర సమితులు ఈ "అతివాదు" లనబడే వారిపై కఠినమైన చర్యలు తీసుకొనవలసిందిగా కోరాయని అన్నారు.

జాతీయ సమితి తీర్మానాలకు ఉత్కళ పార్టీ సభ్యుల హర్షం

రామకృష్ణ పతి ప్రకటన

భువనేశ్వర్, ఏప్రిల్-20

పార్టీ విచ్ఛిన్నకులపై జాతీయ సమితి తీసుకున్న నిర్ణయాలను బలిపరిచాలని పార్టీ సభ్యులలో అత్యధికభాగం బలపరుస్తున్నదనికమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ రామకృష్ణపతి నేడన్నారు.

కేంద్ర కార్యవర్గం, జాతీయ సమితి సమావేశాలలో పాల్గొని ఢిల్లీనుండి ఇక్కడకురాగానే ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఉత్కళ రాష్ట్ర సమితి మే మొదటి వారంలో సమావేశం కానున్నదని ఆ సమావేశంలో విచ్ఛిన్న కార్యకలాపాలను చర్చిలుచుతామని ఆయన అన్నారు.

సాల్వడోర్ కమ్యూనిస్టుపార్టీ ఖండన

హవానా, ఏప్రిల్ 19

సాల్వడోర్ కమ్యూనిస్టుపార్టీ చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులకూ, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికీ మధ్య యేర్పడిన విభేదాల సందర్భంలో ఒక ప్రకటనను జారీ చేస్తూ చైనా కమ్యూనిస్టు నాయకుల విచ్ఛిన్నకర దోరణిని తీవ్రంగా విమర్శించింది.

పోటీపార్టీ స్థాపనకు విచ్ఛిన్నకుల సమావేశం

విజయవాడ, ఏప్రిల్ 20

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితిచే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు శిక్షణ దర్యలకు గురైన శ్రీ సుందరయ్యప్రభృతులు ఏప్రిల్ 18 తేదీనుంచి తమ అనుచరులతో విజయవాడలో సమావేశం జరుపుతున్నారు. ఈ గ్రూపుకు చెందినవారు వివిధ జిల్లాలనుండి పిలిపించబడ్డారనీ, జాతీయసమితిసమావేశానికి ముందుగానే ఒక ప్లాను ప్రకారం ఇందుకు ఏర్పాట్లు చేసుకున్నారనీ తెలుస్తుంది.

నూజివీడు తాలూకాలో ఈ గ్రూపు చాలా బలహీనంగా వున్నప్పటికీ 12 తేదీన శ్రీ మానికొండ సుబ్బారావు నూజివీడులోసమావేశం జరిపి పోటీ కమిటీని ఏర్పరచారు. అలాగే గన్నవరం తాలూకాలో తమ గ్రూపు వారిని 14 వ తేదీన తేలప్రోలులో సమావేశపరచి అక్కడకూడా పోటీకమిటీని ఎర్పరచినట్లు తెలుస్తూంది.

అంతేగాక ఈ ముఠా పత్రిక 17 వ తేదీ సంచికలో పశ్చిమ గోదావరి జిల్లాలోని తమ వారంతా 21 వ తేదీన భీమవరంలో సమావేశం కావాలని శ్రీ నెక్కలపూడి రామారావు ప్రకటన ఒకటి అచ్చు వేయబడింది

ఇవన్నీ చూస్తే జాతీయ సమితి సమావేశానికి పెళ్ళకముందే పోటీపార్టీ నిర్మాణానికి అన్ని సన్నాహాలు చేయ వలసిందిగా అనుచరవర్గానికి సలహా యిచ్చారని రూఢి అవుతున్నది. అందులో భాగంగానే విజయవాడలో రాష్ట్రసదస్సుకు ఏర్పాటులు చేశారు. వివిధ జిల్లాలనుండి గ్రూపువారంతా హాజరయి 18వ తేదీ నుంచి ఇవతలసమావేశమై పోటీపార్టీ నిర్మాణాన్ని గురించి సమాలోచనలు జరుపుతున్నారు.

నెక్కలపూడి రామారావును అదివరకే జిల్లాసమితి కార్యదర్శి పదవినుండి తొలగించినప్పటికీ, 18 వ తేదీన వెలువడినవారి గ్రూపు పత్రికలో తాను యింకా కార్యదర్శిగానే వున్నట్లుగా ప్రకటన చేయడం చూస్తే వీరు అనుసరించే టోటీ ఎత్తుగడలు ఏమిటో దోస్తరమవుతాయి. తమకు మెజారిటీలేని కమి

(మిగతా 5 వ పేజీలో)

పెడ్యూల్డుకులాలు, జాతులకు ఉద్యోగావకాశాల కల్పన

ముఖ్యమంత్రులు న్యాయంగా శ్రద్ధవహించాలని ప్రధాని నెహ్రూ హితవు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు ఉద్యోగ పనులు కలిగించే విషయంలో ఇటీవల ఇక్కడ జరిగిన సదస్సుచేసిన నిర్ణయాలను అమలు పరిచేందుకు స్వయంగా శ్రద్ధతీసుకోవాలని ప్రధాని నెహ్రూ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సలహా యిచ్చారు.

ప్రధానినెహ్రూ ముఖ్యమంత్రులకు ఈ విషయాలను నిర్వహించే రాష్ట్రమంత్రులు, కేంద్ర రాష్ట్రప్రభుత్వాల అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

అస్పృశ్యతను ఏ రూపంగానూ పాటించరాదని, దానిని పాటించడాన్ని నివర్తాహ పరుస్తామని ప్రజాసేవకులు స్పష్టంగా ప్రజ్ఞచేయాలని ఈ సదస్సుచేసిన మూడ తీర్మానం శ్రీ నెహ్రూ ఈ సందర్భంగా ప్రత్యేకంగా పేర్కొన్నారు.

ఈ సదస్సు నిచేక కారించిన ముఖ్యమంత్రులందరికీ ప్రధాని మనవిచేశారు.

షెడ్యూల్డు కులాలూ, షెడ్యూల్డు జాతులవారు కేటాయించబడిన అనేక ఉద్యోగాలను తరచుగా తగిన అర్హతలుగల అభ్యర్థులు లభించని కారణంగా ఆధారాలలో అభ్యర్థులను నామినేట్ చేసేందుకు కేంద్ర పార్యనిర్వాహక అధికారిని నియమించాలని ఈ సదస్సు సిఫార్సు చేసింది.

ఈ వర్గాలకు కేటాయించబడిన ఖాళీలను ప్రతిసేమా భర్తీచేయడమేగాక, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డుజాతుల ప్రజలకు ఉద్యోగ పనులు ఎక్కువగా కలిగించే విషయాన్ని కూడా ఈ అధికారి నిర్వహిస్తారు.

ఐ. ఏ. యస్; తదితర అఖిల భారత పోటీ పరీక్షలలో పాల్గొనే హరిజన, ఆదివాసి అభ్యర్థులకు అలాహాబాద్, బెంగుళూరు పట్టణాలలో ప్రత్యేక ట్యూషన్ కోచ్చులు నడుపుతున్నట్లే, పోటీ పరీక్షలద్వారా నియమింపబడే ఉద్యోగాలు కిట్టున్నట్టు రిజర్వుడు పోస్టులలో నామినేట్ చేయబడే అభ్యర్థులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసి ఈ సదస్సు సిఫార్సు చేసింది.

ప్రజా సంస్థలలో రిజర్వుడు పోస్టులు కేటాయింపును తగినట్లు భర్తీ చేయబడుతున్నదీ, లేదీ పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయిలో సాంఘిక సంక్షేమ మంత్రి అధ్యక్షులుగా, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల కొరకు సభ్యులతో మాదిన ఒక కమిటీని నియమించాలని జాతీయ ఈ సదస్సు సూచించింది.

తేక్‌చంద్ కమిటీ నివేదికకు నిజలింగప్ప హర్షం

బెంగుళూరు, ఏప్రిల్ 19

మ

లావోస్‌లో తిరుగుబాటు

మితవాదశక్తుల ప్రోత్సాహంతో లావోస్‌లో సైనిక తిరుగుబాటు జరిగింది. సుమారు రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న తటస్థ వర్గ నాయకుడు సౌవన్నా ఫౌమా పదవీచ్యుతు డైనాడు. జనరల్ కాంబైసెక్ అభే, అను నేనాని, 'విప్లవ సమితి' పేరుతో అధికారం తైపేశం చేసుకున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

లావోస్‌లోనేగాక కాంబోడియా, దక్షిణ వియత్నాం వంటి ఆగ్నేయాసియా దేశాలన్నిటిపైనా తీవ్ర దుష్ఫలితాలు కలగించగల పరిణామాలకు లావోస్ తిరుగుబాటునాంది కావచ్చు.

లావోస్‌లోని మూడు పక్షాల సైన్యాలకు చాలాకాలంగా చెదురు మదురు ఘర్షణలు జరుగుతునేవున్నవి. అయినా ఈ ఘర్షణలు తీవ్ర అంతర్యుద్ధంగా ప్రజ్వలించకుండా ఉండేందుకు, తటస్థవర్గనాయకుడు సౌవన్నా ఫౌమా తీవ్రప్రయత్నాలు సాగిస్తూ వచ్చాడు. మూడు రోజుల క్రితం జాప్సు మైదానంలో మూడుపక్షాలకు మధ్య జరిగిన చర్చలు విఫలం కావటంతో విసిగిపోయి సౌవన్నా ఫౌమా తన పదవికి రాజీనామా ఇచ్చాడు. ఆ మర్నాడే సైనిక తిరుగుబాటు జరిగింది.

లావోస్ రాజధాని లువాంగ్ ప్రబాంగ్ నగరం ఏకవర్గం చేతుల్లోను ఉండకుండా తటస్థ ప్రాంతంగా ఉండాలని జార్స్ మైదానం చర్చలలో వామపక్ష నాయకుడు సౌఫానోవాంగ్ ప్రతిపాదించినట్లు, అందుకు మితవాదపక్ష ప్రతినిధులు అంగీకరించక పోవటంతో చర్చలు విఫలమైనట్లు తెలుస్తున్నది.

ఈ తిరుగుబాటు తమకేమాత్రం సమ్మతంకాదని, తటస్థ ప్రభుత్వాన్నే తామిప్పటికీ గుర్తిస్తున్నామని అమెరికా విదేశాంగశాఖ ఒక ప్రకటన చేసింది. కాగా అమెరికా ఉద్దేశమే అదైతే, కేవలం ప్రకటన చేసి ఊరుకుని లాభంలేదు. లావోస్ మితవాదపక్షానికి స్తున్న సైనిక సహాయాన్ని పూర్తిగా ఆపివేయాలి. అలా చేయక, కేవలం, కన్నీటి తుడుపుప్రకటనలు చేసి ఏమిలాభం?

అమెరికా సప్లయిచేసిన ఆయుధ బలగాలు లేకపోతే, మితవాదపక్షం ఈచర్యకు సాహసించి ఉండేదేకాదు అమెరికా సేనలు లావోస్‌లోతిష్టవేసి మితవాదపక్షానికి పద్దతు ఇవ్వటమే, లావోస్‌లోని అస్థిమిత పరిస్థితి కంతకూ మూలం.

రెండేండ్లక్రితం జెనీవాలో 14 రాజ్యాం ప్రతినిధులు సమావేశమై లావోస్ తాటస్థ్యాన్ని పాటిస్తామని హామీ ఇచ్చారు. అందులో బ్రిటన్, అమెరికాకంటే సామ్రాజ్యవాద దేశాలు, సోవియటు, చైనా, ఉత్తర వియత్నాం ప్రభుత్వాలు, ఇండియా పంచి తటస్థరాజ్యాలూ ఉన్నాయి. కాగా గత రెండేండ్లుగా లావోస్‌లో నిజమైన సుస్థిరత ఏర్పడనే లేదు. పేరుకు సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, జెనీవా ఒప్పందంలోని దిగతా అంశాలు, ముఖ్యంగా విదేశ సైన్యాల లేకీకరణ జరగనే లేదు.

మితవాద పక్షానికి అమెరికన్లు ఇస్తున్న ప్రోత్సాహమే ఇందుకు ముఖ్యకారణం.

కాంబోడియాలో సైతం తటస్థ ప్రధాని సరోయంసిహానోక్ ప్రభుత్వాన్నికూలద్రోయటానికి అమెరికన్ల ప్రోత్సాహంతో కుట్రలు జరిగాయి. దక్షిణ వియత్నాం భూభాగంనుండి, బయలుదేరినవిమానాలు కాంబోడియా సరిహద్దు గ్రామాలపై దాడిచేసి హత్యాకాండ సాగించాయి.

తమ ఆంతరంగిక విధానాలలో అమెరికా కలగించుకుంటున్నదుష్కార్యానికి నిరసనగా కాంబోడియాప్రధాని అమెరికా ఆర్థిక సహాయం తమ దేశానికి కక్కర్కరలేదని త్రోసిపుచ్చాడు. కాంబోడియా తాటస్థ్యాన్ని గ్యారంటీ చేసేందుకై 18 దేశాల మహాసభ జరగాలని అభ్యర్థించాడు.

దక్షిణ వియత్నాంలో ప్రస్తుతం అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఆ ప్రభుత్వం అధికారంనైనా శిపాటులపుహత్రమే పరిమితమై ఉంది. జాలీయ విముక్తి పోరాటం ముందుకు సాగుతున్నది.

ఏ సైనిక కూటమిలోనూ చేరని తటస్థ ప్రభుత్వం ఏర్పడినప్పుడే దక్షిణ వియత్నాం స్వతంత్ర ప్రతిపత్తికి రక్షణ ఏర్పడగలదనే భావం ద. వియత్నాంలో బలపడుతున్నది. బౌద్ధమత నాయకులలో ఎక్కువమంది ఈ ధోరణికి మొగ్గుతున్నట్లు తెలుస్తున్నది.

ద. వియత్నాంలో సైతం పెచ్చుపెరుగుతున్న తటస్థ ధోరణులను ముగ్గులోనే అణచివేసేందుకై అమెరికన్ సామ్రాజ్యవాదులు కాంబోడియాలోనూ లావోస్‌లోనూ కుట్రలు సాగిస్తున్నారు. ఈ రెండు దేశాలలోని తటస్థ ప్రభుత్వాలను సైతం పడగొట్టి తమ కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పరచాలని యత్నిస్తున్నారు.

అమెరికన్ సామ్రాజ్యవాదుల ఈ దౌష్ట్యమే లావోస్‌లో నేటిసైనిక తిరుగుబాటుకు కారణం.

ఈ తిరుగుబాటు జయప్రదమైతే ఆగ్నేయాసియాలో తటస్థ విధానానికి పెద్దవిఘాతం కలుగుతుంది. కాంబోడియా ప్రధాని సరోయం సిహానోక్ ఎదుర్కోవలసిన చిక్కులు ఎక్కువౌతాయి. ద. వియత్నాంలో ఇప్పుడిప్పుడే తలెత్తుతున్న తటస్థ వాదధోరణులు అడుగున పడిపోతాయి.

కనుక ఆగ్నేయాసియా భద్రత దృష్ట్యానూ లావోస్, శాంతి స్వాతంత్ర్యాల దృష్ట్యానూ, లావోస్‌లోని తిరుగుబాటు ప్రభుత్వాన్ని అగ్రరాజ్యాలు గుర్తించక, తటస్థ వర్గ నాయకుడైన సౌవన్నాఫౌమా ప్రభుత్వాన్ని మాత్రమే గుర్తించుతామని స్పష్టంచేయడం అవసరం. ఈ విషయంలో అమెరికా ప్రభుత్వ బాధ్యత హెచ్చు. అమెరికా ప్రభుత్వం తిరుగుబాటును గుర్తించబోమని మాటమాత్రం ప్రకటించటంతో ఆగిపోక, మితవాదపక్షాని కింత పరకూ ఇస్తున్న సైనిక సహాయాన్ని నిలిపివేయాలి.

అలాకాక, పైకి కన్నీటి తుడుపు ప్రకటనలు చేసి, లోపాయికారీగా, మితవాదపక్షాన్నే అమెరికా బలపరచినట్లయితే, లావోస్‌లోనేగాక, మొత్తం ఆగ్నేయాసియాలోనే తీవ్ర పరిణామాలు సంభవించవచ్చు.

లావోస్ అంతర్జాతీయ కమిషన్‌లో సభ్యురాలైన భారతదేశం సైతం వెన్వెంటనే చొరవ ప్రదర్శించి, సౌవన్నా ఫౌమా ప్రభుత్వ పునరుద్ధరణకై కృషి చేయాలని కోరుతున్నాము.

పాకిస్తాన్ నుండి వలస వచ్చే మైనారిటీలు

నిర్బంధాలు పూర్తిగా తొలగించాలని ఢిల్లీసభ డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

తూర్పు పాకిస్తాన్ నుండి వలస వచ్చే హిందువులపైన, యితర మైనారిటీలపైనా ఉన్న నిర్బంధాలను పూర్తిగా తొలగించాలని తూర్పు పాకిస్తాన్‌లోని మైనారిటీల విషయంపై నేడిచ్చట జరిగిన అఖిల భారత మహాసభలో డిమాండ్ చేశారు.

ఈ మహాసభలో వెయ్యిమంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన 250 మంది కూడా ఉన్నారు.

తూర్పు పాకిస్తాన్ నుండి వలస రాదలుచుకొన్న వారందరికీ భారత సరిహద్దు వరకూ ప్రయాణ సౌకర్యం, రక్షణ ఉభయ దేశాల ప్రభుత్వాల ప్రతినిధుల ఆధ్వర్యాన కలుగజేయాలని కూడా సభలో తీర్మానించారు.

పాకిస్తాన్‌లో వదలివచ్చిన స్థిరాస్తులకు నష్టపరిహారం యివ్వాలని, ఎత్తుకుపోయిన స్త్రీలను అప్పగించాలని, వలస వచ్చినవారికి పునరావాసం కల్పించడానికి పాకిస్తాన్ నుండి ఒంటి సంపదివ్వాలని, పాకిస్తాన్ జాతీయులు సరిహద్దుల వైపున పహరాలని డిమాండ్ చేస్తూ కూడా తీర్మానించారు.

ఈ కోర్కెల సాధనకు పాకిస్తాన్‌లో ఉన్న ఆర్థిక, దౌత్య సంబంధాలను పిడిచి పెట్టే పథకం పరిశీలించాలని మహాసభ సూచించింది.

మైనారిటీ సమస్యను జనరాష్ట్రపతికి తీసుకరావాలని, తూర్పు పాకిస్తాన్‌లోని మైనారిటీల దుస్థితి ఎంత తీవ్రంగాయో ప్రపంచాన్ని ప్రజలకు తెలియజేయటానికి పెళ్ళే ప్రతినిధి వర్గాలకు అన్నిసౌకర్యాలు కల్పించాలని కోరారు.

పాకిస్తాన్‌తో జరిపే సహవాసాలు, ఒడంబడికలు ఎందుకూ ఉపయోగపడవని కూడా తీర్మానించారు.

పాకిస్తాన్‌లో యిటీవల జరిగిన పరుగుల్లో బాలవల్ల తీవ్ర ఆందోళన వ్యక్తపరిచారు.

లెనిన్ జననం 1870 ఏప్రిల్ 22

ప్రాచ్య దేశప్రజల పురోగతికి లెనిన్ నిర్దేశించిన మార్గం

ప్రాచ్య దేశాలలోని వలస అధీన ప్రజల జాతీయ విముక్తి పోరాటాలు, సామ్రాజ్యవాదంపై, పెట్టుబడిదారీ విధానంపై పాలక దేశాలలోని కార్మికవర్గం జరుపుతున్న పోరాటాలతో సమన్వయించబడటం అవసరమనీ, ప్రాచ్య దేశాలలో కమ్యూనిస్టులు, ఆ యా దేశాల ప్రజలకు సుబోధకంగా ఉండేపద్ధతిలో, కమ్యూనిస్టు సిద్ధాంత, ఆచరణలను సమన్వయపరచుకొని వ్యవహరించాలనీ, లెనిన్ 1919 సంవత్సరం సవంబర్ 22 వ తేదీన, ప్రాచ్య ప్రజల, కమ్యూనిస్టు సంస్థల అఖిల రష్యా రెండవ కాంగ్రెస్‌లో ఉద్బోధించారు.

ఏప్రిల్ 22 లెనిన్ జన్మదినోత్సవం. ఆ సందర్భంలో పై ప్రసంగాన్ని ప్రచురిస్తున్నాము. (—సం.)

"గత సంవత్సరం మార్చిలో అమోఘమబడిన మన పార్టీ ప్రోగ్రాంలో ప్రపంచ సోషలిస్టు విప్లవం గురించి చెప్పుకున్నాం. అభివృద్ధి చెందిన దేశాలలోని శ్రామిక ప్రజల సామ్రాజ్యవాదులకు, యితర దోపిడీ దారుల కూ వ్యతిరేకంగా జరుపుతున్న అంతర్యుద్ధం అంతర్జాతీయ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న జాతీయ విముక్తి యుద్ధాలతో మేళవింపు పొంద నారంభించిందని చెప్పుకున్నాం.

"విప్లవ పురోగతి మన యీ నిర్ధారణను ధృవపర్చింది. కాలం గడిచేకొలది యీవిషయం మరింతగా ధృవపడి తీరుతుంది. ప్రాచ్యదేశాలలోనూ యిదే జరుగుతుంది.

ప్రాచ్యదేశాలలోని కోట్లాది ప్రజలు అధీన జాతులుగా వున్నారు. వారిహక్కులన్నీహరించబడ్డాయి. వారితవరకూ, అంతర్జాతీయ సామ్రాజ్యవాద విధానాలు పరికరాలుగానూ, పెట్టుబడిదారీ సంస్కృతికీ, నాగరికతకూ పుష్టి కూర్చే ఎరువుగానూ మాత్రమే వినియోగపడుతున్నాయి. నవజీవన నిర్మాతలుగా, ఆ లక్ష్య సిద్ధికోసం జరిగే పోరాటంలో భాగస్వాములుగా ఆ దేశాల సాధారణ ప్రజలు ఆవిర్భవించి తీరుతారని మన మెరుగుదుము.

తమ వలసల గురించివాద మాట్లాడుతుండే 'మాండేట్లు' అర్థం కూడా మన మెరుగుదుము. ప్రపంచ జనాభాలోని అత్యధిక సంఖ్యాక ప్రజలను స్వేచ్ఛగా దోపిడీ చేసేబందుకూ, వారిని కొల్లగొట్టేటందుకూ బహుకొలది మందినాపుండే పద్ధతులను దోపిడీవర్గాలకు పూర్తి హక్కులను కట్టబెట్టడమే యీ 'మాండేట్లు'లోని పరమార్థం. ప్రపంచ జనాభాలోని ఈ అత్యధికభాగం గతంలో చారిత్రక పురోభివృద్ధి పరిధికి దూరంగా నిలిచివుండా పుండేది. 20వ శతాబ్దారంభంలో యీ పరిస్థితి మారింది. 1905 అనంతరం టర్కీ, పర్షియా, చైనా దేశాలలో విప్లవాలు జరిగాయి. భారతదేశంలో విప్లవోద్యమం పురోగమిస్తోంది.

యూరపియన్ సామ్రాజ్యవాదులు తమ వలసదేశాలలోని సైనికులను భారీ ఎత్తున యుద్ధంలో చేర్చుకున్నారు. కాగా ఆయుద్ధ ఫలితంగా కూడా విప్లవోద్యమం పురోగమించింది. సామ్రాజ్యవాద యుద్ధం ప్రాచ్య ప్రజలలో జాగృతి కల్గించింది. వారిని అంతర్జాతీయ రాజకీయాల పరిధిలోనికి తెచ్చింది. బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు తమ వలస దేశాల ప్రజలకు ఆయుధాలిచ్చాయి. వారికి సరికొత్త ఆయుధాలతోనూ, అధునాతన యుద్ధ తంత్రంతోనూ పరిచయం కల్పించాయి. ఈ ప్రజలు తాడు పొందిన అనుభవాన్ని, యీ సామ్రాజ్యవాదుల మర్మాదస్థులపై వినియోగించి తీరుతారు.

"పర్షియా విప్లవోద్యమంలో ప్రాచ్యప్రజలు జాగృతిపొంది యూరప్ ప్రపంచ భవితవ్యాన్ని నిర్ణయించేపోరాటంలో భాగస్వాములై తీరుతారు. ఇరువురుకు సంపదలను చేకూర్చిపెట్టే సాధనాలుగా మాత్రమే వారికి ఉండబోరు. ప్రత్యక్ష కార్యాచరణ ఆవశ్యకతను వారు గుర్తించి నారంభించారు. యూరప్ పై ప్రపంచ మానవుని భవిష్యత్తును రూపకల్పించేసే కర్మాలలో ప్రతిబింబిస్తూ జాతి భాగస్వామి కావలిసిన అవసరాన్ని వారు గుర్తిస్తున్నారు.

"అందుకేప్రపంచ విప్లవాభివృద్ధి చరిత్ర – అది ప్రారంభమవుతున్న తీరుమబట్టి చూస్తే వాలాకాలం కొనసాగుతుందనీ, అంగుళ వాలా పెద్దకృషి అవసరమవుతుందని నేను భావిస్తాను. ఈ విప్లవ సాధన మన సమిష్టి విజయానికి ఆధారభూతమౌతుంది. ఎందుకంటే, యీ ప్రాంతంలోని అధికసంఖ్యాక ప్రజలు ఒంటరిగానూ స్వతంత్రంగా కదల నారంభించారు. అంతర్జాతీయ సామ్రాజ్యవాదాన్ని పట్టుపెట్టే కృషిలో వీరి యీ కదలిక ప్రముఖమైన క్రియాశీలమైన అంశమౌతుంది.

"యూరప్ ఖండంలోని పోరాటంతోనూ, యీవిప్లవోద్యమంలోనూ మీరు పూర్తిగా తాదాత్మ్యయం పొంది, ప్రముఖమైన పాత్రను నిర్వర్తించాల్సి వుంటుందని అనుకుంటున్నాను. అంతర్జాతీయ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని యిందులో జత పర్చాలి.

"అంతర్జాతీయ విప్లవోద్యమంలో చేరిక పరిణంగా మీకు చాలా జటిలమైన కర్తవ్యం యెదురౌతుంది. యూరప్‌లోని అతి వెనుకబడిన దేశమైన రష్యాకంటే గూడా తూర్పు దేశాల ప్రజలు మరింత అధ్వాన్న స్థితిలో వున్నారు. అయితే, భూస్వామిక అవశేషాలైన, పెట్టుబడిదారీ విధానంపైనా జరిపిన మనపోరాటంలో రష్యాలోని రైతాంగాన్నీ, కార్మికుల్నీ మనం ఐక్యపరచగలిగాం. పెట్టుబడిదారీ, భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా రైతు-కార్మిక వర్గాలు ఐక్యమైన మన పోరాటం సుఖాంగా ముందుకు సాగింది.

"ప్రాచ్యదేశాలలోని ప్రజలతో సంబంధాలు నెలకొల్పుకోవడం ఎంతైనా ముఖ్యం. ఈ దేశాల ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు శ్రామిక వర్గానికి విశిష్టమైన ప్రతినిధులుగా వున్నారు. వీరు పెట్టుబడిదారీ మిల్లులలోనూ, ఫ్యాక్టరీలలోను పని వారుగావుంటూ అవిధమైన పోరాటానుభవాలు పొందిన వారు కారు. వీరంతా మధ్యయుగాన్ని పోలిన దోపిడీ వ్యవస్థ పీడనకు గురైన రైతాంగం. రష్యన్ కార్మికవర్గం పెట్టుబడిదారీ విధానాన్ని ఓడించి, అసంపటితంగా వుండే శ్రామిక రైతాంగాన్ని సమీకరించి, మధ్య యుగాల్ని పోలిన దోపిడీ వ్యవస్థనైతే తిరుగుబాటును లేవదీయ గల్గింది. ఇదే రష్యన్ విప్లవాచరణం.

"ఈ నాడు మన సోవియట్ రిపబ్లిక్ ప్రాచ్యదేశాల ప్రజలందర్నీ హుకుమీసి, వారితో కలిసి అంతర్జాతీయ సామ్రాజ్యవాదులతో పోరాడాల్సివుంది.

"ఈ దశలో ప్రపంచమంతటి కమ్యూనిస్టులముందు పరోక్షత్తర కర్తవ్యం యేర్పడుతూవుంది. కమ్యూనిజం యొక్క సాధారణ సిద్ధాంతాచరణలకు అంటిపెట్టుకొని వుంటూనే, యీరావు దేశాలకు భిన్నమైన పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించడం మీద అలవర్చుకోవాలి. కమ్యూనిజం సిద్ధాంత ఆచరణలను, పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా గాక, మధ్యయుగాల్ని పోలిన దోపిడీకివ్యతిరేకంగా కోట్లాది రైతాంగ ప్రజలు జరుపుతున్న అనోరాటానికిఅన్వయించ గలగాలి.

కార్మికవర్గంతో ఐక్యత

"అది కష్టసాధ్యమే, నిర్దిష్టమూ అయిన బాధ్యత. అయినా ఆ బాధ్యతను మీరు సంతోషంగానే నిర్వర్తించవలసి వుంటుంది. ఎందుకంటే, యితరపూర్వం యిలాంటి పోరాటానికి దూరంగా వున్న ప్రజానీకాన్ని మీరు సమీకరించ వలసివున్నారు. తూర్పు దేశాల ప్రజల మధ్య కమ్యూనిస్టు కేంద్రాల్ని నిర్మించే కృషిలో మీరు అంతర్జాతీయ కమ్యూనిస్టుసంస్థ (మూడవ యింటర్నేషనల్)తో సన్నిహిత సంబంధాలు నాయి. అనేక విధాలుగా మధ్య యుగాలనాటి జరిగినట్లుగా తమపై దోపిడీకి గురౌతున్న తూర్పుదేశాల ప్రజలూ, అగ్రగామి కార్మికవర్గానికి మధ్య సత్సంబంధాలు కొనసాగించుకుంటే, అంగుళ వాలా పెద్దకృషి అవసరమవుతుందని నేను భావిస్తాను. ఈ విప్లవ సాధన మన సమిష్టి విజయానికి ఆధారభూతమౌతుంది. ఎందుకంటే, యీ ప్రాంతంలోని అధికసంఖ్యాక ప్రజలు ఒంటరిగానూ స్వతంత్రంగా కదల నారంభించారు. అంతర్జాతీయ సామ్రాజ్యవాదాన్ని దేశాల కమ్యూనిస్టు సంస్థలకూ, అగ్రగామి విప్లవ కార్మికవర్గానికీ సంబంధాలున్నాయి. మీరు మీమీదేశాల ప్రజల మధ్య, వారికి అర్థమయ్యే భాషలో కమ్యూనిస్టు ప్రచారం కొనసాగించాలి. ప్రసంగంలోని అభివృద్ధి చెందిన అన్ని దేశాల కార్మికవర్గం కృషి వల్లనే అంతిమవిజయం లభ్యమౌతుందనే విషయం స్పష్టమే. రష్యన్లమైన మేము ప్రారంభించిన యీ కార్యాన్ని, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల కార్మికవర్గం తుదిగా సఫలం చేయగలదు, వలస దేశాలలోని పీడిత ప్రజలందరూ, ముఖ్యంగా ప్రాచ్యదేశాల వారు తమ తోడ్పాటును లభించజేస్తే తప్ప వారికార్యాన్ని సాధించజాలరు. కమ్యూనిజానికి పరివర్తన సాధించడం అప్పుడు అగ్రగామి దళం ద్వారా మాత్రమే సాధ్యపడదు.

శ్రామిక ప్రజానీకాన్ని, వారే స్థాయిలో వున్నారనే విషయంతో నిమిత్తం లేకుండా, స్వతంత్ర విప్లవ కార్యాచరణకూ, స్వతంత్ర సంపదనకూ పురికొల్పాలి. అభివృద్ధి చెందిన దేశాల కమ్యూనిస్టులు కోసం ఉద్దేశించిన నిజమైన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని, వెనుకబడిన దేశాల ప్రజలందరికీ సుబోధకంచేయాలి. తక్షణ కార్యాచరణకు పూనుకోవాలి. ప్రాచ్య ప్రజల పోరాటాన్ని యితర దేశాల కార్మికవర్గ పోరాటంతో సమన్వయీకరించాలి.

ఇలాంటి సమస్యలకు పరిష్కారం మీకు యేఒక్క కమ్యూనిస్టు పాత్యగ్రంథంలోనూ లభించదు, రష్యా దేశంలో జరిగిన ఉమ్మడి పోరాటంనుండి మీరు కొంత అనుభవం తీసుకోవచ్చు.అయినా, ఆసమస్యపరిష్కారానికి మీరు ప్రధానంగా మీ స్వీయానుభవంపైనే ఆధారపడాల్సి వుంటుంది. ఆ కృషిలో అంతర్జాతీయ కార్మికవర్గంతో సన్నిహిత సంబంధం పెట్టుకోవడంద్వారానూ, మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న అప్రాచ్యదేశాల ప్రజల సమస్యల పట్ల సరైన పద్ధతి అవలంబించడంద్వారానూ మీకు తోడ్పాటు లభించగలదు.

"ఆ దేశాలలో జాగృతమౌతున్న బూర్జువా జాతీయతను మీరు ఆధారంగా తీసుకోవాలి. ఆ రకమైన జాగృతి యేర్పడటం అనివార్యం; అది చారిత్రికంగా సమర్థనీయం కూడా. అందులో బాటే, మీరు అన్ని దేశాల పీడిత ప్రజల పద్ధరువెళ్ళి, వారి అర్థమయ్యే భాషలో అంతిమంగా వారికి విముక్తి అంతర్జాతీయ విప్లవ విజయంపైనే ఆధారపడి వుందనే విషయాన్ని నచ్చజెప్పాలి. అంతర్జాతీయ కార్మికవర్గం ఒక్కటే కోట్లాది శ్రామిక, పీడిత ప్రజానీకానికి యేకైక మిత్రవర్గమనే వాస్తవాన్ని బోధపర్చాలి.

విప్లవోద్యమ పురోగతి కారణంగానూ, నిష్పలయగావిచ్ఛిన్నీకరణ జరిగిన ఫలితంగానూ మీ ముందున్న మహత్తర కర్తవ్యాలివి. తూర్పుదేశాల కమ్యూనిస్టు సంస్థలన్నింటి సమిష్టి కృషిద్వారా యీ కర్తవ్యాలు నిర్వర్తింపబడగలవనడ-భాయం, అంతర్జాతీయ సామ్రాజ్యవాదంపై విజయం తథ్యం!

(న్యూఏజ్ నుండి)

పాకిస్తాన్‌కు వెళ్ళే గూడ్సు రైళ్ళ అటకాయింపుకు నిర్ణయం

కలకత్తా, ఏప్రిల్ 18

తూర్పు పాకిస్తాన్‌కువెళ్ళే అన్ని గూడ్సు బండ్లనూ ఈనెల 21 వ తేదీనుండి పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్ సరిహద్దు సమీపంలో "పాకిస్తాన్ మైనారిటీలను రక్షించండి" అనే కమిటీ కార్యకర్తలు అటకాయించి నిలిపివేస్తారని ఆ కమిటీ నేటి సాయంత్రం ఒక తీర్మానంలో ప్రకటించింది.

ఈ కమిటీ అధ్యక్షులు డా॥ రమేష్ మజుందార్ అధ్యక్షతన సమావేశమై తూర్పు పాకిస్తాన్‌నుండి దాదాపు ఒక కోటి మంది మైనారిటీలను ప్రకరం ప్రకారం భారీ చేయించే అవశ్యకతను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గుర్తించటానికి ఈ కమిటీ చేపట్టిన ప్రస్తుత ఉద్యమంలో తూర్పు పాకిస్తాన్‌పై ఆర్థిక దిగ్బంధం చేయడమే తుది పద్ధతిగా కూడా ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ ప్రజా సంస్థలలో చీలికలు కల్పిస్తున్న చైనాధోరణి

[కొన్నిఏళ్ళనుంచి చైనా నాయకుల ప్రపంచ కమ్యూనిస్టు పుద్యమాన్నే కాదు. ప్రజాతంత్రశక్తుల అంతర్జాతీయసంస్థలలో చీలికలు కల్పించడంకూడా ఒక కార్యక్రమంగా పెట్టుకొన్నారనీ, విభిన్న భావాలున్న కోట్లకొలది ప్రజలను ఆ సంస్థలకు దూరంగా పుంచేటందుకే ప్రయత్నిస్తున్నారనీ శ్రీ సుస్లోవ్ ఖండించారు. పెట్టిబూర్జువా నయాట్రాట్స్కీయిస్టు తప్పుడుపంథా ప్రపంచ కమ్యూనిస్టు పుద్యమానికి తోడ్పడదన్నారు]

కానీ మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతజీవానికి అది యెంత వ్యతిరేకం! రష్యన్ బోల్షివిక్కుల గురించి చెప్తూ లెనిన్ ఈ విధంగా రాసినాడు: "వివిధదేశాల కార్మికుల అనుభవాన్నీ, జ్ఞానాన్నీ యివ్వనూ గమనించి, అంతర్జాతీయ విప్లవ కార్మికవర్గ క్రమశిక్షణకు అనుగుణంగా మనం కార్మిక విమోచన పోరాట సమస్యలను నిర్ణయిస్తున్నందును గర్విస్తున్నాము. ఈ విధంగా మనం-లెన్నర్‌లూ, అడ్లర్లూ, ఓటోబాయర్లవలె మాటలలో గాక, చేతలలో – కమ్యూనిజం కొరకు కార్మికులు ప్రపంచ పరివ్యాప్తంగా జరిపే సర్వపోరాటంలో ఐక్యతను సాధిస్తాం" (సంపూర్ణ రచనలు, సంపుటి 31 పేజీ 244.)

చైనా నాయకుల ఈనాడు ప్రత్యేకంగా దేన్ని గురించి గర్విస్తున్నారంటే, అంతర్జాతీయ కమ్యూనిస్టు క్రమశిక్షణపట్ల తమకుగల తిరస్కారభావం గురించి. వారోపన్యాసాలలోనూ సోదర పార్టీలతో వ్యవహరించడంలోనూ తాము ప్రదర్శించే అరాచక ప్రవర్తన గురించి.

తమ విచ్ఛేదక కార్యకలాపాలనుసమర్థించుకోడానికి చైనా నాయకులు వ్యాఖ్యానిస్తే "సిద్ధాంతాల"లో అంతర్భూతమైన భావమేకాక, ఆ చరణలో వాళ్ళకార్యకలాపాలు సాగుతున్న సంగాలూ, వాళ్ళ మార్గాలూ, పద్ధతులూ, యీ నాడు సంపూర్ణంగా స్పష్టమైనాయి.

చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకులు తమ అత్యంత వాడియైన బాణాలను ప్రపంచకమ్యూనిస్టుఉద్యమంలో అత్యంతబలిష్ఠమైన, అత్యంత అధికారంగల, దళాలమీదమక్కుపెట్టుతున్నారు. అనగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీమీద, ఇంతకు సోవియస్టు దేశాల కమ్యూనిస్టు పార్టీలమీద, ఫ్రాంచి ఇటాలియన్ మొదలైన పార్టీలమీద. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ ప్రజాసమువాయాలలోనూ న్యాయార్థితమైన గౌరవంగల నిజమైన మార్క్సిస్టు లెనినిస్టు పార్టీలను. యెంత కష్టమైనా, అప్రతిష్ఠపాలు చేయడానికి వాళ్ళు పూనుకున్నారు.

సెట్టుబడిదారీ దేశాలలో పోరాటాలుసాగించే కమ్యూనిస్టు పార్టీలనుగురించి చైనాకమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ అభిప్రాయం ప్రత్యేకించి అవమానకరంగా వుంది. అసలే కష్టమైన పరిస్థితులలో పనిచేయవలసిన ఆ పార్టీలకు చైనా నాయకులు ఇచ్చుకు అదనపు కష్టాలు కలిగిస్తున్నారు. ఈ పార్టీల మార్క్సిస్టు లెనినిస్టు నాయకులను అపకీర్తిపాలు చేయడానికీ వాళ్ళ ప్రతిష్ఠను మంట గలపడానికీ వాళ్ళ శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. వరేళల కాగిన కార్మికవర్గ నాయకులమీద "ఎలుక గుండెల వాళ్ళు", "చిలుకలు", "వంచకులు" అనే విశేషణాలను వాళ్ళు విసురుతున్నారు.

ఫాసిజంకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలు నడిపి ఆదర్శప్రాయమైన పార్టీలనాయకులమీద, యీనాడు గుత్తత్వవాదులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అగ్రస్థానంలో వుంటూ ప్రముఖ జాతీయశక్తులుగా వున్న పార్టీల నాయకులమీద వాళ్ళు పై మాటలు ప్రయోగిస్తున్నారు. బలీయమైన శత్రువులతో పోరాడుతూ హింసలకు గురౌతున్న మానసీయ వీరయోధులను ఆ మాట లంటున్నారు, అమెరికా కమ్యూనిస్టుపార్టీ నాయకులు "అమెరికా సామ్రాజ్యవాదులోని అత్యంత తెంపరులతో సహకరిస్తున్నా"రనీ, చిలీ కమ్యూనిస్టుల అభిప్రాయాలు "రాటిన్ అమెరికాలో తమ అధిపత్యాన్ని కొనసాగించాలని కోరే అమెరికా సామ్రాజ్యవాద లక్ష్యాలను నేరవేర్చుతా"యనీ, భారతకమ్యూనిస్టుపార్టీ ఒక "దుకాణ్" మాత్రమే నసీ, యింకా యిలాగే వాళ్లు అన్నట్టు దుషణం అసహ్యించుకోకుండా వుండలేము.

సలాం అజిలీ మొదలైన ఇరాన్ కమ్యూనిస్టుపార్టీ నాయకులను బాక్ జాతీయవాదులు ఉరితీసిన ఘటనమీద చైనాకమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ అభిప్రాయాలను బట్టి కార్మికవర్గ సంఘీభావాన్ని పెకింగు యేవిధంగా అర్థం చేసుకొనేదీ బోధపడుతుంది.

విదేశీ ప్రతినిధి పర్చాలతో తాము జరిపిన సంబాషణలలో చైనానాయకులు ఇరాన్‌కామ్రేడ్ల అమానుష హత్యలను స్పష్టంగా దండలు గుద్దుతున్నారు, బాకిస్టు తిరుగుబాటు జరిగిన వెంటనే చైనా నాయకులు ఆ హంతకులతో సంబంధాలు పెట్టుకున్నారు. ఇరాన్ కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం లేని సమయం చూసి అక్కడొక విచ్ఛేదక ముఠా నెలకొల్పాలని చైనా నాయకులు ఆశపడ్డారని యిప్పుడు మనకు తెలుస్తూవుంది.

చైనా ప్రచార యంత్రాంగమంతా – న్యూ చైనా న్యూస్ ఏజన్సీ, సమాచార కేంద్రాలు, పీపుల్ డైలీ, రేడియో – యిప్పుడు మార్క్సిస్టు లెనినిస్టు పార్టీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి. క్రియలో, సోదర పార్టీలకు వ్యతిరేకంగా చైనా నాయకులు ఒక కొత్త సిద్ధాంత సంఘటన ప్రారంభించినారు. అంతే గాక, కమ్యూనిస్టు వ్యతిరేక ఆయుధాగారం నుండి యే సాధనమైనా, యెంత నీచమైనదైనా దొరుకు తెచ్చుకోడానికి వాళ్ళకు అభ్యంతరం లేదు. ఉదాహరణకు, "మార్క్సో రాజదండం" దొరు తిరిగితే అటు వంటి రెచ్చగొట్టేదని పనం నిస్సత్తువంగా చెప్పాలి. కమ్యూనిస్టుపార్టీ నుండి బర్తరఫ్ చేయబడిన విచ్ఛిన్నకారులయిన కరుడుగాటు అసలు కమ్యూనిస్టుపార్టీగానూ, అసలు కమ్యూనిస్టుపార్టీ "అస్తిత్వం లేని"దానిని గానూ వర్

తమ దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం బ్రిటిష్ గయానా మహిళల పోరాటం

నాడాపు 130 సంవత్సరాల నాడు భారతదేశంలోని ఉత్తర ప్రదేశ్, తదితర ప్రాంతాల నుండి అనేక గ్రామీణ రైతు కుటుంబాలు దక్షిణ అమెరికాలోని గయానా దేశానికి వలస వెళ్లినాయి. 1917 వరకు ఈ వలస సాగుతూనేఉంది. ఆ కుటుంబాలు చివరకు అక్కడే స్థిరపడిపోయాయి. నీగ్రోలు, ఆఫ్రికన్‌లు, అమెరికాలోని రెడ్ ఇండియన్లు మొదలైన జాతులలో భారత జాతీయులు కూడా కలిసి మెలిసి గయానా జాతిగా రూపొందారు. అన్నివలస దేశాల వలెనే గయానాలో కూడా స్వాతంత్ర్యోద్యమం ప్రారంభమైంది. ఆ ఉద్యమంలో భారతీయులు కూడా ప్రముఖ పాత్ర వహించారు.

ఉత్తరప్రదేశ్ నుండి వలస వెళ్లిన కుటుంబాలలో చెడ్డీజగన్ పూర్వీకుల కుటుంబం ఒకటి. డాక్టర్ చెడ్డీజగన్ గయానా. స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. పీపుల్సుప్రోగ్రెసివ్‌పార్టీ నాయకుడు. ఆయన సతి జానెట్, ఈ యిరువురు దంపతులు గయానా స్వాతంత్ర్యోద్యమంలో అగ్రశ్రేణి నాయకులు."

ప్రసంవ ప్రజాస్వామిక మహిళా సమాఖ్య పత్రిక "వుమెన్ ఆఫ్ ది హోల్‌వర్ల్డ్" గయానా మహిళా ఉద్యమం గురించి సేకరించిన సమాచారం మీద ఆందజేస్తున్నాం.

గయానాను ప్రస్తుతం బ్రిటిష్ గయానా అని అంటారు. ఇది దక్షిణ అమెరికాలోవుంది. దానికి దక్షిణాన బ్రెజిల్, పశ్చిమాన వెనుజులా, తూర్పున సర్నిగయానా, ఉత్తరాన అట్లాంటిక్ సముద్రం ఉన్నాయి. దాని వైశాల్యం 2,15,000 చ॥కి॥మీ॥ మొత్తం దేశానికంతటికి అతి ముఖ్యమైన ప్రాంతం పది మైళ్ళ వెడల్పు కలిగిన సముద్రతీర ప్రాంతం. దేశంలోని అరు లక్షల జనాభాలో నూటికి 90 మంది ఈ ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈ తీర ప్రాంతంలో వరి, చెఱకు బాగా పండుతాయి. మిగిలిన ప్రాంతాలలో కొన్ని ప్రాంతాలు పచ్చిక బయళ్లుగానూ, మరికొన్ని ప్రాంతాలు బాక్సైట్ అనే అతిముఖ్యమైన లోహం దొరికే ప్రాంతంగాను ఉన్నాయి. బంగారం, వజ్రాలు కూడా త్రవ్వి తీస్తారు. కొబ్బరి, ఆటవీసామగ్రి కూడా లభ్యమవుతాయి. ఈ ప్రకృతి సంపద అంతా గయానాను ఎంతో సౌభాగ్యవంతం చేయగలవు.

కాని గత 300 సంవత్సరాలుగా దక్షిణ, పశ్చిమ ఇండీస్ పాక్రామ్యాధులుచే వలసగా పరిపాలింప బడుచు, దోపిడీ చేయబడుతూ వచ్చింది.

ఇక్కడకు మొట్ట మొదటిసారిగా 1658లో చెఱకు తోటలలో పని చేయించడానికిగాను నీగ్రో బానిసలను తీసుకు వచ్చారు. ఆ తర్వాత 1836 – 1917 మధ్య అనేక తెరలుగా భారతీయులు గ్రామీకులుగావచ్చి స్థిరపడిపోయారు. నేడు దేశంలోని సగం జనాభా భారతీయులే. సుమారు 23,000 మంది పోర్చుగీసు, చైనీస్ "అమెరిండియన్‌లు" మొ॥ మిశ్రమజాతులకు చెందిన వారు ఉన్నారు.

గయానా మహిళల పురోగామి సంఘం మాకు అందజేసిన సమాచారం ఇది: దేశంలోని ప్రతి జాతివారు వారి సంస్కృతి, సంప్రదాయాలు యథాప్రకారమే అనుసరిస్తూ ఉన్నారు. ఈనాటికి వారివారి విశిష్టతలను నిలబెట్టుకుంటూ ఉన్నారు. భారతీయులు పండుగలు, విందులు, ఆధ్రికనుల సంగీత సమ్మేళనాలు, నీగ్రోలనృత్య ప్రదర్శనలు, ఈ అన్ని జాతుల పంటకాలు, తినుబండారాలు అన్నీ ఈ దేశంలో కనవచ్చు, రుచి చూడవచ్చు.

ఇక్కడ చెరుకు పానకమునుంచి సారాయి తీస్తారు. అరటిపండ్లు, నారింజకాయలు నిమ్మకాయలు, మామిడిపండ్లు, అనాస, ద్రాక్ష మొదలగు పళ్ళన్నీ దొరుకుతాయి. ఇక్కడ స్త్రీలకు ప్రత్యేక జాతీయ దుస్తులంటూ లేవు. వారి వారి కిష్టమయిన ముతకరంగులు కలిగిన మాక్సి బట్టలను, అద్దకం బట్టలను ధరిస్తారు. తరకారకాల హంగు బాగుగా వాడతారు.

ప్రజాప్రతినిధులుగా స్త్రీలు

రాజకీయరంగంలో స్త్రీలు ఇప్పుడే ప్రవేశిస్తున్నారు. 1953 లో పదోజన వోటింగు హక్కు ప్రవేశపెట్టబడినది. తత్ఫలితంగా 3 గురు స్త్రీలు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. శ్రీమతి జానెట్ జగన్. 1953 నుండి 61 వరకు కార్మికశాఖ, ఆరోగ్యశాఖ, గృహశాఖ మంత్రిగా పనిచేసింది. డా॥ చెడ్డీజగన్ ప్రభుత్వంలో ఈమె హోంశాఖ మంత్రిగా కూడా పదిమంచిదనబడినది. నేడు సెనేట్‌లో వున్న పదిమంది సభ్యులలోను ఇద్దరు స్త్రీ లున్నారు.

గయానాలో నేడు రెండు అభివృద్ధికర మహిళా సంస్థలు పనిచేస్తున్నాయి. స్త్రీలను విద్యా, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చేయడానికి తమ అభిప్రాయాలను వెలిబుచ్చుకొని ఆత్మ విశ్వాసాన్ని వారికి కలిగించడానికి. గయానా నవ సమాజ నిర్మాణానికై కృషి చేయడానికి ఈ సంస్థలు ఎంతో తోడ్పడుతున్నాయి. అవిరంగా స్త్రీలు, బాలికల విషయానికి కృషిచేస్తున్నాయి.

సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాటం

ఈ వ్యాసం వ్రాసే సమయానికి మా దేశంలో తీవ్రమైన రాజకీయ సంక్షోభం ఏర్పడివున్నది. బ్రిటిష్ ప్రభుత్వము దేశానికి స్వాతంత్ర్యాన్ని ఇవ్వకుండా జాప్యం చేస్తోంది. దేశంలోని అత్యధిక ప్రజల మద్దతు కలిగిన పీపుల్సు ప్రోగ్రెసివ్‌పార్టీ (పి. పి. పి) ప్రభుత్వం సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం 1953 నుండి పోరాటం జరుపుతోంది. కాని ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులు దేశంలోని అభివృద్ధినిరోధక వర్గాల సాయంతో ఈ పోరాటాన్ని వమ్ముచేయడానికి ప్రయత్నిస్తూ వచ్చాయి. గయానా స్వాతంత్ర్య ప్రదానానికి ఒక తేదీ నిర్ణయించడమను త్రిపక్ష అసమ్మతి తెలియజేస్తూ మహిళా సంస్థలు ఆందోళన సాగించాయి. బహుజాతి సమితి, బ్రిటిష్ ప్రధాన మంత్రికి, ప్రసంవ మహిళా సమాఖ్యకు టెలిగ్రాములుపంపించారు. గయానా స్త్రీలు తమ స్వాతంత్ర్యంకోసం సాగించుచూ వచ్చిన ఆందోళనలో చెడ్డీ జగన్ సతీమణి జానెట్ జగన్ ప్రముఖ పాత్ర వహించారు. గయానా మహిళా ఉద్యమం - గయానాలో జాతీయ తిరుగుబాటు ఉద్యమ కాలం నుండి ఇటీవలి కాలంలో జరిగిన చెరుకుతోట లకార్మికుల సమ్మెలు, తిరుగుబాటులు వరకు అన్ని పోరాటాలలోను పాల్గొన్నది.

1948 లో డెమిరారా కోస్తా చెరుకు ఎస్టేట్‌లో 4½ నెలల కాలం సమ్మె జరిగింది. ఈ సమ్మె సందర్భంలోనే 5 గురు కార్మికులు కాల్చి చంపబడ్డారు.

సమ్మె పోరాటాలకు అండదండలు

ఈ సమ్మె పోరాటానికి స్త్రీలు చెన్నెముకగా నిలబడ్డారు. సమ్మె చేస్తున్నవారికి ఆహారం అందించడానికి వీరు వంటశాలలు నడిపారు. పందదార ప్రదర్శనలను ఎదిరించి సామాన్య కార్మికులు పోరాడటానికి ఎంతో చేయూత యిచ్చారు.

గయానా స్వాతంత్ర్యం కోసం గత 12 సంవత్సరాలుగా పీపుల్సు ప్రోగ్రెసివ్‌పార్టీ నాయకత్వాన జరుగుతున్న పోరాటానికి ఎంతో ఉత్తేజకారకులైనారు. 1953 నుండి 1957 వరకు గయానాలో కుపాకులతోను, అత్యవసర చట్టాలతోను దారుణ నిర్బంధకాండ అమలు జరుపబడిన కాలంలో స్త్రీలు ఎంతో వైరుధ్యస్థయిర్యాలతో నిలబడి పోరాడారు. 1953 లో పోలీసులు పీపుల్సు ప్రోగ్రెసివ్‌పార్టీ కార్యాలయంపై దాడి చేసినప్పుడు, దాష్ వాయువును ప్రయోగించినప్పుడు స్త్రీలు ఏ మాత్రం వెనుకంజ వేయలేదు. వారిని అవహేళన చేశారు. గేలిచేసి వదలిపెట్టారు తప్పితే భయపడలేదు.

ఈ దశలో జరిగిన వేలాది ప్రదర్శనలలో, సభలలో సామాన్య స్త్రీలు ఎందరో ఈ ప్రదర్శనలలోను, సభలలోను ముందు నిలబడి ముందున సాగినారు. స్వాతంత్ర్యసాధన కోసం, దోపిడీనుండి విముక్తికోసం గయానా స్త్రీలు చూపిన పదేయత, త్యాగం, దీక్ష అసమాన మైనవి.

గత ఎన్నికలలో పీపుల్సు ప్రోగ్రెసివ్ పార్టీ తిరిగి విజయం సంపాదించింది. జరిగిన సభలను ఈ పార్టీ ప్రతినిధులు లాడీలు అల్లరి చేస్తూంటే, రాళ్ళు కోడిగ్రుడ్లు రువ్వుతూంటే వీరు తమ నాయకులను, ఆభ్యర్థులను పూలహారాలతో స్వాగతంయిచ్చి సన్మానించేవారు ఇదివరకు యెన్నడూ ఇటువంటి మనమైన సన్మానం పీపుల్సు ప్రోగ్రెసివ్ పార్టీ అభ్యర్థులకు జరిగి ఉండలేదు. అంతకుముందు జరిగిన ఎన్నికలలో విజయానంతరం మాత్రమే స్త్రీలు పూలహారాలతో నాయకులను అభ్యర్థులను సత్కరించేవారు, కాని ఈ పర్యాయం పోటింగుకు ముందుగానే స్త్రీలు ఎక్కడికక్కడ మంత్రులకు బ్రహ్మరథంపట్టినట్లు ఇటువంటి సన్మానాలను జరుపుతూ వచ్చారు.

వలసపాలనలో దారిద్ర్యంవలన, అవిద్యవలన బ్రిటిష్ గయానాలోని స్త్రీలు ఇతరదేశాలలోని స్త్రీలను కల్గిన సౌకర్యాలు, అవకాశాలు ఇంతవరకు పొందలేకపోయారు. తమను, తమ బిడ్డలను పోషించుకొనడానికి పాటుపడటంలోనే వారి కాలం గడిచిపోయింది, అందుచేత వారు రాజకీయరంగంలో ముందుకు రాలేకపోయారు.

గయానా మహిళలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల ప్రాప్తిపదికపైన, బోపీడీపాలన నిర్మూలనపై నవగయానాను నిర్మించుకొనే మహోజ్జ్వలదినం ఎంతో దూరంలో లేదు.

పరకట్ను నిషేధ ప్రచార సభ

ఈ నెల 14 వ తేదీన తాడేపల్లిగూడెం తాలూకా కాగుపాడు గ్రామములో పరకట్ను నిషేధ ప్రచారసభజరిగినది. సభకు శ్రీ వంకెన వెంకటాచలం అధ్యక్షత వహించిరి. సభను ప్రారంభిస్తూ శ్రీ వంకెన అచ్యుతరామారావు ఈ క్రింది విధంగా ప్రసంగించారు.

"పరకట్నం బాగా వస్తోంది కదా అని చూడవలసిన సాంప్రదాయం పిల్ల గుణగణాలు చూచుకొనకపోతే చాలా ప్రమాదం ఉన్నది. దాంపత్యం అన్నది ఒక నాటితో ఉండే వ్యవహారం కాదు. మన తాహతు కంటే యెక్కువ కట్నం కోరడంవల్ల వధువు పక్షంవారికి లోపవ అగుటకు అవకాశం కలదు. మన భావాలకూడ అమలు జరుగుటకు వీలులేకుండా ఉంటుంది. పరకట్నాలదాహం పెరిగిపోవడంవల్ల కన్యలకు వివాహం ఆలస్యమగుట, తత్ఫలితంగా పిల్లల శీలం కూడా శంకిస్తున్నారు. కాపున ఏ విధంగా చూచుకొన్నా పరకట్ను దురాచారం వెంటనే నశించాలి.

తరువాత శ్రీ కడియాల బాపినీడు గారు మాట్లాడుతూ మానసిక పరివర్తన యువకులలోనే కాకుండ పెద్దలలోకూడ రావలెనని దీనికి నిరంతర ప్రచార మవసరమని చెప్పిరి. శ్రీ వంకెన రామారావు కట్నాల చదువులవల్ల ఎక్కువమంది మోసపోతున్నారనీ, వివాహం కాగానే కొంతమంది యువకులు చదువులు మానివేయుచున్నారనీ అన్నారు. ఈ పరకట్నాల వల్ల మధ్యతరగతి ప్రజలు యెక్కువ బాధపడుతున్నారు. ప్రతి గ్రామంలోను పరకట్ను నిషేధ సంఘాలు జరుపుదేరి యీ ప్రచారానికి పూనుకోవాలి అని శ్రీ వంకెన వెంకటరత్నంగారు చెప్పారు.

శ్రీ మద్దివారు యీ విధంగా ప్రసంగించారు: నా స్వానుభవంలోనివిషయాన్ని చెప్పుచున్నాను. నా ఆడపిల్ల నా కుమారునికంటె పెద్దది అగుటవల్ల ఆ పిల్లకు పెళ్ళి కాకపోవటంచే నేను నా కుమారునికి వివాహం చేయకుండా ఆపుచేయవలసి వచ్చింది. మూడేండ్లనుండి నా కుమారుని వివాహంకూడా ఆగిపోయింది. పరకట్ను దాహంవల్ల నా పిల్లకు సంబంధాలు కొన్ని లగ్నంపెట్టుకొని తిరిగి వెళ్ళిపోవుచున్నారు. ఇదేమి దురన్యాయం. సంఘంలో ఎక్కడైనానీతి ఉంటే యీ పనులు జరుగునా? అని ప్రశ్నించారు:

శ్రీ మండవా మోతిలాల్ కట్నాలు తీసికొన్న వారివి నలుగురిలోనుహేళనగా చూడవలెను. పెళ్ళి అయిన తరువాత కొంతమంది యువకులు చదువులు మానివేయుటచే అటు వ్యవసాయ వృత్తికి కూడ పనికిరాకుండ పోవుచున్నారు. కట్నంలేని వివాహాలు సంఘంలో విరివిగా జరుగుటకు యువకులే ముందుకువచ్చి నడుము కట్టవలెను.

శ్రీమతి వంకెన రత్నమ్మగారు: ఆశను నిరోధిస్తేనేకాని పరకట్ను దాహం తగ్గదు. సరువు మర్యాదలు చూచుకొని వివాహం చేసుకొంటే దాంపత్యం సుఖప్రదంగా ఉంటుంది.

శ్రీమతి కడియాల పాపమ్మగారుకూడ పరకట్నంను నిరసిస్తూ ప్రసంగించిరి.

తరువాత శ్రీ కడియాల సాంబయ్యగారు యీ విధంగా ప్రసంగించారు:

"ఈ పరకట్నాలవల్ల కుటుంబ కలహాలు కూడ చెలరేగి అశాంతి ఏర్పడుచున్నది. అందుచే ఆదర్శవాదులు గృహంలో ఏమి ఆదరణద్వారా చూపించలేకపోతున్నారు. ఈ దురాచార నిర్మూలనలో అందరూ సహకరించి పని చేయాలి. అప్పుడే మన ఆత్మ గౌరవము, సంఘ గౌరవము ఏర్పడుతుంది.

తరువాత శ్రీ మేడిపల్ల గోపాలకృష్ణమూర్తి ఈ విధంగా ప్రసంగించారు:

"పరకట్నం అంటే కన్యాదాతకు పన్ను వేయడమన్నమాట. మనము ఒక ప్రక్కన అదనపుభూమిపన్ను రద్దుకావాలని అంటున్నాము కానిమన స్వగృహంలోనే వరుడుంటే కన్యాదాతకు అధికపన్ను వేయడంతా వివాహం చేయడంలేదు. ఇదేమిన్యాయం? మనం సర్కారుని కోరేముందు పరకట్నం హానికొని మనము ఆదర్శవంతులుగా తయారు కావలెను. మేము ఈ ప్రదారము ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సమాజం తరపున చేస్తున్నాము. ఈ కృషిలో సర్వోదయులందరూసహకరింప గోరుచున్నాము. పరకట్నాల వల్ల మనము ఎదుటి వారి ఆస్తిఅమ్మేస్తున్నాము. తిరిగి మన పిల్లపెళ్ళి చేసేదప్పుడు మన ఆస్తి మరలఅమ్మి కట్నమిస్తున్నాము. సహజమైన నిల్వలు ఎవరి దగ్గరా చేసపుడు యింకా పరకట్ను దురాచారాన్ని ఎందుకు సంఘంలో ఉంచవలెను? కట్న రహితమైన వివాహం ఆదివల ఒకటి సరసాపురంలో జరిగినందుకు ఆ వధూవరులనే కాక వారి తల్లి దండ్రులను కూడ ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సమాజం తరపున అభినందిస్తున్నాను.

సభలు - సమావేశాలు

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా కమ్యూనిస్టు సమితి అత్యవసర సమావేశం యీనెల 23 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు రేపల్లెలో జరుగుతుంది.

తలిదండ్రులకు సూచనలు

—యన్. మొరోజోవా

ఇది తొమ్మిదేళ్ళక్రితం జరిగింది. మాస్కో విశ్వవిద్యాలయం ఉపాధ్యాయిని నీనా తల్యజినా వేసవిని గడపడానికి తన సహోద్యోగుల బిడ్డలతో బాటుగా ఒక బాలసంఘ శిబిరానికి వెళ్ళారు. ఒక ఉదయం పిల్లలు వ్యాయామాలు చేయడానికి బయటికి వెళ్ళినప్పుడు "నేను నీకు మిఠాయి పెట్టాను. యిప్పుడు నువ్వు నా పక్కన పెయ్యి" అని కోపంగా అదుగుతుండడం వినిపించింది.

ఈ బిడ్డను యింత అహంకారిగా చేసిన దెవరు? ఈ విధంగా తయారై తే తమ పిల్లలు చెడకూడని తలిదండ్రులు గ్రహించాలా?

పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి గురించి తలిదండ్రులకు జ్ఞానం కలిగిస్తే వారికి ఎంతో పంచిది. అంచేత ఆదేశ మాస్కో విశ్వవిద్యాలయం అధ్యర్యాన తలిదండ్రుల విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పితే వారా ఉపయోగంగా పుంటుందని తోచింది. ఇది అన్ని వయస్సుల, అన్ని విద్యా స్థాయిల, అన్ని వృత్తుల వారికి అందుబాటులో వుండాలి.

1953 నుండి ఈ నిశ్శవిద్యాలయం పని చేస్తూవుంది. ఈ సంస్థ స్థాపనకారణం నీనా తల్యజినాటి దీనికి దర్శకురాలు. ఆమె జీవితపుచుట్టూకుండా పనిచేస్తున్నారు. ఈ లక్ష్యధారణ విద్యాసంస్థ, సోవియట్ శిక్షణకు మూలసూత్రాలను తన "విద్యార్థుల"కు ప్రదానంగా బోధిస్తుంది.

ఈ విద్యార్థులు తమకు అప్పగించిన విషయాన్నింటికి మంచి సహకారాలను పొందుతారు. పిల్లల ఆరోగ్య విషయాలగురించి జరిగే ఉపన్యాసాలలో బిడ్డ శారీరకాభివృద్ధి నిర్దిష్టమైన అంశాలనూ, నిద్ర, ఆహారం, ఆటగురించి సరిమైన కార్యక్రమాన్ని తలిదండ్రులు తెలుసుకుంటారు. బిడ్డఆరోగ్యంగా, బలంగాపెరగడానికి అవసరమైన దల్లా వారికి నేర్పబడుతుంది. అప్పుడే పుట్టిన బిడ్డలనుండి కౌమార దశలో వున్నవరకూ పిల్లల గల వారికోసం ఈ విశ్వవిద్యాలయం కార్యక్రమాన్ని వేస్తుంది. తలిదండ్రుల చదువు పూర్తిఅయాక వారొక సహచారిణికి హాజరవుతారు. ఇక్కడ వారు ఉపన్యాసకులకు ప్రశ్న లడుగుతారు తమ అనుభవంనుండి దృష్టాంతాలు చెప్పారు సలహాలు పొందుతారు. ఇతర మాస్కో విశ్వవిద్యాలయాధ్యాయు. ఇతర ఉన్నత విద్యాశాలల అధ్యాయులూ తలిదండ్రులు ఉపన్యాస లిస్తారు.

గృహ విజ్ఞాన శాస్త్ర తరగతులలో స్త్రీలు పిల్లలకు దుస్తులు కుట్టడం, దుచిగల ఆహారం తయారుచేయడం నేర్చుకుంటారు. పాఠాలు జరుగుతున్నప్పుడు సులభ విజ్ఞానశాస్త్ర చలనచిత్రాలు తరచు చూపబడుతుంటాయి. అప్పుడప్పుడు ఉత్తమ బాలోద్యాన వనాలకూ, శిక్షణాలయాలకూ, బోర్డింగ్ పాఠశాలలకూ, గ్రంథాలయ చిత్రదర శాలలకూ యాత్రలు ఏర్పాటు చేయబడుతుంటాయి. చివరలో యీ విద్యార్థులు "తలిదండ్రులు" అన్న పట్టంకోసం పరీక్షలను హాజరుతారు.

తమ మనుమలను బాగా పెంచడం నేర్చుకోవడానికి 70 ఏళ్ళ వయసులో వున్న జినైదా దోరిన్ స్థాపించిన విశ్వవిద్యాలయానికి వెళ్ళారు. ఆమె వున్న యింట్లోనే యితరుల పిల్లలు కూడా బాలురుగా వున్నారు. తలిదండ్రులు మనుమల్లో చెప్పుకున్నారు. పనిపాటలు చేయడం వృద్ధాగా పిల్లలు పరుగెడుతుంటారు. వారిని కూడా కలుపుకుని ఆమె మంచి పనులు చేయవలెనూ. పూలమొక్కలు మొదలైనవి నాటవలెనూ నేర్పారు. తలిదండ్రుల విశ్వవిద్యాలయానికి వెళ్ళినవారి విషయమై యిది ఒక ఉదాహరణ మాత్రమే.

'ఆమె - ఆళ్లు'

గాసినూనె కొనటానికి
పైసలు లేకపోయె.
కొడికర్చింది దీపం
అమావాస్య రాత్రి
ఇంటా బయటా
ఎటు చూసినా
గాఢాంధకారం.

బట్వాడారోజయినా
పది రూకలు మిగలలా
కట్లు దుకాణంకాడ
కళ్లు తేలవేసి
పడిపోయిన మగాడికి
ఇంకా ఒళ్లు తెలవనేలేదు.
పెద్దోడు, చిన్నోడు
నడిపోడు, సంటోడు
నేలమీదపడి
నిద్దురపోతుండారు.
పాతిక సంవత్సరాల
పరువంపు వయసులో
సాలిపోయింది ఒళ్లు
ముడతలుపారి
ముదిమివచ్చినట్టుంది
ఎదురొమ్ము ఎండిపోయింది.
పాలిండ్లలో పాలు లేవు
పాప పోరు పెడుతుంది.
పస్తులబాధ భరించలేక
ప్రేవులు అరుస్తున్నాయ్
పాపను బజారులో
పాతర దూరలకు
సాని దొరసాని కొంటాసంది.
అమ్మతానంటే
'ఛత్' అంటుంది అవ్వ
కొక్కొరో కో అని
తొలికోడి కూసింది.
ఖళ్సున తెల్లవారింది
పనిలోకి పోవాలి.
రెక్కాడినా దొక్కాడదు
ఫ్యాక్టరీ గొట్టాలలోనుండి
పొగలు వస్తున్నాయి
సైరన్ మ్రోగుతోంది
చెవులు గళ్ళు పడుతున్నాయి
మిల్లు గేటుదాకా
మళ్ళీపచ్చిందామె
పరువంపు వయసయినా
పండుటాకులా రాలిపోయిందక్కడే.
ఉరుకులుగా పరుగులుగా
వచ్చారు చుట్టూ ఉన్నాళ్ళంతా
ఆళ్ళు కూలోళ్ళు
కూడా గుడ్డా లేనోళ్ళు
కొంపా గోడు లేనోళ్ళు
మానవులుగా జీవించలేనోళ్ళు
తమ ఉనికే తాము
తెలుసు కో లేనోళ్ళు
అవిద్య, అజ్ఞానం
అంధకారంలా
అలుముకున్నోళ్ళు
అంటురోగాలతో,
ఆకలితో, అర్ధాకలితో
అకాలంలోనే పోయేవాళ్ళు
వాళ్ళు కూలోళ్ళు.
రక్తం, చెమట
రంగరించిపోసి
కుచేలుల బొజ్జలు నింపే
కుచేలుని కులపోళ్ళు
'ఆమె, ఆళ్లు'అంతా అంతే
అంతా కూలోళ్ళు.

—శ్రీమతి పై. తాయారు

రాజమండ్రిలో శ్రీ వీరేశలింగంగారి జయంతి

రాజమండ్రి, ఏప్రిల్ 17

స్వర్గీయ శ్రీ కందుకూరి వీరేశలింగంపంతులు 116 వ జయంతి నిన్న సాయంకాలం శ్రీ వీరేశలింగం ఉన్నత పాఠశాలలో దాక్షరాం. కె. వేపా అధ్యక్షతను జరిగింది.

కుమారి సరస్వతి వందేమాతరం ప్రార్థన చేశారు.

హైస్కూలు కమిటీ కార్యదర్శి శ్రీ మొంగ్రేటి లక్ష్మీపతి స్వాగతం చెప్పారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ కూచిమంచి కాటేశ్వరరావు వార్షిక నివేదికను సమర్పించారు.

శ్రీయుతులు శ్రీ భాష్యం అప్పలాచార్యులు, దగర సూర్యప్రకాశరావు, బులుసు సీతారామశాస్త్రుల స్వర్గీయ వీరేశలింగం పంతులు విద్యా, సాంఘిక సాహిత్యరంగాల్లో చేసిన అమోఘ సేవలను గురించి మాట్లాడారు.

అధ్యక్షత వహించిన డాక్టర్ వేపా రాజమండ్రిలో ఇప్పుడున్న వీరేశలింగంపంతులుగారి విగ్రహం ఏ విధంగాహానిని ఏమీ జరగాలేదు గనక సరిమైన ఒక శిలావిగ్రహాన్ని కాపు మండ్రిలో స్థాపించాలనీ, ఎంత వారికలయినను కొన్ని చదువుకుంటున్నా శ్రీ మిమ్మ 10, 15 శాతం మించి లేవు గనక శ్రీ సర్వజ్ఞ సమితి స్థాపికి ఇంకా పని జరగాలనీ చెప్పారు.

శ్రీమతి ప్రయాగ లక్ష్మీకాంతమ్మ గానకచేరీ చేశారు. శ్రీ లక్ష్మీపతి వందన సమర్పణ చేశారు.

శ్రీ మమున పంకుల సత్యనారాయణశాస్త్రి పాఠశాల పదకాన్ని ఉదయం ఆవిష్కరించారు. శ్రీ వంకుంగారి విగ్రహానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పూలదండలు వేశారు.

అభిప్రాయాలు

ఆందోళనోద్యమాలు : స్త్రీల బాధ్యత

ఆంధ్రదేశంలో గత నాలుగైదు మాసములుగా ప్రతిపక్షాలతరపున ముమ్మరముగా సత్యాగ్రహం జరుగుచుండడం అందులో పెక్కుచోట్ల స్త్రీల పాల్గొనడం. అరెస్టులు కావడం స్త్రీలందరకు గర్వకారణం. సత్యాగ్రహ ఉద్యమాలలో స్త్రీలు పాల్గొనడం. ఈనాటిది గాదు. దేశ స్వాతంత్ర్య సంపాదనకు పురుషులతోపాటు స్త్రీలుగూడా పాల్గొని భారతమాతకు జోహారులర్పించిన భారత వీరనారీమణులను స్మరించుకున్నారు.

ఇటీవల హైదరాబాదులో మహిళాసత్యాగ్రహులపట్ల ప్రభుత్వ అధికారులు అసభ్యంగా ప్రవర్తించినట్లుపత్రికలలోగూడా వర్ణించడం జరిగింది, అనేకచోట్ల మహిళలు పికెటింగులు, ఆందోళనలు, ధైర్యసాహసాలతో చేయడానికి కారణాలు ఏమిటి? ముఖ్యంగా గమనించాలి. అనగా అదనపు శిస్తు రద్దు, బంజరు భూముల పంపకం, దరలతగ్గింపు ముఖ్యమైనవి.

అసలే అధికధరలు ఆకాశాన్నంటిపోతున్న నేటి పరిస్థితులలో చాలీచాలని కనీస వేతనంపై జీవించే సాధారణ కుటుంబాల స్త్రీల గతి చాల దుర్భరం, పిల్లల తిండి, బట్ట, యితర చిల్లర ఖర్చులకు జీతం సరిపోగా నెల ముగిసేదానికి పది రోజులుండనగా అప్పులు అధికవడ్డీలతో, అతికష్టాలతో జీవితాన్ని గడపవలసి వస్తున్నది. ప్రభుత్వం అధికధరలపట్ల నిర్లక్ష్య భావం వహించుతుంది. ఇటువంటి సమయాలలో స్త్రీలకు యిక గత్యంతరమేమి కనబడదు. ప్రభుత్వానికి తమ శక్తిని గుర్తింప చేయడానికి శాంతియుతమైన సత్యాగ్రహం మొక్కటే శరణ్యం. చేరం మొత్తం మీద తమఅధికధరలపట్ల, ధిల్లీ,బొంబాయిలోను ప్రదర్శనలు జరిగినట్లు పత్రికల మూలాన చూస్తున్నాము. ఈ ఉద్యమంలో హెచ్చుగా స్త్రీలే త్యాగం చేయాలి. అప్పుడుగాని ప్రభుత్వం కదలదు. పార్టీలతో నిమిత్తం లేకుండా మహిళలు శాంతియుతమైన ఉద్యమాల ద్వారా తమ కోర్కెలను సాధించుకోడానికి ముందంజ వేయాలి. ఎన్ని త్యాగాలకయినా వెనుదీయరాదు.

ఇట్లు
కుమారి కాకద,
నెల్లూరు.

వితంతువుల హీనస్థితి

సంఘ సంస్కరణ ఎంతో ముందుపోయిన ఈ రోజులలో సైతం కొన్ని తరగతులలో వితంతువులకు ఇంకా దురవస్థలు తప్పడంలేదు. బొట్టు, గాజులు, నగలు, పూలు నిషిద్ధపడేసి. అంద వికారంగా తయారుచేసి కూడాపెడుతున్నారు. ఇవి పూర్వపు రోజులు కావు. పండయిల్లు సర్వస్వం అనుకున్న రోజులు దాటి స్త్రీలుకూడా సమాజంలో తమ బాధ్యతను నిర్వహిస్తున్న రోజులు. ఉద్యోగాలు చేస్తున్న రోజులు. అందుచేత పూర్వావారాల సంకెళ్ళక్రింద నలిగి పోతున్న స్త్రీల విముక్తికి లోటి సోదరీసమాజం కృషిచేయాలి. ఈ కర్తవ్యం ఇంకా మునిగి పోయిందని భావించరాదు.

—శ్రీమతి కోవూరు పద్మావతి.

కంట్రోల్ ధరకు టినోపాల్, నీలిమందు, బొగ్గుల సప్లయి

మధిర తాలూకా రజక మహాసభ తీర్మానం

వైరా, ఏప్రిల్ 16

రజకులు వృత్తి చేయుటకు అవసరమైన టినోపాలు, బ్లూ, నీలిమందు, సబ్బులు, బొగ్గులు మొదలగు వస్తువులు కంట్రోలు రేటుకు, ప్రత్యేకమైన స్టోర్సుల ద్వారా ప్రభుత్వం అందజేయాలని కోరుతూ ఖమ్మం జిల్లా మధిర తాలూకా రజక మహాసభ తీర్మానించింది.

మధిర తాలూకా ప్రథమ రజక మహాసభ ఏప్రిల్ 12 వ తేదీన వైరా గ్రామంలో జరిగింది. ప్రతినిధులసభ శ్రీ ఉప్పిశెట్ల నాగేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది.

సభకు 50 గ్రామాలనుంచి, గ్రామసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు వచ్చారు. సంఘాలు ఏర్పడనటువంటి 40 గ్రామాల నుండి రజక సంఘీయులు వచ్చారు. మొత్తం అయిదు వందల మంది ప్రతినిధులు ఖమ్మం, కొత్తగూడెం, తిరువూరు, నందిగామ తాలూకాల నుంచి సౌహార్ద్ర ప్రతినిధులుగా నూటయాభై మంది హాజరయ్యారు.

సభను ప్రారంభిస్తూ రాష్ట్ర సంఘ నాయకులు శ్రీ కాపవరపు వెంకటేశ్వరరావుగారు, అరు మానములనుంచి, తాలూకాలో యాభై గ్రామసంఘాలను ఏర్పాటుచేయటం, వెట్టిచాకిరీ నిర్మూలన కొరకు, జీతాల పెంపు కార్యక్రమం కొరకు, వృత్తి చెరువుల కొరకు జరిపిన కార్యక్రమాలపైన సుదీర్ఘమైన నివేదికను యిచ్చారు. తరువాత ఆంధ్రప్రదేశ్ రజకసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మునిపల్లె వీరయ్య, ఉపాధ్యక్షులు శ్రీ పెడనసగంటి శ్రీరాములు, కృష్ణాజిల్లా రజక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉప్పిశెట్ల నాగేశ్వరరావు, రాష్ట్రంలో అనేక జిల్లా, తాలూకాలలో వున్నటువంటి ఉద్యమం, అనుభవాలు గురించి మాట్లాడారు.

తాలూకా రజకసంఘ కార్యులు శ్రీ రమ్మ వరపు గోవిందుగారు తాలూకాలో రజకుల స్థితిగతులు, వెట్టిచాకిరీ, జీతాల సమస్యమీద వివరంగా నివేదించారు. తాలూకా కార్యులు, ఉప్పలమడక గ్రామ సంచాయతీ అధ్యక్షులు శ్రీ గరిడేపల్లి వెంకటేశ్వరరావుగారు, శ్రీ తాయారు శేషాద్రి, శ్రీ కంభంపాటి రామకోటేశ్వరరావు, శ్రీ పిల్లుట్ల వెంకన్న రాష్ట్ర రజకసంఘ ఉపాధ్యక్షులు, తిరువూరు తాలూకా రజక సంఘ అధ్యక్షులు శ్రీ మంతెన నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ మంతె

రేడియో

ఆదివారం, ఏప్రిల్ 22
శక 1886 వైశాఖ 2

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు; 6-40 అం. వా; 6-45 భక్తిరంజని; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 పతంజలిగీత; 7-30 వి. అనసూయాదేవి; 8-00 అం. వా; 8-15 లలిత సంగీతం; 8-30 హైదరాబాదీ వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 మహిళా సమాజం; 1-30 పిల్లల సంగీతం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 నేటి విశేషం; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 రామచరిత్ మానస్ నే కావ్యపథ్: కైకేయీ భరత్ సంవాద్; 7-45 లలిత సంగీతం; 8-00 నాటిక (మ. రి.); 8-30 వాద్యబృందం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-25 పుణికీహాం; 9-30 ఢిల్లీ నుండి రిలే; 10-00 వి. అనసూయాదేవి; 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఏ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 భక్తిరంజని; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 పతంజలిగీత; 7-30 వి. అనసూయాదేవి; 8-00 అం. వా; 8-15 లలిత సంగీతం; 8-30 హైదరాబాదీ వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 మహిళా సమాజం; 1-30 పిల్లల; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. బి. వలె; 2-10 ఉ. వా; 2-20 హై. బి. వలె; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 ప్రస్తుతాంశం; 6-20 కన్నడ శ్రోతలకు; 7-00 తె. వా; 7-15 అన్నమాచార్య కే గీతోంకే సాహిత్య కే సౌందర్య - ఉదాహరణాత్మక ప్రసంగం (హిందీ); 7-30 హై. బి. వలె; 8-00 నాటిక (మ. రి.); 8-30 బయాల్; 8-50 ఈరోజు పార్లమెంటు; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 ఢి. రిలే; 10-00 నాటిక (ఉర్దూ); 10-15 ఖయాల్; 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

202.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాలసీ)

ఉదయం: 6-30 హై. ఎ. వలె; 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 2-00 ఆ. చెల్లాయి: వీణ; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 వాద్య గోష్ఠి; 8-00 హై. ఎ. వలె; 8-30 టి. పి. వెంకటేశన్; 8-50 హై. ఎ. వలె; 9-15 ఆంగ్రమున; 9-25 విరాడు సంగీతం; 9-30 హై. ఎ. వలె; 10-00 వి. లక్ష్మి; 10-30 హై. ఎ. వలె; 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా; 6-45 మంగళ గానం; 7-00 తె. వా; 7-15 వాద్యగోష్ఠి; 7-30 మ. ఎ. వలె; 8-00 అం. వా; 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం; 12-30 సమాప్తి.

1-00 కదంబం; 1-15 వాద్యగోష్ఠి; 1-30 అం. వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా; 2-00 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా; 6-05 మ. ఎ. వలె; 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ - (తమిళం); 6-35 పద్యనాటిక (తమిళం); 6-50 కదంబం; 7-00 తె. వా; 7-15 చిత్రగానం; 7-30 మదురై టి. సేతురామన్; 7-45 పుస్తక పరిచయం; 7-55 శ్రోతల ఉత్తరాలకు - జవాబులు; 8-00 కూలిన గోడలు - నాటిక; 8-30 మదురై టి. సేతురామన్; 8-50 ఈరోజు పార్లమెంటు; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఆంగ్రమున- 9-30 ఢి రిలే 10-00 మేక్స్ మెయిల్ జన్మదినోత్సవం 10-30 సమాప్తి - జన గణ మన

టోకియోలో జరిగే ఫుట్‌బాల్ పోటీకి ఐక్య అరబ్ రిపబ్లిక్ అట్టుడాలుగా స్తుతించబడింది

కొట్టాయంపట్ట ఒకలారీ ప్రమాదంలో ఇద్దరికి బలమైన గాయాలు తగిలాయి.

శ్రీ శైలంప్రాజెక్టు క్రిందమునిగే భూములకు నష్టపరిహారం

కొన్నవారికే అందేట్లుచూడాలని రెవిన్యూమంత్రికి కొల్లాపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

కొల్లాపురం, ఏప్రిల్ 18

"శ్రీశైలం ప్రాజెక్టువల్ల భూములు ఎంత వరకు మునిగిపోయేదీ తెలియనందువల్ల రైతాంగములో అంజడిగా ఉన్నది. భూములకు, యింట్లకు నష్టపరిహారము నేటి బజారుధర దొరుకుతుందా? లేదా? అనేటి తావహము నీర్పరి యున్నది. దీన్ని త్వరగా పరిష్కరించి ముంపు గ్రామాల రైతాంగానికి పునరావాస సౌకర్యాలగురించి యిప్పటినుండే ఏర్పాట్లు చేయాలి. ఈ ప్రాంతములో కొన్న వారికే నష్ట పరిహారము దొరుకునట్లు తగు సులభధర్యాలు తీసుకోవాలి." అని మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ తరపున నీటిపారుదలశాఖా మంత్రి శ్రీ ఎం.సి. సుబ్బారెడ్డి గారికి ఒక విజ్ఞాపనపత్రం సమర్పించబడింది.

మహబూబునగర్ జిల్లా కొల్లాపురం తాలూకాలోని బెక్కుంగ్రామానికి ఏప్రిల్ 11 న నీటి పారుదల శాఖామంత్రి శ్రీ సుబ్బారెడ్డిగారు వచ్చి నప్పుడు, తాలూకా కమ్యూనిస్టు పార్టీ తరపున కార్యదర్శి శ్రీ డి. క్రిష్ణయ్య, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. గోపాలరావుగార్లు విజ్ఞాపన పత్రం సమర్పించారు. చుట్టుపట్ల గ్రామాలనుంచి, రైతులు, కూలీలు వందలసంఖ్యలో వచ్చి అదనపు శిస్తువట్టం రద్దుకావాలి. గైరాన పోరంబోకులకు పట్టాలు కావలసే నినాదాలతో పూరేగింపు జరిపారు.

కమ్యూనిస్టు నాయకులు సమర్పించిన విజ్ఞప్తిలో యిలావుంది:

"తాలూకాలో ప్రభుత్వము క్రిందవున్న వేల ఎకరాలభూమి యింకనూ పంపకము చేయలేదు. పైగా పెన్నోల్టీక్రింద లక్షరూపాయలు వీరి నుండి వసూలుచేసేది. చేస్తూనేవుంది. దున్నే వారికి చెప్పరానన్ని యిబ్బందులు కల్గించింది. గడాలు విధించింది, పండిన పంటలను గొర్రెలతో మేపించింది. పట్టాలు అయినవాటి తతంగముచూస్తే చాల బాధకల్గుతుంది. పట్టాలపేర యిచ్చిన లంచాలు, పెట్టిన ఖర్చులతో రెండింతల భూమి తీరికగా కొనగల్గితుంచేది. రెవిన్యూ తతంగంతర్వాత సర్వే తతంగము వస్తున్నది. ఎకరాకు వందరూపాయల వరకు లంచాలు యివ్వవలసివస్తున్నది. ఇట్టివి జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారని ఆశించవచ్చునా?

తాలూకాలోని వేల ఎకరాల భూమి మహా సూరా నామమాత్రంగా ఉంది. ఇక్కడ కట్టెదొట్టిగా దొరుకదు. రంగాయపల్లె, మిట్టపల్లి, లోనంపల్లి, మొబిస్వాపురం, ఎల్లూరు, వేపలచెర్వు ఈ ప్రాంతమంతా సేద్యానికి యోగ్యమైన భూమి. చెర్వు, కుంటలు, బావులు, మొదలగు పంచినీటి వనరులు కలవు. ఈ భూమిని మహాసూరామండి తొలగించి వ్యవసాయ కూలీలకు పునరావాస సౌకర్యాలు కల్పించాలి. 15 సంవత్సరాలనుండి ఆందోళన చేసినప్పటికి ప్రభుత్వము పట్టించుకోకపోవటం విచారకరము. రెండవది తాలూకాలో పేదగడ్డ ప్రాంతములో వందల ఎకరాల గైరాన్ ఉన్నప్పటికి శ్రీశైలం ప్రాజెక్టు - కట్టకముందే సాతుచూపి పట్టాలు చేయకపోగా కనీసము ఏక్స్‌పాలా కౌన్సుకు అనుమతి యిచ్చి ఆహార కొరతను తీర్చాలి.

ఇనాముదారి రద్దు చట్టము ప్రకటించి ఆచరణలో పెట్టనందువల్ల కొల్లాపురం, గోపాలపేట సంస్థానాదీశ్వరులు, పెద్ద దేశముఖులు వారి భూములను అక్రమముగా అమ్ముకొన్నా తమపేరనే రికార్డులో యున్నది. కౌలుదార్లు లేదఖల్ అయ్యారు. ఇదేగాక, గరిష్ఠ టూ పరిమితి నిర్ణయించుటకు ప్రతి దివిజనులో వేలు, లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బడా బిస్వాములనుండి ఒక ఎకరా భూమిని కూడ తీదరైతాంగానికి గాని, వ్యవసాయ కూలీలకుగాని పంచియిచ్చిన పాపాన ప్రభుత్వం పోలేదు.

ఈ తాలూకాలో ప్రధానమైన జీవనాధారము వరిసాగు. దీనికి గ్యారంటీ నీటివనరులు లేకపోతేనందువల్ల వృథాగా పాలేసినదున సద్వినియోగం చేయాలి. శింగపట్నం చెర్వు తాలూకాలోకెల్ల పెద్దచెర్వు. ఈ చెర్వులోనికి ముత్తిరెడ్డిపల్లి వాగునుండి కాల్వతీయించినచో అదనంగా వేల ఎకరాల తరీశిస్తు అగును. 15 సంవత్సరాలనుండి ఆందోళన జరిపి కడకు ఆయకట్టుదారుల సహకారము జరిపి ప్రభుత్వానికి తెల్పినా పట్టించుకోలేదు. ఇట్టిదే బలుపాలవాగండి నిర్మాణము కూడా.

ఆహార అధికోత్పత్తి, పరిశ్రమలనిర్మాణం దృష్ట్యా విద్యుచ్ఛక్తి చాలా అవసరమని గుర్తించిన పక్కనఉన్న నాగర్ కర్నూలు తాలూకు ఎక్కువ గ్రామాలకే కరెంటు సప్లయి కావటము ఈ తాలూకా రెండు గ్రామాలకే పరిమితము కావటం పక్షపాతమనిపించదా? ఈ వివక్షతను దూరంచేయాలి.

తాలూకా సోషలిస్టుగ్రామంలో, కాస్త్రీయంగా సాంకేతికరంగా అణువిద్యుత్ కేంద్ర నిర్మాణమునకై తగినన్ని వనరులు ఉన్నప్పటికి దాని స్థాపించే విషయము కేంద్ర ప్రభుత్వముపై త్రీవపట్టి తెచ్చి మూడవప్రణాళికాంతములోనే మంజూరయిచ్చి పని నిర్వహణకు తగు ఏర్పాటుచేయాలి.

ఈ తాలూకాయంది జిల్లాకేంద్రానికి నాగర్ కర్నూలుద్వారా దాలగ్గర, ఈరోడ్డు అనుమతి లభించి ఏనిమిది సంవత్సరాలు పూర్తిఅయినా పూర్తికాలేదు. వెంటనే పూర్తి చేయించాలి. పనపర్తి నుండి పానుగల్లు, కేతేపల్లి, శింగపట్నంవరకు ఉన్న కచ్చా రోడ్డును పక్కారోడ్ చేయించాలి."

ఈ సమస్యలుగురించి తగు శ్రద్ధవహించి పరిష్కరించుటకు ప్రయత్నం చేస్తారని ఆశ్వసిస్తున్నాము."

మంత్రి జవాబు

శ్రీశైలం ప్రాజెక్టువల్ల కొల్లాపురం తాలూకాలో కృష్ణానదిఒడ్డున ఉన్న సారవంతమైన 20 గ్రామాల ప్రజలనుగురించి మంత్రి తమ ఉపన్యాసంలో ప్రస్తావించి ఇలా అన్నారు:

- "ఈ భూములు మునిగేది నిజమే. కొంగు తడిస్తే చలిపుట్టు. తలముంచితే చలి పుంచదు. మీరంతా ధైర్యము తెచ్చుకోవాలి."

కొన్నిచోట్ల మునిగిపోయిన ప్రాంతాల ప్రజలకు డబ్బు యింతవరకు యివ్వలేదు. త్వరగా డబ్బు యిచ్చేదానికి ప్రయత్నిస్తాను.

నాగార్జున సాగర్ దగ్గర భూములు ఏవైన ఉంటే మీ కొరకు కేటాయిస్తాము. ఒక రెవెన్యూ ఆఫీసరును పెట్టుట నాకు తెలుసు. మిమ్ములను ఓదార్చను వచ్చాను. మీకు సహాయము చేస్తానని వాగ్దానము చేస్తున్నాను. ప్రభుత్వంమీద కొరేకోర్కెలు నన్నటి తీర్చరు కాని న్యాయమైనకోర్కెలను ప్రభుత్వం చేతనైనంత వరకు తీరుస్తుంది."

రైతుల అసంతృప్తి

మంత్రి విజ్ఞప్తిలో వున్న అంశాలపై ఒక్కదానికి కూడ నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు. దాదాపు మహబూబునగర్ జిల్లాలో 90 గ్రామాలు మునిగి లక్ష మందికి యిబ్బందులు కల్గుతున్న ఇంత పెద్ద సమస్యను జిల్లాఅంతా పర్యటించి వచ్చిన వప్పటికి ఒక బాధను ఏట్లాదూరముచేస్తారో తెలుపలేదు ఈ భూములు మునిగిపోతవి, బజారుధర నష్ట పరిహారము, యింట్లకు, భూములకు యిచ్చేది కాని ఎన్నడు ఈ ప్రాంతాల ప్రజలు యితర చోట్లకు తరలిపోయేదికాని చెప్పలేదు. కనీసము స్పష్టమైన అవగాహనకు తుది ప్లాను ఉన్నట్లుకూడ కనపడలేదు. సభకు పదిగ్రామాల నుంచి వచ్చిన ప్రజలు రైతులు కూలీలు తీవ్ర అసంతృప్తిలో యింటికి వెళ్ళిపోయారు. మొదటి నుండి ప్రభుత్వ భూములను దున్నుకొంటున్న సాగుదారులకు పట్టాలిచ్చేసమస్యను మునక గ్రామాల ప్రజల సమస్యను పోటీ పెట్టుటను చూచి అంతా సంభ్రమాశ్చర్యచకితులయ్యారు.

సిర్పూర్ తాలూకా రైతులపై జప్తు నోటీసులు జారీ

సిర్పూర్, ఏప్రిల్ 18

సిర్పూర్ తాలూకా, దరంపల్లి, కొత్తూరు, రెబ్బెన, కొత్తగూడెం, బి. దుర్గాపురం, బి. చింతలమానుపల్లి, అందుసలగూడ, చలుగుపల్లి మొదలగు గ్రామములలో రెవిన్యూ అధికారులు కొన్నవారు మొదలుకొని తహసీల్దారు వరకు కూడా రైతులపై అదనపు తహసీల్ చెల్లించ లేదని జప్తు నోటీసులు జారీచేశారు.

అదనపు శిస్తు రద్దుకు, బజార్ల సత్వర పేదరైతుల పహకంకొరకు ఇప్పటివరకు 1430 మంది రైతులు పాల్గొన్నారు. ఇంకను ఏప్రిల్ 25 న సామూహిక సత్యాగ్రహ ప్రయత్నాలు జరుగుచున్నవి. శ్రీ యుతులు జి. మొండి, వీరాస్వామి, అబ్దుల్ కరీమ్‌గారలు మొత్తం 204 గ్రామాలకల ఈ తాలూకాలో బహిరంగసభలు జరుపుతున్నారు.

శ్రీ యలకాచిన పిచ్చిరెడ్డి మృతి

మాధవరం, ఏప్రిల్ 18

మునగాలపరగణా మాధవరం కాపురస్తుడు యలకాచిన పిచ్చిరెడ్డిగారు హైద్రాబాద్ ఆస్పత్రిలో మొన్న మరణించారు.

శ్రీ రెడ్డిగారు మధ్య తరగతి రైతుకుటుంబంలో జన్మించారు. 1939 లో మునగాల జమీందారుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొన్నారు. 1940 లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా చేరారు.

1947 లో జరిగిన జమీందారీ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు.

1948 లో ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసి కడలూరులో డిటెన్యూగా నిర్బంధించింది. జైలులో ఆరోగ్యం చెడిపోయింది. రెండు సంవత్సరాలు డిటెన్యూగా వున్నారు.

వీరి మరణమునకు తీవ్రసంతాపము ప్రకటించుతూ మాధవరంగ్రామ కమ్యూనిస్టుశాఖ తీర్మానించింది. (వి. వి.)

విద్యాప్రమాణాల అభివృద్ధికి పనిరోజుల పెంపుమార్గంకాదు

గుంటూరుజిల్లా టీచర్సుగిల్డు మహాసభ కార్యదర్శి నివేదికలో విమర్శ

తెనాలి, ఏప్రిల్ 18

విద్యా ప్రమాణాల అభివృద్ధికి అవసరమైన సర్వలను తీసుకొనకుండా పనిరోజులను, పని గంటలను పెంచటం, దానికి మార్గం కాదని గుంటూరుజిల్లా టీచర్సు గిల్డువార్షిక మహాసభకు కార్యదర్శి నివేదికను సమర్పిస్తూ శ్రీ వై. బాపయ్యగారు విమర్శించారు.

ఈ వార్షిక సభలు ఈ రోజున తెనాలి మున్సిపల్ హైస్కూలుఆవరణలో ప్రత్యేకంగా నిర్మింపబడిన డాక్టర్ సి. ఆర్. రెడ్డి సభామందిరములో మొదలయినవి.

ముఖ ద్వారానికి శ్రీ॥ శే॥ డాక్టరు వి. యస్. కృష్ణ నామకరణం చేశారు.

ఉదయం తెనాలి మున్సిపల్ కమిషనర్ శ్రీ యస్. యమ్. ముత్తుజా, జాతీయ పతాకావిష్కరణ చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ యూనియన్ పతాకాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కె. రాజబాపయ్యగారు ఆవిష్కరించారు.

ఈ సందర్భముగా ఏర్పాటు చేయబడిన చిత్రకళా ప్రదర్శనను గుంటూరు డి. ఇ. ఓ. శ్రీ పి. శరభాచారి ప్రారంభోత్సవం చేశారు.

మధ్యాహ్నం నుండి విద్యా మహాసభలు శ్రీ పి. శ్రీరామమూర్తి (ఎమ్. ఎల్. సి.) గారి అధ్యక్షతను ప్రారంభమయ్యాయి. మంత్రులకు సదస్యులకు ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ తవ్వా శ్రీరాములు స్వాగతం యిచ్చారు.

ముఖ్యమంత్రికి గిల్డు అధ్యక్షులు శ్రీ యమ్. రామకృష్ణారావు సన్మాన పత్రం సమర్పించారు. మునిసిపల్ మంత్రికి శ్రీ యల్. పద్మకేశ్వరరావు స్వాగతపత్రం సమర్పించారు.

కార్యదర్శి శ్రీ వై. బాపయ్య కార్యదర్శి నివేదికప్రవేశ పెట్టారు. ఆనివేదికలోనిముఖ్యాంశాలివి.

"ఈ విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులను, విద్యారంగాన్ని కలవరపరుస్తున్న వివిధ సమస్యలపై తీర్మానములు చేసి ఆయా అధికారుల దృష్టికి కొనిపోయాము. ముఖ్యంగా ఎండెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు నెలసరి గ్రాంటులు నిముదలకాని కారణంగా నెలల తరబడిగా జీతాలు లేక బాధపడుతున్న సమయంలో శాసనమండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు సంయుక్తంగా ముఖ్యమంత్రిని, విద్యాశాఖాధికారులను కలిసికొని చర్చించి సమస్య త్వరితగతి గుర్తింపజేసినారు. కాని ఈ నాటికి కూడా ఎయిడెడ్ పాఠశాలలు, ఉపాధ్యాయుల జీతాల సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కాకపోవడం శోచనీయం ప్రతి నెల ఉపాధ్యాయులకు జీతాలచెక్కు డి.యి.ఓ. ల ద్వారా పాఠశాలలకు అందజేయు ఏర్పాటు జరిగినప్పుడే ఉపాధ్యాయులు గౌరవంగా బ్రతుకగలుగుతారు.

నెరండరీ పాఠశాలలలో అత్యధికధాంధం జిల్లా పరిషత్తుయాజమాన్యాన ఉన్నవి ఎస్. యస్. విధానాన్ని రద్దుగింపి తరగతి కొక ఉపాధ్యాయిని నియామకం. క్రొత్త స్కేళ్ళలో వేతన నిర్ణయం, అర్హుడైన ఉపాధ్యాయుల ప్రాబేషన్ ప్రకటన, ఉపాధ్యాయుల బ్రావిడెంట్ ఫండు లెక్కలను వారికి తెలియ జేయడం, స్కూళ్లకు బోధన పరికరాలను సమకూర్చడం - నెలవారీ సమస్యలను గూర్చి గిల్డు రాయబారవర్గం జనవరి 31వ తేదీన జిల్లాపరిషత్ చైర్మన్‌తో చర్చించినారు. ఇప్పటికొన్ని సమస్యలు అపరిష్కృతంగానే ఉండిపోయినాయి.

ఉద్యోగుల వేతనముల స్కేళ్ళలోని అసంగతమైనవి పరిశీలించుటకు నియమించబడిన ద్విసభ్య సంఘానికి మన గిల్డు ఉపాధ్యాయుల వేతనాలలోని అసంగతాలను పేర్కొని సవరణలను సూచిస్తూ మెమోరాండం సమర్పించినది. సంవత్సర కాలంగా ఆశతో ఎదురుచూచిన ద్విసభ్యసంఘ నివేదిక ఫిబ్రవరిలో వెలువడినది. ఉపాధ్యాయులకు సంబంధించినంతవరకు ఈ నివేదిక తీవ్రమైన ఆశాభంగాన్ని కలిగించినది. ఉపాధ్యాయ ప్రతినిధులు, సంఘాలు సూచించిన అనేక అంశాలను పరిగణనలోనికి తీసుకొనకపోవడం, తీసుకొన్నవాటిని గూడా సవ్యంగా పరిష్కరించకపోవడం దురదృష్టం, జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న కీలక పాత్రను ఈ సంఘంవారు గుర్తించలేదేమో అనిపించుచున్నది.

1961 నుండి వస్తువుల ధరలు శరవేగంతో పెరిగిపోతున్న కారణంగా ఉద్యోగుల జీవితాలు దుర్భరంగా పరిణమించాయి. అందువల ధరలను అదుపులో పెట్టుటలో, పెరిగిన జీవన వ్యయమునకనుగుణంగా జీతల తైమునను పెంచుట జరగాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నవి. ప్రభుత్వంవారు ఈ నెల 1వ తేదీనుండి ఉద్యోగులకు 5. 6 రూపాయలు కరువుభత్తెం పెంచుటకు ఉత్తర్వులు చేసినారు. ఇందులు ఉపాధ్యాయులు కృతజ్ఞులు కాని ఆకాశాన్ని అంటుకున్న ధరలకు ఈ నామమాత్రపు పెంపుదల యే మాత్రం అనుగుణంగా లేదు.

శాసనమండలులలో అత్యంత ప్రమాణకరమైన పాత్రను నిర్వహిస్తున్న ఉపాధ్యాయుని దౌజకపద్ధతులను రద్దు చేయాలని ఎన్నికల కమిషను సూచించడం, ఆ ప్రతిపాదనను అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించడం ఎంతో శోచనీయం.

ద్విసభ్య సంఘంవారి నివేదిక తీవ్ర ఆశాభంగాన్ని కలిగించి సందున హేతుబద్ధమైన వేతన వ్యవస్థను రూపొందించుటకు ఉన్న అవకాశాన్ని నియమించవలసిన అంధోళన చేయుటకంటె ఉపాధ్యాయ సంఘాలు గత్యంతరం లేకపోయినది.

1955 సం॥ నుండి ఉపాధ్యాయులు ఏటా 200 రోజులు పనిచేస్తున్నారు. ఈ పనిసంవత్సరాల అనుభవంలో ఆశించిన ఫలితాలు సిద్ధించకపోవడం శనివారపు బడులను రద్దుచేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నవి. ఈ స్థితిలో రాబోవు విద్యాసంవత్సరము నుండి బడిదినములు సంవత్సరం 200 నుండి 220 కి. పనిగంటలను 1000నుండి 1200కు పెంచుతూ ప్రభుత్వంవారు విద్యావికాసానికి ఆశనిపాతం లాంటి నిర్ణయం చేసినారు. విద్యా ప్రమాణాల అభివృద్ధికి అవసరమైన వర్యలను తీసుకొనకుండా కేవలంబడి దినాల సంఖ్యను మాత్రమే పెంచడంలోని ఔచిత్యం ఎట్టిదో బోధ పడుట లేదు. కేంద్ర విద్యాశాఖ సలహాదారులు ఏ పరిశోధన ఫలితములను, లెక్కలను ఆధారం చేసుకొని యీ నిర్ణయానికి వచ్చినారో దురూహ్యం. మదరాసు ప్రభుత్వం వారు బడిదినాలను పెంచబోమని స్పష్టంగా ప్రకటించడం ఈ సందర్భంలో గమనార్హం.

ప్రజాస్వామ్య యుగంలో సంఘటనలే ఏ సమస్యా పరిష్కారానికైనా పాదనము. ఈనాడు జిల్లా ఉపాధ్యాయ సంఘం మహాసభ 1200 సభ్యత్వంతో జిల్లాలోని సెకండరీ పాఠశాలోపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

అధ్యక్షులు శ్రీ పి. శ్రీరామమూర్తిగారు తమ కోర్కెలను బాధ్యతలను గురించి దీర్ఘోపన్యాసం చేశారు.

ముఖ్యమంత్రి జవాబు

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సభను ప్రారంభించుతూ విద్యకుగల సంవత్సరం కొంత తక్కువగానే కేటాయింపు జరిగినదన్నారు. ఈ సంవత్సరం 5 కోట్లకు పైగా పెంచామన్నారు. ప్రత్యేక పరిస్థితులలో తగ్గించామన్నారు. మనకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఉన్నది. దానికి ప్రతి సంవత్సరం 10 కోట్లు కేటాయించవలసి వస్తున్నందున తగ్గించవలసి వచ్చినదన్నారు.

శ్రీ రామమూర్తిగారుమద్రాసుతోపోల్చిచెప్పారని, కాని మద్రాసుకున్న నైవేలిని ప్రాజెక్టును కేంద్రం నిర్వహించు తున్నందున, వారికి ఇబ్బంది లేదన్నారు. మన ఆర్థిక పరిస్థితిని మీరు గుర్తించాలని అన్నారు.

మీరు 220 రోజుల పని దినాలు సక్రమమైన విధ్యయం కాదంటున్నారు. అది తయారు చేసినవారుకూడ బాగా చదువుకొన్నవారు గనుక ఆ సంగతి చెప్పినట్లు నడుచుకోవాలన్నారు.

ఏ దేశంలో లేనన్ని సెలవు దినాలు మనకు ఉన్న సంగతి మీకుతెలుసు అందువలన మీరు నడచుకోవాలనీ, కమిటీ రిపోర్టులో ఏదైనా లోపాలుంటే ప్రభుత్వం తప్పక సవరించుచుందని అన్నారు.

ధరల పెరుగుదలను గురించి ఇలా అన్నారు:

"కొన్ని వస్తువుల ధరలు మన కంట్రోలు లేకుండా పెరుగుతున్నమాట నిజమే. వాటి నివారణ కొరకు కేంద్రప్రభుత్వంతో మంత్రులలోను, సంప్రతించి అదుపులో పెట్టటానికి గట్టి చర్యలు తీసుకోగలం.

మున్సిపల్ స్కూళ్లు వారి అధీనంలోనే ఉంచమనేదానికి మీరు చెప్పేకారణాలకు నేను సమ్మతిస్తాను. కాని మీరుఎన్నో సంవత్సరాలుగా పట్టణాలలో ఉంటూ ఇల్లు కట్టుకొని స్థిరపడిపోయారు. మిమ్ములను మార్చితే ఇబ్బంది పడతారనే ఉద్దేశ్యంతోనే జిల్లా పరిషత్‌కు అప్పజెప్పాలనే ఉద్దేశాన్ని ప్రస్తుతానికి మార్చుకోవటం జరిగింది.

మీరు మాపై ఉన్న బాధ్యతలను గుర్తెరిగి బాలబాలికల అభివృద్ధికి కృషి చేయాలి"

తర్వాత మునిసిపల్ మంత్రి శ్రీ అంబాటి వెంకట్రామయ్యగారు మాట్లాడారు.

సభ జయప్రదం కావాలని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ సి. వి. జి. రాజు, కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి, కేంద్ర మంత్రులు శ్రీ డి. సంజీవయ్య డా. కె. యల్. రావు, ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులు డా. ఎ. ఎల్. నారాయణ శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (ఎమ్. ఎల్. సి) గారులు సందేశాలు పంపారు. వాటిని కార్యదర్శి శ్రీ వై. బాపయ్య తొలుత చదివారు. ఆయన ఆయన తండ్రనమర్పణతో ప్రారంభసభ ముగిసినది. (వి. వి.)

అమ్మకానికి వెళ్లుతున్న వేరుశనగ బండ్లు జప్తు

శిస్తు బకాయి వసూళ్లలో జప్తులతోపాటు రెవిన్యూ అధికారులనుసరిస్తున్న దారుణం

కాళహస్తి, ఏప్రిల్ 17

శిస్తు బకాయిలక్రింద చిత్తూరు జిల్లా కాళహస్తి తాలూకాలో జప్తులతోపాటు, విక్రయానికి వెళ్ళుతున్న రైతుల వేరుశనగబండ్లను కూడా అధికారులు జప్తుచేయ నారంభించారు.

చిత్తూరుజిల్లా కాళహస్తి తాలూకాలో శిస్తు వసూళ్ళ సందర్భంలో రెవెన్యూ వుద్యోగులు జప్తులు చేయనారంభించారు. శిస్తు వసూళ్ళలో జప్తులు చేయాల్సిన సందర్భములో అనుసరించాల్సిన జి. ఓ. లను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఒకకాడి ఎద్దులు మాత్రమే వున్న రైతులనుండి ఎద్దులను మినహాయించాలని ప్రభుత్వ జి. ఓ. వున్నప్పటికి-కాళహస్తి తాలూకాలో రెవెన్యూ వుద్యోగులు ఏ మాత్రం జి. ఓ. ను అమలు పర్చడం లేదు. అంతేగాక వితన్తనవల్లు, తదితర ముఖ్యవస్తువులను రైతులనుండి జప్తు చేయకూడదు. కాని రెవెన్యూ వుద్యోగులు ఇది ఏమాత్రంగా గణనలోనికి తీసుకోకుండా కేవలం వసూళ్లు మాత్రమే దృష్టిలో పెట్టుకొని ప్రవర్తిస్తున్నారు.

ఎన్నడైనా రైతులు ప్రభుత్వం కలుగచేసిన నిబంధనలను అనుసరించి రెవిన్యూ వుద్యోగుల దౌర్జన్యాలకు అసమ్మతి తెలిపినప్పుడు పోలీసుల సహాయంతో జరుపుకొని పోతున్నారు.

కాళహస్తి తాలూకాలో వాణిజ్యపంట బస వేరుశనగను యెక్కువగా వేస్తారు. ఈ పంట ఏప్రిల్ నెలాఖరు నుండి జూన్ నెలాఖరు కల్లా పూర్తిగా రైతులచేతి కందుతుంది. రైతువేరుశనగను ఎలాగూ స్వంతఆహారానికివినియోగించుకోడు, మార్కెటులో అమ్మి అప్పోసప్పో చెల్లించుతారు. కాని ఈమధ్యకాలంలో రెవెన్యూ వుద్యోగులు జమాబందికి తయారవాలి కాబట్టి. దిశంబరుమాసం నుండే శిస్తువసూళ్ళు యీ తాలూకాలో ముమ్మరంగా సాగించారు.

తినే తిండిగింజలు అమ్మి బాకీ తీరినంత వరకు ఈ తాలూకా రైతాంగం ప్రభుత్వానికి చెల్లించింది. నేటి పరిస్థితి ఏమంటే - యిప్పుడప్పుడే రైతుచేతికి వేరుశనగ వస్తూంది. అయితే రైతు తాను పండించిన వేరుశనగ మార్కెట్టుకు పోకుండానే బాకీవున్న శిస్తుదస్తు ఎలా కట్టగల్గుతాడు. ఒకటి రెండు రోజులుగా రెవిన్యూ వుద్యోగులు జీపులు వేసుకొని తిరుగుతూ రోడ్లవెంబడివెళ్ళే ప్రతి వేరుశనగ బండిని ఆపడం జప్తుచేయకుండానే ఆయా గ్రామమునసబులు స్వాధీనంచేసి పోతున్నారు.

కాళహస్తి మార్కెట్టుకు వెళ్ళే ప్రతి వేరుశనగబండిని ఆయా గ్రామ మునస

భారతదేశంలోని అమెరికా కంపెనీల లాభాలు

స్వదేశీ ఇతర విదేశీ కంపెనీల వాటికన్న ఎక్కువగా వున్న పరిస్థితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

అమెరికా పెట్టుబడిదారుల ప్రయోజనాలపట్ల ప్రభుత్వం పక్షపాతం భారతదేశంలో వ్యక్తమవుతున్నదని.

భారత ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తన బడ్జెట్ ఉపన్యాసంలో విదేశీ పెట్టుబడిని ఆకర్షించడానికి తగిన చర్యలు తీసుకోవలసే విధానాన్ని ప్రతిపాదించారు. ఆ విధానానికి అనుగుణంగానే ఈ అమెరికా పెట్టుబడిదారులు ఆ హస్తినంద బ్రదరని అనుకోవలసి వస్తున్నది. ఇదే నిజమైతే, భారతదేశంలోని విదేశీ కంపెనీల ఆర్థిక వ్యవహారాలపై రిజర్వుబ్యాంకు పరిశీలనలో వెల్లడైన విశేషాలు ఆసక్తిదాయకమనేది స్పష్టం. భారతీయ కంపెనీలకన్న విదేశీయుల కంట్రోలులోవున్న రూపాయ పెట్టుబడికంపెనీలే ఎక్కువ లాభాలు ఆర్జించుకున్నాయని. వాటి పరిస్థితులే బాగున్నవనీ ఈ పరిశీలనలో తేలింది.

ఇంతేకాదు. విదేశీ కంపెనీలలో అమెరికా కంపెనీలే అన్నిటికన్నా ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నాయని కూడా తేలింది; పన్నులన్నీ మినహాయించగా. ఇవి 29 శాతం లాభం, పన్నులు మినహాయించకపూర్వం 31.6 శాతం లాభాలు సంపాదించాయి.

1961లో విదేశీయుల ఆధీనంలోని రూపాయ పెట్టుబడి కంపెనీలకు సరకు అమ్మకంపై 11.1 శాతం లాభం. విదేశీ కంపెనీల భారతీయశాఖలకు 5.8 శాతం లాభం, భారతదేశ కంపెనీలకు 9.2 శాతం లాభం వచ్చింది. పెట్టుబడిపై వచ్చిన లాభం ఈ కంపెనీలకు వరుసగా. 13.3 శాతం; 7.2 శాతం; 9.4 శాతం స్వదేశ కంపెనీలకన్నా విదేశ కంపెనీలే ఎక్కువ రీతిలన్నను వంటిపెట్టాయి. ఈ కంపెనీలు ఆర్జించిన నికర విషయంలోకూడ ఇదే తేడా కనిపిస్తుంది. విదేశీయుల ఆధీనంలోని "రూపాయ పెట్టుబడి కంపెనీలు సమకూర్చుకొన్న రిజర్వునిధి 12 శాతం కాగా, విదేశ కంపెనీల భారతీయ శాఖలు 8.8 శాతం, స్వదేశ కంపెనీలు 9.2 శాతం నిధి సమకూర్చుకొన్నాయి.

ఇంకొక విశేషమేమంటే, సరకులు ఉత్పత్తి చేసే కంపెనీలకన్నా వ్యాపార కంపెనీలు ఎక్కువ లాభాలు ఆర్జించాయి. వాణిజ్యంచేసే కంపెనీలు 19 శాతం లాభం ఆర్జించగా. సరకులు ఉత్పత్తిచేసే కంపెనీలు 13.4 శాతం లాభం సంపాదించాయి.

కొత్త బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి విదేశ కంపెనీలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేయకపుంటే, ఈ దేశంలో విదేశ కంపెనీలు విపరీతమైనలాభాలు సంపాదించేవనీ, వాస్తవంలో స్వదేశీ కంపెనీలకన్నా ఎక్కువ లాభాలు సంపాదిస్తున్నవనీ తేటతెల్లమవుతోంది.

ఆజంజాహి మిల్సు వర్కర్స్ యూనియన్ కొత్త కార్యవర్గం

వరంగల్, ఏప్రిల్ 18

ఈనెల 12 వ తారీఖున జరిగిన స్థానిక ఆజంజాహిమిల్స్ వర్కర్స్ యూనియన్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో అధ్యక్షులు శ్రీ వి. భీమ్. నాగభూషణరావు (శాసన సభ్యులు) 21 మందితో తమ నూతన కార్యవర్గాన్ని యేర్పాటుచేస్తూ ప్రకటించారు.

చీఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీ తేజేందర్రావు. మరో ఉపాధ్యక్షులుగా శ్రీ యస్. రాజనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎలుగు సాయులు, సహాయ కార్యదర్శిగా శ్రీ కె. రాజేశ్వర్రావు. కోశాధికారిగా శ్రీ యస్. రాజవర్సు. ఆర్గనైజర్లుగా కె. వి. మల్లయ్య, రాజేందర్, జి. ఆగయ్యగారలూ, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు యం. వీరయ్య, లక్ష్మీపతి, వి. లక్ష్మీపతి, యెలుగు అయిలయ్య, యస్. దేవాలు, కేదారి, దిడ్డి రంగయ్య, పోతన కట్టయ్య, కూతాటి ఎల్లయ్య, సులేమాన్, అహ్మద్ హుసేన్, కుమారస్వామి నియుక్తులైనారు.

నెల్లూరు జిల్లా జైలు ప్రారంభం

రాష్ట్ర ముఖ్యమంత్రిచే

నెల్లూరు, ఏప్రిల్ 19

నెల్లూరులో నూతనంగా నిర్మించిన జిల్లా జైలును రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఉదయం ప్రారంభోత్సవం చేశారు. మంత్రి పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిప్రసంగిస్తూ ఆంధ్రలో ఇదివరకటి జిల్లా జైలు అనీ, దీనిలో ఖైదీలను మానవతా దృష్టితో చూడకపోవడం జరుగుతుందనీ, ఈ జైలులో బందువందల మంది ఖైదీలను వసతి కల్పించ జరుగుతుందనీ అన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ ఆంధ్రలో దాదాపు 5 వేల మంది ఖైదీలు ఉన్నప్పటికీ నేరమే వృత్తిగాగల వారి సంఖ్య రెండు వందలను మించి లేదన్నారు. ఖైదీలందరినీ మానవతా దృష్టితో చూడకపోవడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం నెల్లూరుజైలులో 50 మందికి పైగా అవసరపు ఖామిత్రి వ్యతిరేక సత్యాగ్రహంలో పాల్గొన్న రాజకీయ ఖైదీలు ఉన్నారు.

ఈ సందర్భంలో జైలులోని ఖైదీలు సాంస్కృతిక ప్రదర్శనలుకూడా జరిపారు.

ముఖ్యమంత్రి పదితరులు జైలు పరిసరాలను ఆరోగ్యకర సంపర్కంలో సత్యాగ్రహ ఖైదీల తరఫున శ్రీ తోన్నా కోటయ్య ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించారు. జైలు అధికారులు తమకు చెప్పుచు, మూడు మెట్లకన్న అధికం పట్టరులను హాగా యిచ్చారు లేదని, జైలు గదులలో మరీమరీ ఖైదీలను నిర్బంధించారని వారు ఈ మెమోరాండంలో పేర్కొన్నారు.

నెల్లూరులో ముఖ్యమంత్రికి నల్లజెండాలు ఎదురు

200 మందికి పైగా ప్రదర్శన

నెల్లూరు, ఏప్రిల్ 19

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడుదయం ఇక్కడికి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో రాగానే రెండువందల మందికి పైగా నల్లజెండాలతో స్టేషన్‌వద్దకు వచ్చి నిరసన ప్రదర్శనలు జరిపారు.

అదనపు భూమిపన్నుకు వ్యతిరేకంగానూ, పేలాని ప్రజలను అరెస్టు చేయడంపట్ల నిరసనగానూ ప్రదర్శకులు నినాదాలు యిచ్చారు.

ఇటీవల సత్యాగ్రహం సందర్భంలో పాల్గొన్నవారిపై తప్పుడు కేసులను బనాయించినందున నిరసనగా నినాదాలుప్రతిధ్వనించాయి.

అలాగే ప్రజలకు సంబంధించిన ఎలాంటి ప్రధాన సమస్యనూ ఈ ప్రభుత్వం పరిష్కరించలేక పోవడాన్ని కూడా బహిర్గతపరుస్తూ ఒక నినాదం యిచ్చారు.

ప్రదర్శకులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి రెండు చేతులూ జోడించి నమస్కరించి కారులో ఎక్కివెళ్ళిపోయారు.

ఆ తరువాత ప్రదర్శకులు శ్రీ బస్వారెడ్డి శంకరయ్య, శ్రీ యస్. శంకరయ్యగార్ల నాయకత్వాన ముఖ్యవీధుల్లో నినాదాలతో పూరేగింపు జరిపారు.

రైల్వే స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున పోలీసు కాపలా వుంచారు.

ప్రదర్శనలు. పూరేగింపుకూడా జయప్రదంగా జరిగాయి. (వి. వి.)

కలకత్తాలో రక్షణ చట్టంక్రింద అరెస్టులు

కలకత్తా, ఏప్రిల్ 19

పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఐదుగురు శాసనసభ్యులతో సహా ఎనిమిది మందిని నేటి ఉదయం ఇక్కడ భారత రక్షణ చట్టం క్రింద అరెస్టుచేశారు. వీరిలో పశ్చిమ బెంగాల్ ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు సునీల్‌దాస్, బిద్యుత్‌బోస్‌లుకూడా వున్నారు.

అరెస్టయిన శాసన సభ్యులలో పార్శ్వనాథ్‌పుకు చెందిన హేమంత కుమార్ బోస్. ('పాకిస్తాన్ మైనారిటీలను రక్షించండి' అనే కమిటీ ప్రధాన కార్యదర్శి) అపూర్వచక్రవర్తి, అపూర్వలాల్ మజుందార్, పి. యస్. పి. కి చెందిన కృష్ణకాంత మైత్రా; ఈ మధ్యనే కాంగ్రెస్ శాసనసభ పక్షం నుండి పన్నెండు చేయబడిన పి. ఆర్. శాహర్‌లు వున్నారు. పాకిస్తాన్ మైనారిటీలను రక్షించండి అనే కమిటీ కోశాధికారినికూడ అరెస్టుచేశారు.

విమాన ప్రమాదంలో 17 మంది మరణం

కోహిమా, ఏప్రిల్ 19

రెండు అమెరికా సైనిక రవాణా విమానాలు గతరాత్రి యిక్కడ ఆకాశంలో ఢీకొన్న ఫలితంగా 17 మంది సైనికులు చనిపోయారు.

ఈ విమానాల్లో ప్రయాణం చేస్తున్నవారిలో ఇద్దరు మాత్రమే బ్రతికి బయటపడినట్లు ఒక అధికారి తెలియ జేశారు. ఒక సార్జంటు పేరాచూట్‌ద్వారా విమానం నుండి దూకినట్లు భావిస్తున్నారు.

ఈ విమానాలు కొలంబస్‌నుండి వారాతం క్షణపొండి రిజర్వు పారాట్రూప్ దళాలను తీసుకువెళుతున్నాయి. ఈ రెండు విమానాలు కాలిపోయి ఒక వంట పొలంలో కూలిపోయి కాలిపోయినాయి. వీటి బాగాలు అరమైలు మేరకు పరచుకున్నాయి. విమానంలో మరణించినవారి మృతదేహాలు ఆ ప్రాంతంలో చెల్లాచెదురై పడిపోయాయి.

బీహార్‌లో బొగ్గుశుద్ధి కర్మాగారం

మే 10 న రాష్ట్ర ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

పాట్నా, ఏప్రిల్ 19

సోవియట్ రష్యా సహకారంతో జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ హజారీబాగ్ జిల్లాలో ఎనిమిదోట్ల రూపాయల వ్యయంతో నిర్మించదలచిన కతారా బొగ్గుశుద్ధి కర్మాగారానికి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. యస్. సాహే మే 10 న శంకుస్థాపన చేస్తారని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

భారతదేశంలో గల బొగ్గు శుద్ధి కర్మాగారాలలో ఇదొకటవు. ఈ కర్మాగారం సాలీనా 30 లక్షల టన్నుల బొగ్గును శుద్ధి చేస్తుంది. మూడవ ప్రణాళిక కాలంలోగా దీని నిర్మాణం పూర్తి కాగలదని నమ్మకం.

డోర్జి అంత్యక్రియలు

గాంగ్‌టక్, ఏప్రిల్ 19

ఇటీవల దారుణ హత్యకు గురి అయిన భూటాన్ ప్రధాని జిగ్మెదోర్జి భౌతిక కాయానికి నేడు అంత్యక్రియలు జరిగాయి.

భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూల తరఫున, పశ్చిమబెంగాల్ గవర్నరు శ్రీమతి పద్మజానాయుడు తరఫున, వారి భార్యలు కాయిస్త్ర పాలయాలను శ్రీమతి లక్ష్మీమేనన్ వేశారు.

ప్రధాని నెహ్రూతో శ్రీ సాదిక్ సంభాషణలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. యమ్. సాదిక్ తమకే సాయంత్రం ప్రధాని నెహ్రూతో గంటన్నర సేపు సంభాషణలు జరిపారు. సంభాషణలు పూర్తికాలేదు. రేపుకూడా కొనసాగుతాయి

నేటి సంభాషణల తరువాత శ్రీ సాదిక్ పత్రికలవారితో మాట్లాడుతూ, "కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ జరపడానికి గాని, లేదా అందుకు ప్రత్యామ్నాయమైన మరొక పద్ధతిగాని, ప్రభుత్వం ఒప్పుకునే సమస్యే లేదని అన్నారు. దేశం స్వీకరించిన స్థానానికి ప్రత్యామ్నాయం ఏదీ లేదని కూడా అన్నారు.

శ్రీయుతులు లాల్‌బహదూర్‌శాస్త్రి, గుల్జారీలాల్ నందాలతోకూడా శ్రీ సాదిక్ విడివిడిగా సంభాషణలు జరిపారు.

కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ నినాదం మిన్నుముట్టినవారు ఎక్కువమందిలేరనీ, వీరికైనా షేక్ అబ్దుల్లా విడుదల అయిన తరువాతనే కొంత నోరు వచ్చిందనీ శ్రీ సాదిక్ వీరికి వివరించినట్లు తెలుస్తుంది. కాశ్మీరులోని పరిస్థితిని ఎదుర్కోగలననే ఆత్మవిశ్వాసం తనకు పూర్తిగా ఉన్నదని కూడా ఆయన ఈ ముగ్గురికీ తెలియ జేశారని తెలుస్తుంది.

షేక్ అబ్దుల్లాకు జరుగుతున్న సన్మానాలను జనవాక్య సేకరణ కోరుతున్న వారి బలానికి సూచికగా తను పరిగణించడం లేదని శ్రీ సాదిక్ నేను పత్రికా విలేకరులతో అన్నారు.

షేక్ అబ్దుల్లాకు శ్రీనగర్‌లో జరిగిన ఘన స్వాగతాన్ని విలేకరులు ఆయన దృష్టికి తేగా, ఆ స్వాగతంలో పాల్గొన్న వారికన్నా ఇంకా ఎక్కువమంది ప్రజలే కాశ్మీర్ లోయలో ఉన్నారనీ, కాశ్మీర్ లోయ అంటే శ్రీనగర్ మాత్రమే కాదనీ ఆయన అన్నారు. పైగా షేక్ అబ్దుల్లా రాక సందర్భంలో వీధుల్లోకి వచ్చిన వారందరూ జనవాక్యసేకరణను కోరుతున్నవారే అని అనుకోరాదన్నారు.

భారతదేశంలో కాశ్మీర్ విలీనీకరణకు ఇక తిరుగులేదనీ, ఈ విషయమై కాశ్మీర్ జనవాక్యసేకరణ ఇచ్చిరకే జరిగిపోయిందనీ ఆయన పునరుద్ఘాటించారు.

ఆళ్ళగడ్డ తాలూకాలో విచక్షణారహిత జప్తులు

పాత తారీఖులతో డిమాండ్ నోటీసులను జారీచేస్తూరెవెన్యూ అధికారులఅఘాయిత్యం

ఆళ్ళగడ్డ ఏప్రిల్ 19

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ తాలూకా యర్రగుంట్లలో గత మూడురోజులుగా కొన్నిచోటులు రెవెన్యూ అధికారులు సామూహిక జప్తులు సాగిస్తున్నారు. వీరు పాత తారీఖులు వేసిన డిమాండ్ నోటీసులను అప్పటికప్పుడు యిస్తూ ఈ జప్తులు కొనసాగిస్తున్నారు. తిండికోసం ఉంచుకొన్న కొద్దిపాటి బియ్యంలో సహా, దూడలను వదలిపేసి బర్రెలను సైతం జప్తులు చేస్తున్నారు. గ్రామకరణం ఆరోగ్యకారణాలపై తన పదవికి రాజీనామా యివ్వగా డిప్యూటీ కలెక్టరు అతనిని వెన్నాడి భారత రక్షణచట్టం క్రింద అరెస్టు చేయించ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

విజయవాడ చౌకడిపోలలో బియ్యం కొరత

విజయవాడ, ఏప్రిల్ 19

విజయవాడ పట్టణ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం శ్రీ చింతల అప్పారావుగారి అధ్యక్షతను ఏప్రిల్ 14 న జరిగింది. ప్రభుత్వంవారు ఏర్పరచిన చౌకడిపోలలో బియ్యము లభించుటలేదనీ, అందువల్ల డిపోలలోబియ్యం తగినన్నివుంచి, వాటిసంఖ్యను యింకా హెచ్చించి కార్మికవేటలు, మధ్యతరగతులవేటలలో నెలకొల్పవలెనని కోరారు.

కొత్తపేట శ్రీనివాసమహల్‌వద్దవున్న మేకల కబేళాను తీసివేసి ఆ స్థలంలో మంచినీళ్ళ రిజర్వాయరు నిర్మించాలని కోరారు.

లావోస్ పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

అమెరికా విదేశాంగశాఖ నేడొక ప్రకటన చేసింది. అక్కడిపరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామనీ, అక్కడి అమెరికా రాయబార కార్యాలయంలో ఎప్పటి కప్పుడు సంబంధాలు పెట్టుకొని ఉన్నామనీ, ఆయన తెలిపారు. 1962 లో జరిగిన జెనీవా ఒప్పందాలనూ, లావోస్ జాతీయ యూనియన్ ప్రభుత్వాన్నీ అమెరికా ప్రభుత్వం పూర్తిగా బలపరచింది. ఇప్పుడూ బలపడుతున్నామని అమెరికా విదేశాంగశాఖ తన ప్రకటనలో తెలిసింది.

"పరిస్థితిని తిరిగి మామూలుస్థితికి తీసుకురావడానికి తొలిదశగా, అరెస్టు చేసిన తటస్థవాదులను వెంటనే విడుదల చేయవలసిందని కోరుతున్నాము"ని కూడా ఈ ప్రకటనలో తెలిపారు.

ఆ సమయంలో సైగాన్‌లోవున్న అమెరికా రాయబారి ఫ్రెడరిక్ యుంగర్ హుటాహుటి వియంతియానె వెళ్లారు.

నేటి తెరుగుబాటు జరగడానికి ముందు లావోస్‌లో ఉన్నది మిశ్రమ ప్రభుత్వం. సౌవన్నఫౌమా నాయకత్వాన ఉన్న తటస్థ పక్షమూ, సౌఫనోవాంగ్ నాయకత్వాన ఉన్న పాథెట్‌లావో పక్షమూ, పశ్చిమ రాజ్యాల పక్షపాతి అయిన ఫామినోసవాన్ నాయకత్వాన ఉన్న మితవాదపక్షమూ-ఈ మూడూ ఇందులో కలిసి ఉన్నాయి. సౌఫనోవాంగ్, ఫామి నోసవాన్‌లు ఇద్దరూ ఉపప్రధానులు.

ముగ్గురు నాయకులమధ్య మొన్న జరిగిన సంప్రతింపులు, లావోస్ రాజకుటుంబం నివసించే లువాంగ్ ప్రబాంగ్ నగరాన్ని తటస్థ ప్రాంతంగా పరిగణించాలని సౌఫనోవాంగ్ చేసిన ప్రతిపాదనను ఫామి నోసవాన్ మొండిగా నిరాకరించడంతో భగ్నమయ్యాయి.

ఆ వెనువెంటనే ఇప్పటి మితవాద పైనిక తిరుగుబాటు జరిగింది.

సౌఫనోవాంగ్ ప్రకటన

పారిస్, ఏప్రిల్ 19

లావోస్‌లోని మూడు రాజకీయ పక్షాలు కలిసి ఏర్పాటు చేసిన 'జాతీయ ఐక్యతా ప్రభుత్వం' ఇప్పటికీ ఉంది. ఏలాంటి బలప్రయోగంతోను దానిని పడదోయడం అసంభవం." అని పాథెట్‌లావో నాయకుడు సౌఫనోవాంగ్ ఇచ్చితంగా తెలిపారని ఉత్తర వియత్నామ్ వార్తాసంస్థ ప్రకటించింది.

వియంతియానెలో నేడు జరిగిన తిరుగుబాటు అమెరికా పన్నాగాల ఫలితమే అని ఆయన ఖండించారు.

దీనిలో పరిస్థితి మరింత విషమించిందని ఆయన తెలిపారు.

"లావోస్‌లో యుద్ధం తెచ్చిపెట్టాలనీ, లావోస్ ప్రజలు ఒకరి నొకరు చంపుకునేలా చేసి ఈ దేశాన్ని ఒక కొత్త వలసగా చేసుకోవాలనీ, అమెరికా సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారు. అంతేకాదు దీనిని తమ సైనిక స్థావరంగా కూడా చేసుకోజూస్తున్నారు" అని ఆయన అన్నారు.

లావోస్‌లో యుద్ధం తిరిగి ప్రజ్వరిల్లకుండా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా, 1962 జెనీవా సమావేశ సహాధ్యక్షులయిన సోవియట్, బ్రిటిష్ ప్రభుత్వాలకూ, జెనీవా ఒడంబడికపై సంతకాలు చేసిన దేశాలకూ, యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘానికీ ఆయన విజ్ఞప్తిచేశారు.

"విప్లవ సమితి"లో 78 మంది సభ్యులున్నారని వియంతియానె రేడియో తెలిపింది. సౌవన్నఫౌమా తన అధికారాన్ని ఈ సంస్థకు అప్పగించారని ఈ రేడియో ప్రచారం.

ఆయన ఈ దిగువ ప్రకటన చేసినట్లుకూడా వియంతియానె రేడియో తెలిపింది.

"ఇటీవల ప్రభుత్వాధికారి కర్నల్‌తో నేడు ఉదయం జరిగిన సంభాషణల అనంతరం ఈ విషయం బయట పడినది ఈ వర్గాలు తెలియచేస్తున్నాయి.

లావోస్ తటస్థవాదులు కొందరు, సౌవనూ బలపరిచినట్లుగా తమకు బలం చేకూర్చే చర్యలు.

విశాఖ ఎరువుల ఫ్యాక్టరీకి విదేశ ద్రవ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

రెండు అమెరికా కంపెనీలతో ముడాడులోని ఫ్యారీ కంపెనీ కుదుర్చుకొన్న ఒప్పందం పరిశీలనగా విశాఖపట్నంలో నిర్మించవ తలపెట్టిన ఎరువుల ఫ్యాక్టరీకి కావలసిన విదేశ ద్రవ్యం అవసరాలు సమకూరాయి. ఈ ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి 32 కోట్ల 60 లక్షలు అవుతుంది.

నెల్లిమర్ల జూట్ మిల్లులో కొట్లాట : 21 మందికి గాయాలు

విజయనగరం, ఏప్రిల్ 20

విజయనగరం దగ్గరలోవున్న నెల్లిమర్ల జూట్ మిల్లులో ఈనెల 14 వ తేదీ రాత్రి 8 గంటలకు మెయిన్ గేటువద్దవున్న గుర్ఖాలనికి, సి. షిప్పులువెళ్ళవలసిన కార్మికులకుతగాదావచ్చి తీవ్రవాదం దాల్చింది. మిల్లు ఏజంటు శ్రీ ఆర్. యస్. మూర్తార్కు, సెక్యూరిటీ ఆఫీసరు శ్రీ ఆర్. సూర్యనారాయణ (మాజీ ఎ. యస్. పి.) వగైరా సుమారు 18 మంది మేనేజిమెంటు వారికి, ముగ్గురు కార్మికులకు దెబ్బలు తగిలినవి. ఇందులో సెక్యూరిటీ ఆఫీసరుకు, మెయిన్‌గేటు వాచ్‌మెన్‌కు బలమైన దెబ్బలు తగిలినవి. ఆదేరాత్రికి విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చినారు.

ఈ కొట్లాట సందర్భంలో ఆఫీసు ఫైళ్ళు, రికార్డులు, రేడియోలు, వాచీలు, ప్రైవుమిషన్లు పాడుచేశారని, టెలిగ్రాం తీగలు త్రెంచివేశారని, ఆ రాత్రి తెల్లవారేవరకువరకు యింటిలో వారు వుండడం సాధ్యంకాలేదని యజమానుల ప్రతినిధి ఏజెంటు తెలియచేశారు.

కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాథరావు గారు విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సి. షిప్పు కార్మికులుఅనేకగ్రామాలనుండిరోజూ సాయంకాలానికి వచ్చి భోజనం మూటలు మిల్లులో భద్రపర్చుకోవడం సంప్రదాయంగా వుండేదనీ, అదే విధంగా 14 వ తేదీన కూడా 10½ గంటలకు డ్యూటీకి వెళ్ళవలసిన కార్మికులు, సాయంకాలంవచ్చి భోజనకు ప్రవేశించినారనీ, మెయిన్ గేటులోవున్న వాచ్‌మెన్ అడ్డగించినందువలన యీ తగాయిదా ప్రారంభమయినదనీ తెలిపారు.

వేతనబోర్డు నిర్ణయాలు అమలు జరగలేదనీ, నలుగురు వాచ్‌మెన్‌లను పనినుండి తొలగించారనీ, కలకత్తానుండి తీసుకువచ్చిన వాచ్‌మెన్‌లను పంపివేయాలని తదితర కోర్కెలకొరకు శ్రీ బి. యస్. మల్లికార్జునరావుగారి నాయకత్వాన్నపన్ను గుమస్తాలు వాచ్‌మెన్‌లసంఘంవారు ఈనెల 1నుండి సమ్మెచేస్తున్నారు. సమ్మెను విఫలంచేయటకు కలకత్తానుండి గుమస్తాలనీ,వాచ్‌మెన్‌లను తీసుకువచ్చి పనిచేయిస్తూ యున్నారు.

తగాదా జరిగిన రాత్రి విజయనగరంనుండి సుమారు 150 మంది రిజర్వు పోలీసువారు నెల్లిమర్లలో వుంటున్నారు. అదివైపుటు పోలీసు సూపరింటెండెంటు శ్రీ శరణ్యాన్‌గారు, విజయనగరం పోలీసు సర్కిల్, నెల్లిమర్ల సబిన్‌స్పెక్టరు శ్రీ హనుమంతరావు గారు దర్యాప్తు చేస్తున్నారు.

(వి. వి.)

వచ్చిందని ఆయన భార్య నేటిరాత్రి పారిస్‌లో తెలియచేశారు.

వియంతియానేలో జరిగిన తిరుగుబాటును అమెరికా ఖండించినదని. నిర్బంధంలోకి తీసుకోబడిన తటస్థులను వెంటనే విడుదల చేయవలసిందిగా అమెరికా కోరుతుందనీ, ఇప్పటికీ సౌవన్నఫౌమా నాయకత్వాన ఉన్న మిశ్రమ మంత్రివర్గాన్నే అది బలపరస్తూందని విప్లవసమితి ప్రభుత్వానికి లావోస్‌లోని అమెరికా రాయబారి రిమోనాన్దా అండర్ తెలియచేశారు.

లావోస్ తటస్థ ప్రధాని సౌవన్నాఫౌమావిడుదల

లండన్, ఏప్రిల్ 20

నిర్బంధంలో ఉంచబడ్డ తటస్థ ప్రధాని సౌవన్నాఫౌమాను వియంతియానెలో నిన్న తిరుగుబాటు జరిగిన మితవాద పక్షానికి సైనికులు విడుదల చేసినట్లు సైగాన్‌లోని దౌత్యవర్గాలు నేడు తెలియజేశాయి.

ఈ వార్తను సింగపూర్‌లోని దౌత్యవర్గాలు ధృవీకరించాయి. అయితే ఆయన తిరిగి తన అధికార బాధ్యతలను స్వీకరించారో లేదో ఇంకా స్పష్టం కాలేదు.

వియంతియానేలో పరిస్థితి గందరగోళంగా ఉందని సింగపూర్ వర్గాలు తెలియచేశాయి.

తిరుగుబాటు విఫలమయిందని తాను వార్తలు విన్నట్టు అమెరికా విదేశాంగ ప్రతినిధి రిచర్డు పిలిప్సే నేడు వాషింగ్టన్‌లో అన్నారు. "ఇప్పుడుమేం ఎటువంటి బాధ్యతనూ వేయలేం" అనికూడ ఆయన అన్నారు.

వియంతియానేలో మామూలు పరిస్థితి నెలకొన్నట్లు తమకు వార్తలు అందాయని వీరు తెలిపారు.

తిరుగుబాటు చేసినందున క్షమించవలసిందిగా మితవాదపక్షనాయకులు జనరల్ ఫామినోసవాను, తిరుగుబాటు జరిగిన నాయకులు అన్నం చినట్టువచ్చిన వార్తలు విశ్వసనీయమైనవని కాస్త అని సైగాన్ వర్గాలు తెలుపుతున్నాయి.

తిరుగుబాటును జనరల్ కాంగ్రెస్ బలపరచిన్నట్టు, అదే విధంగా తిరుగుబాటు ప్రభుత్వ ప్రకటనలను వియంతియానే రేడియో నేడు కూడా ప్రసారం చేస్తూంది. అయితే సౌవన్నఫౌమాను తిరిగి అధికారం వప్పచెప్పేట్టుగా మాత్రం ఎటువంటి ప్రకటనను చేయలేదు. పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని ఆ రేడియో తెలిపింది.

ప్రస్తుతం సైగాన్‌లో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ సైగాన్ పరిస్థితిపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు. వియంతియానేలో సంభాషణలు జరిగేందుకు ఆయన వచ్చారు. మూడోరోజు సైగాన్‌లో గడిపిన తర్వాత ఆయన నేడు వాషింగ్టన్ బయలుదేరి వెళ్ళారు.

పోటీ పార్టీ స్థాపన యత్నాలపై ఖండన

తణుకు, ఏప్రిల్ 19

"పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ నే పేరుతో తీపువరంలో ఈనెల 21 వ తేదీన ఒక సమావేశం జరుగుతుంది. ఆ సమావేశానికి అందరిని హాజరు కమ్మనమని శ్రీ నెక్కిలపూడి రామారావుగారి పేరుతో జనశక్తి పత్రికలో ఒక ప్రకటన వచ్చినది. దానితోపాటు జిల్లాలో కొందరికి ఈ సమావేశంలో పాల్గొనవలసినదిగా ఉత్తరాలుకూడా వ్రాశారని తెలుస్తూంది.

ఈసమావేశాన్ని జిల్లాకార్యదర్శి బాధ్యతనుండి తొలగించబడిన శ్రీ రామారావుగారు పిలుస్తున్నారు. ఇది పార్టీ విచ్ఛిన్నకరకార్యకలాపాలను కొనసాగించడానికి, పార్టీని చీల్చడానికి ఉద్దేశించబడిన సమావేశం. గనుక పార్టీసభ్యులు పాలుపంచుకోవలసిందిగా ఆ సమావేశంతో యే విధమైన సంబంధమూ పెట్టుకోరాదని పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి పర్గల విజ్ఞప్తి చేస్తున్నది.

అనకాపల్లి తాలూకా కమ్యూనిస్టుసమితి తీర్మానం

అనకాపల్లి, ఏప్రిల్ 18

విశాఖజిల్లా అనకాపల్లి తాలూకా కమ్యూనిస్టుసమితి ఇటీవల అనకాపల్లిలో సమావేశమయి కమ్యూనిస్టుపార్టీ విచ్ఛిన్నకుల చర్యలను నిరసిస్తూ ఈక్రింది తీర్మానాన్ని ఏకగ్రీవముగా ఆమోదించింది.

"ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎన్నికలలో ముగా ప్రాతినిధికమీద అభ్యర్థిని నిర్ణయించమని సలహా యివ్వడము, తాము నిర్ణయించిన అభ్యర్థిని అంగీకరించితే సరేసరి, లేనిచో పార్టీ నిర్ణయాన్ని అమలు జరపమని బాహాటంగా తెలియ జేయడము, కమ్యూనిస్టు విచ్ఛిన్నకులకు పార్టీపట్టువున్న అలజ్యాన్ని తెలియజేయడమవుతుంది."ఆయన (ఎల్లారెడ్డి) నిలబడితే మేము వ్యతిరేకించి దలచ లేదనీ గెలిచేందుకు అవసరమయిన మేరకు ఓట్లు యిస్తామని చెప్పి, యిచ్చిన మాటను వారు తప్పారు. 'శ్రీ హనుమంతరావును మొదట పార్టీ అభ్యర్థిగా గెలవడానికే కృషి చేయాలని మేము నిర్ణయించుకున్నాము. ఆ విషయాన్ని ఉపసంహరణ గడువు పుండుగానే, అనగా 16వ తేదీఉదయాననే శ్రీఎల్లారెడ్డి గారికి తెలియజేశాం. అయినా, శ్రీఎల్లారెడ్డిగారు ఉపసంహరించుకోలేదు. మూకుమ్మడితేకంగా మితవాద ముఠాతరఫున అభ్యర్థిగా తానే వుండటానికి నిశ్చయించుకున్నారు.' అని ప్రకటించిన చర్య, పార్టీ శిక్షణను ఉల్లంఘించడమే కాక పార్టీ ఆంతరంగిక విషయాలను రచ్చకెక్కించడమే అయింది. ఆ విధంగా పార్టీ ప్రతిష్ఠను గంగపాలు చేసిన శ్రీ సుందరయ్య వర్గీయుల చర్యను యీ సభవారు నిరసించుచున్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులయిన శ్రీ డాంగేపై సామ్రాజ్యవాదులు సృష్టించిన పత్రాలు పోర్జరీ అని, డాంగే ఆ విధంగా వ్రాసి ఉండలేదని కేంద్ర కార్యదర్శివర్గం ప్రకటించి యున్నది. అందుకు విరుద్ధమయిన సమాచారం తనదగ్గర ఉందని శ్రీ బసవపున్నయ్య స్టేట్సుమెంటు యిచ్చారు. నిజానిజాలు ఎలావున్నా, అటువంటి సమాచారం తనవద్దవుంటే, పార్టీకి యిచ్

ఆంధ్రలో పలుచోట్ల యస్.జి.వో.ల ప్రదర్శన

ఏలూరు, ఏప్రిల్ 20

ఏలూరు చరిత్రలో కనీ వినీ యెరుగనంతటి ఆశ్చర్యకరంగా రెండువేల మంది రక రకాల ప్రభుత్వోద్యోగులు తమ కోర్కెలను తెలుపుకొంటూ మొన్న పుర వీధుల్లో గొప్ప ప్రదర్శన జరిపారు.

రాష్ట్ర ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మనసారించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈప్రదర్శన జేశారు. ప్రదర్శన పట్టణ ప్రజలను ఆశ్చర్యానికి తుల్చి వేసింది. సాయంత్రం 5-30 గంటలకు ఎస్. జి. వో. హోంగుంటి వివిధ శాఖలకు చెందిన ఉపాధ్యాయులు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు గొప్ప పూరేగింపుగా పట్టణమంతా వీధుల్లో సాగిపోయారు. ఊరేగింపులో ముందు దాగిన శ్రీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నడచారు.

రెండు వేలకు పైబడిన ప్రభుత్వోద్యోగులు, స్థానికసంస్థల ఉద్యోగులు, ఉపాధ్యాయులు క్రమశిక్షణతో జరిపిన ఈపూరేగింపులో వివిధ ఉద్యోగ సంఘాల పతాకాలను, కోర్కెలను విపంచే బోర్డులను, తోరణాలను ప్రదర్శకులు పట్టుకొన్నారు.

ఉద్యోగుల, ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులు శ్రీ టి.వి. సుబ్బయ్య. (ప్రాథమికోపాధ్యాయసంఘం), శ్రీ నోరి రామశర్మ (జిల్లా టీచర్సుగిల్డు). శ్రీ కలగుప్త సూర్యనారాయణ (పంచాయతీరాజ్ సర్వీసెస్ యసోసియేషన్) కుమారి స్వరాజ్యం, శ్రీ నారాయణరావు (జిల్లా ప్రెసిడెన్సీల సంఘం) ఊరేగింపుకు ముందు ఎక్కారు.

మైక్ అదర్చనబడిన జీవ సుంచి నినాదాలు ఇవ్వబోయేటు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, "ఉద్యోగుల కనీస కోర్కెలు తీరేవరకు విశ్రమింపం" అనే నినాదాలతో పుత్తే జరగాలని పూరేగింపు సాగిపోతుంటే, రోడ్లమీద ప్రజలు గుమిగూడి చూచారు. కొన్నిచోట్ల ట్రాఫిక్ కంట్రోలు పోలీసులకు కొంచెంకష్టమయింది.

కొన్ని నెలల్లో రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులొకరు ప్రదర్శనలో పాల్గొంటూ "విద్యార్థులకు క్రమశిక్షణను బోధించాల్సిన ఉపాధ్యాయులైన మేము ఊరేగింపుల్లో పాల్గొనడం, కనీస అవసరాలకై ఆందోళన కార్యక్రమం చేబట్టడం వలన, ఈ పరిస్థితి ప్రభావం విద్యార్థులపై ఎలా పుంటుందో ఆనే మీమాంస మా ఉపాధ్యాయులకు మొదట్లో కలిగింది. కాని మా ప్రదర్శన క్రమశిక్షణతో సాగుతున్నది. మా అవసరాలు తీర్చక మమ్మల్ని పాఠశాలలనుంచి రోడ్ల మీద కు నడిపించిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదే అవుతుంది." అని ఆవేదన వెలిబుచ్చారు. ఊరేగింపు కళాక్షేత్రం హాలువద్దకుచేరింది.

'కళాక్షేత్రం' ఆవరణలో జరిగిన సభకు జిల్లా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు కుమారి స్వరాజ్యం అధ్యక్షత వహించారు. వేల సంఖ్యల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రత్యేకించి శ్రీ ఉద్యోగులు క్రమశిక్షణతో బ్రహ్మాండమైన ప్రదర్శనం కరిపినందుకు ఆమె అభినందించారు.

"ఈ రోజున ప్రభుత్వోద్యోగులు ప్రదర్శనం జేశారు. ప్రభుత్వం అంకే ఎక్కడోలేదు. ప్రభుత్వశాఖల్లో పనిచేసే, పరిపాలన యంత్రాంగాన్ని నడిపేది ప్రభుత్వోద్యోగులు. వీరే ప్రభుత్వం. మరెక్కడోలేదు ప్రభుత్వం. ఉద్యోగులు బజార్లోకి వచ్చారంటే, ప్రభుత్వమే బజార్లోకి వచ్చిందన్నమాట" అని అన్నారు.

తదుపరి కాసేపు సభ్యులు శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావుగారు యిలా అన్నారు.

"నిజంగానే ప్రభుత్వం బజాలనపడింది. అంతేగాదు. అందరి నోళ్ళనూ పడింది. అందరి కళ్ళలోనూ పడింది. ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహించే ప్రభుత్వఉద్యోగుల్లో అసంతృప్తి ప్రభుత్వ అసమర్థతను వెల్లడిచేస్తుంది. ప్రభుత్వం కమిటీలమీద కమిటీలు వేస్తూ 15 సంవత్సరాలనుంచి పిద్ద పెద్ద గ్రంథాలను రాయించుకొనేంది. కాని పలితం శూన్యం. ఇది మీ వొక్కరి సమస్యగాదు: దేశంలోని రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలందరి సమస్య. ధరలను అదుపులో పెట్టనూలేదు. జీతాలను పెంచనూలేదు. ఇక జీవితాలు గడవడం ఎట్లాగో చెప్పలేదు.

సమాన విద్యార్హతలు లుండి, ఒకే తరహా పనిని, బాధ్యతలను నిర్వహించుకొన్న, వివిధ శాఖల్లో పని జేస్తున్నవారికి జీతాలలో వ్యత్యాసాలుండ రాదనిన అవసరం లేదు. పనితక్కువ జేస్తూ, కేవలం సంతకాలు జేసే పున్నతోద్యోగులకు వేలకు వేలు జీతం ఇస్తూ ఎక్కువ పని భారంలో కృంగిపోయే తక్కువ తరగతి ఉద్యోగులకు తక్కువ జీతాలు ఇవ్వడం. జీతాలలో ఏకరీత వ్యత్యాసా లుండకూడ నోపలిస్తే విధానమా? అని ప్రశ్నించు ఉన్నాను."

ఆ తదుపరి శ్రీ ఎస్. సత్యనారాయణగారు మాట్లాడుతూ "నేను కాంగ్రెస్ వాదిని. పరిపాలించేది కాంగ్రెసు ప్రభుత్వం. నన్నులా సభకు పిలిచి ఇరకునపడేశారు. లలంటా నిర్భయంగానే నిజం చెప్పాల్సివుంది. మీ కోర్కెలు సమంజసమైనవి." అన్నారు.

అయన యింకా యిలా అన్నారు:

"ప్రభుత్వం చేయగలిగే చాలా చాలా చేసింది. కాని సామాన్య మానవుడికి, ముఖ్యంగా ఎస్. జి. వో. లకు చేసింది మీమీ లేదు. అందరు కోరేదీ ఉద్యోగ భద్రత. ఇది న్యాయమైన ఆందోళన అని దాన్ని కాంగ్రెస్ కాంగ్రెస్‌వాదిగానే నేనిస్తున్నాను. అంతేగాదు. మీరు సమ్మెజేసే పరిస్థితి ప్రభుత్వం సృష్టించితే, గదిగా సమ్మెజేయండి. మీ కోర్కెలను సాధించుకొండి. అందరు అన్ని ఉద్యోగులూ సమైక్యంగా ఒక ఫెడరేషన్‌గా ఏర్పాటు జేసుకొండి"

ఆ తదుపరి మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ రంగా వెంకటప్పయ్యగారు ఉపన్యసిస్తూ "ఉద్యోగుల కోర్కెలు తీర్చడానికి ప్రభుత్వం తనికి వ్యవధి కావాలనిచెబుతున్నది. 16 నిండ్లు గడిచినా ఇంకా వ్యవధికావాలని అనడం నీమాత్రం సరుకుకాదనుకుంటా. మీ ఇంటి యజమాని అద్దె చెల్లించడానికి వ్యవధి ఇస్తాడా? అప్పు ఇచ్చిన దుకాణాదారు వ్యవధి ఇస్తాడా? వచ్చిన రోగం వ్యవధి ఇస్తుందా? కాని విధానాల విషయమైన ప్రజాస్వామ్యానికి మాత్రం వ్యవధి ఇవ్వాలా? కనుక మీరంతా బక్కచిక్కి నిలబడి కోర్కెలను సాధించుకొనడానికి ముందు, మీ సంఘాలను పటిష్టం జేసుకోండి" అన్నారు.

తర్వాత ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బయ్య. ఆర్. టి. సి. ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి శ్రీ షేక్ పరీద్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ పటేల్‌గారు ఉపన్యసించారు. శ్రీ కె. బాబిరాజు ఉద్యోగుల కనీస కోర్కెలపైతీర్మానాన్ని ప్రవేశపెట్టారు. (వి.వి)

చింతలపూడిలో

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి తాలూకా ఎస్. జి. వో. సంఘం. ఉపాధ్యాయసంఘం నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం యాజమాన్యమున 18 న ప్రదర్శన జరిగింది.

ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఊరేగింపు జరిపారు. తాలూకా ఎస్. జి. వో సంఘాధ్యక్షులు అధ్యక్షతన సభ జరిగింది. ఉద్యోగుల కనీస కోర్కెలను తీర్చవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుటూ తీర్మానించారు. (వి.వి)

తెక్కలి

ఎస్. జి. ఓలు, టీచర్లు గిల్డు, ప్రాథమిక ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగులు కలసి యిచ్చిన సారధ్యకమిటీ పిలుపునందుకొని ప్రదర్శనదిగ జరిపారు.

పట్టుం ముఖ్య సభలో నాలుగువందల మంది ఉద్యోగులు ఊరేగింపు జరిపి, తరువాత బహిరంగసభ జరిపారు.

స్థానిక ఎస్. జి. ఓల సంఘ అధ్యక్షులు శ్రీ జి. వి. సీతారామమూర్తి సభకు అధ్యక్షత వహించారు. సంఘ కార్యదర్శి శ్రీ పి. వాసుదేవరావు. ప్రదర్శన ప్రాముఖ్యాన్ని గురించి వివరించారు. వేతనాల వ్యవస్థను గూర్చి పట్టతో నిర్ణయించాల్సిన అవసరాన్ని గురించి శ్రీ యు.ఎస్. దాస్ వివరించారు. ప్రాథమికోపాధ్యాయసంఘ ఉపాధ్యక్షులు శ్రీ జి. నరసింహులు ఉద్యోగులపరిస్థితులను గురించి, జీవనవ్యయసూచికను గురించి తెలియజేశారు. కో-ఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రారు శ్రీ జి. రామకృష్ణ, గత ఇరవై సంవత్సరాల ఆర్థిక పరిస్థితులను గురించి సమీక్షచేసి, అందరూ కలసి పనిచేయాలని ఉద్బోధించారు. విద్యా విస్తరణాధికారి శ్రీ వీరభద్రంగారు కూడా ప్రసంగించారు.

పదిరూపాయలు జీతం పెంపాలని కోరుతూ తీర్మానించారు.

విదేశాల్లో భారత్‌పై పాక్ విద్వేషప్రచారం

కొలంబోలో పాకిస్తాన్ ప్రతినిధివర్గం పత్రికాగోష్ఠి

కొలంబో, ఏప్రిల్ 17

ప్రస్తుతం విదేశాలలో పర్యటిస్తున్న పాకిస్తాన్ ప్రతినిధివర్గం భారతదేశంపై ఎలాంటి విద్వేష ప్రచారం కొనసాగిస్తున్నదో ఈ ప్రతినిధివర్గం ఇక్కడ ఈ సాయంత్రం పాకిస్తాన్ హైకమిషనర్ నివాసభవనంలో జరిపిన పత్రికాగోష్ఠి వెల్లడిస్తుంది.

ఈ ప్రతినిధివర్గానికి ప్రధాన ప్రతినిధి శ్రీ పరేడ్ జాఫ్రీ "భారతదేశంలో ప్రజాస్వామ్యం వైఫల్యం పొందుతోంద"ని "అమెరికా సప్తమనౌకాదళం భారతదేశానికి చెందిన హిందూమహాసముద్ర ప్రాంతంలో ఉన్నద"ని కొన్ని ప్రకటనలు చేశారు. శ్రీ జాఫ్రీ పాకిస్తాన్‌లో ఒక ప్రఖ్యాత పాత్రికేయుడుగా పేరు పొందారు.

శ్రీ జాఫ్రీ చేసిన ప్రకటనలపై విలేకరులు ప్రశ్నించగా, కొలంబోలో పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ ఎన్వార్ మురాద్, తత్ప్రకటనలను సరిచేస్తున్నట్టు కన్పించారు.

కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమే అయితే, అటు పాకిస్తాన్, ఇటు సింహాలు మొత్తంగా కూడా భారతదేశ అంతర్భాగాలు అవుతాయని వాదించడానికి శ్రీ జాఫ్రీ విపరీతప్రయత్నం చేశారు. బ్రిటిషువాళ్ళు ద్విప్పీకరించి సింహాలాన్ని ఒకవుడు పరిపాలించివున్నారు. గనుకనే తాను అలా వాదిస్తున్నానని ఆయన అన్నారు.

ఈ ప్రతినిధివర్గం ఇచ్చిన పిలుపే మరొక చేలుకుదర్పించింది. కాశ్మీరుసమస్యపై ఈనెల లన్నీ పాకిస్తాన్‌కు సంపూర్ణమైన, పట్టి మినహాయింపులూలేని త్రియాశీలమైన మద్దతు నివ్వడానికి ముందుకు వచ్చినందుకు ఈ ప్రతినిధివర్గంవారు వెల్లడించారు.

అలీన విధానంపైకూడా శ్రీ జాఫ్రీ తన అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ, ఈరోజు ప్రసారంలో "రెండు రెండు అలీన దేశాలున్నాయి. అవి ఐక్యఅరబ్ రిపబ్లిక్, సింహళం అని అన్నారు. అలీన రాజ్యాలని చెప్పనదే అనేక దేశాలకంటె పాకిస్తాన్ మరింత మేలుగా అలీనంగా ఉన్నదని శ్రీ జాఫ్రీ చెప్పుకొన్నారు.

కాశ్మీర్ సమస్యపై సోవియట్ రష్యా తన వైఖరిని "పునరాలోచన" చేస్తున్నదని ఆయన అన్నారు. ప్రస్తుతం పాకిస్తాన్, సోవియట్ రష్యాల ప్రతినిధుల మధ్య కాశ్మీర్ సమస్యపై రహస్య చర్చలు జరుగుతున్నాయని శ్రీ జాఫ్రీ చెప్పాడు. అయితే ఈ సంప్రదింపులు ఎక్కడ, ఏ స్థాయిలో జరుగుతున్నాయో తనకు తెలియదు.

కాశ్మీరును భారతదేశంలో విలీనం చేయాలనే తన నిర్ణయాన్ని భారతదేశం వాస్తవంగా ఆచరణలో పెట్టినట్లయితే, ఈ సమస్యపై తాడోపేడో తేల్చివేస్తామని ప్రతినిధివర్గ సభ్యులు పదేపదే బెదరించారు.

"కాశ్మీర్ గోవా కాదు. ఈ సమస్యలో 50 లక్షల మంది ప్రజల భవిష్యత్తు ఇమిడి ఉంది. ప్రజలు తిరుగుబాటు చేశారు" అన్నారు శ్రీ జాఫ్రీ.

ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఖ్వాజా షహబుద్దీన్ మరికొంత ముందుకు వేసి, "భారతదేశం తాను చెప్పే బెదిరింపును ఆచరణలో పెట్టినట్లయితే, అక్కడి ప్రజలు తిరుగుబాటు ఉద్యమిస్తే, పాకిస్తాన్, భారతదేశం రెండూ కూడా ప్రమాదంలో చిక్కుకొంటాయి. అట్టి పరిస్థితిలో శాంతికి భంగం కలిగి, పరిణామం ఇతర దేశాలుకూడా ప్రమాదంలో ఇరుక్కుపోవచ్చు" అని బెదిరించారు.

భారతదేశం కాశ్మీర్‌ను సైనిక బలంతో ఆక్రమించుకొని ఉన్నప్పటికీ, అక్కడి ప్రజలు గత జనవరిలో తమగోడు చేరలని, శ్రీనగర్ యాత్రకు ప్రజల హస్తగతమైన దున్నదని ఆయన చెప్పుకున్నారు.

ఈ 'అనధికార' ప్రతినిధివర్గం నేతృత్వంలో సింహళప్రభుత్వ రక్షణ, విదేశాంగ మంత్రిత్వశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఫెలిక్స్ ఆర్. డి. యస్. బండారునాయకేను, ఈ శాఖ శాశ్వత కార్యదర్శి శ్రీ ఎస్.క్యూ.డి. యాన్‌సు కలుసుకొన్నది.

సాహిబ్ గంజ్‌లో మరికొన్ని అరెస్టులు

పాఠశాలలో బాంబు పేలుడు సందర్భంగా

సాహిబ్‌గంజ్, ఏప్రిల్ 19

గత గురువారంనాడు స్థానిక పాఠశాలలో జరిగిన బాంబుపేలుడు సందర్భంగా శనివారం నాటి రాత్రివరకు మరో 12 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

శుక్రవారంనాడు అరెస్టుచేసిన 48 మందితో కలుపుకొని యింతవరకు మొత్తం అరెస్టు అయినవారి సంఖ్య 60.

ఈ నాంబు ప్రేలుడువలన జరగకపోతే, మరో యిద్దరికి గాయాలు తగిలాయి.

ఆక్రమ చర్యలలో పాల్గొంటున్నారనే నేరారోపణపై పట్టణంలోనూ, చుట్టుపట్ల గ్రామాలలోనూ పోలీసులు మరో అయిదుగురిని కూడా అరెస్టు చేశారు.

అశోకమెహతా అనుచరుల సమావేశం

లక్నోలో మహాసభ జరపాలని నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

మే 22 వ తేదీనుండి లక్నోలో మూడు రోజులపాటు సోషలిస్టు కార్యకర్తల మహాసభ జరిపేందుకు పి. యస్. పి. లో అశోక మెహతా గ్రూపుకు చెందిన సారధ్యసంఘం నిర్ణయించింది.

కాంగ్రెసు సభ్యులతో సహా సోషలిజంలో విశ్వాసం గలవారందరిని ఈ మహాసభకు ఆహ్వానించాలనికూడ నిర్ణయించింది.

ఈ సమావేశానికి శ్రీ ఈశ్వరలాల్ దేశాయి అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు వాదులతోసహా ప్రజాస్వామిక సోషలిస్టు శక్తుల సమీకరణకు అనుకూలంగా చర్చలు సాగాయని సమావేశ ప్రతినిధి తెలియజేశారు.

సమావేశంలో పాల్గొన వలసిందిగా శ్రీ అశోక మెహతాను ఆహ్వానించారు. దేశంలోని రాజకీయ పరిస్థితిపై ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు.

సమావేశానికి హాజరయిన 32 మందిలో అనేకమంది పార్లమెంటు సభ్యులుకూడ ఉన్నారు. శ్రీ యు ఆర్ లు గురుపాదస్వామి, ఇందాసింగ్, చంద్రశేఖర్, జస్వంత్‌మెహతా, యోగేంద్రజా. రాజేంద్రబారువా మొదలగు ప్రముఖులు వీరిలో ఉన్నారు.

పునరావాసశాఖమంత్రిగా శ్రీ త్యాగి నియామకం

శ్రీ అతుల్య ఘోష్ ప్రయత్నాల ఫలితమని పరిశీలకుల భావం

కలకత్తా, ఏప్రిల్ 19

పునరావాస మంత్రిత్వశాఖనుండి శ్రీ ఖన్నాను తొలగించి, ఆ పదవిలో శ్రీ మహావీరత్యాగిని నియమించటం శ్రీ అతుల్యఘోష్ చేసిన ప్రయత్నాల ఫలితమేనని, పశ్చిమ బెంగాల్‌లోని అభిప్రాయానికి యిదొకరకంగా అంగీకరించటమేనని ఇచ్చట రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

శ్రీ అతుల్యఘోష్‌కు హాజీ పునరావాస శాఖామంత్రి శ్రీ ఖన్నాకు మధ్య సరిదైన సంబంధాలు లేని విషయం కొంతకాలంగా తెలిసిన విషయమే. దండకారణ్య అభివృద్ధి అథారిటీ అధ్యక్షునికి, శ్రీ ఖన్నాకు మధ్య సంబంధాలు కూడా సరిగాలేవు.

ఈ ప్రాజక్టు కార్యక్రమం నెమ్మదిగా జరగటానికి దండకారణ్య అభివృద్ధి అథారిటీలోని కీచులాటలే ఎక్కువగా కారణం అనే దానిలో రహస్య మేమీ లేదు.

దండకారణ్య అభివృద్ధి అథారిటీ అధ్యక్షులు శ్రీ కైలాస్ గుప్త పంపించిన సూచనలను శ్రీ ఖన్నా నిరాకరించిన విషయాన్ని కలకత్తాలోని కొన్ని పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి.

కాంతిశీలురు కేంద్ర ప్రభుత్వం చేయవలసినంత చేయటం లేదనీ, చేసిందేమీ కాదనీ అలవాటు పడినవే యిన పరిమిత చైనా నాయకులు తమ అశలన్నీ పెట్టుకొన్నారు.

చైనానాయకుల అడుగుజాడలను అనుసరిస్తున్న ఈ ముఠా పట్టుకలనే ఏ విధంగా కనిపిస్తే దాని నీడనే కమ్యూనిజంతో పోరు సాగించడానికి పంచిన్నులలోనున్న ద్రోహులూ, ఫ్లేటు ఫిరాయింపుదారులూ హాయి అనుసరిస్తున్నారు.

అంతేకాదు. వీరు పెట్టుబడిదారీ దేశాలలోని పాలకవర్గాల పక్షపాతులేగా. అభివృద్ధినిరోధక విధానాలుగల ప్రజలలో పుట్టుకతోనే మైత్రి అంతర్భావాన్ని ఉపయోగించుకో గోరుతున్నారు. తమకు రాజకీయాలు తెలియని, అనుభవం ఏమీ లేని కోట్లకొలది మంది ప్రజలు, తీవ్ర రాజకీయ పోరాటంలోకి కలిసివస్తున్నారు. ఈ పక్షాలో చైనా నాయకులు తమ దుందుడుకు దారాలను ప్రకటించడంలో ఉపయోగించే "అత్యంత తీవ్రవాద" పదజాలం కొంతవరకు ఉపయోగపడుతుంది. పారిశ్రామిక కార్మికవర్గం అసలే లేని, వున్నా స్వల్పంగా మాత్రమే వున్న చోటలోనూ, పెటీ బూర్జువా రాత్రిర దోరణులకు బలం వున్నచోటా విప్లవ నాయకులకు తగినంత నిర్దాక్షిణ్య పరిజ్ఞానం లేనిచోటా మాదానికి సమ్మతి కనబడవచ్చు.

"ఆధునికరిజినిజం"తోపోరాడడం పేచుగల చైనా నాయకులు తమ లెనినిస్టు వ్యతిరేక వంతాసూ, విచ్ఛిన్న కార్యకలాపాలనూ దాచి పెట్టుకున్నారు. తా మొక్కటే "విప్లవకారుల" మనీ, మార్క్సిస్టు లెనినిస్టు పార్టీలు "రిజిజినిస్టులు"ని నామకరణం చేశారు. మితవాద - అతివాద అవకాశవాదాలకు వ్యతిరేకంగా ప్రవంచ కమ్యూనిస్టు పుడ్యమం నడిపిన పోరాటాల అసలు చరిత్ర నెరగని వారూ, మన మహా సిద్ధాంతం యొక్క అసలు విషయాన్ని అర్థం చేసుకోకుండా విప్లవ పోరాటాల బాహ్యరూపాలు మాత్రమే గమనించే వారూ తప్ప ఈ మాటల నెవ్వరూ నమ్మరు.

పిడివాద పనులూ, పెటీ బూర్జువా విప్లవవాదులూ సృజనాత్మకమైన మార్క్సిజాన్ని అనుసరించేవారిని రిజిజినిస్టు వంథా ననుసరిస్తున్నారంటూ అర్థంలేకుండా నిందిస్తూండడం కమ్యూనిస్టు పుడ్యమ చరిత్రలో అనేక సార్యాయాలు జరిగినవి.

ఉదాహరణకు 1920 ఆకరాలు కాలంలో డచ్ దేశపు అతివాద కమ్యూనిస్టు జి. గార్దర్ (తాయనను కామిన్‌టర్న్ నుంచి తొలగించారు) లెనిన్‌కు ఒక బహిరంగ లేఖ వ్రాశారు. దానికి సమాధానమే లెనిన్ వ్రాసిన "వామపక్ష కమ్యూనిజం, ఒక బాలరిష్టం". దానిలో ఆయన (గార్దరు) ఇట్లా వ్రాశారు. "గతంలో సోషల్ డెమాక్రాట్లు చేసిన పనినే నేను నువ్వూ, కామిన్‌టర్నూ (మాతో ఇవ్వబోతున్నవి) చేస్తున్నారు .. పశ్చిమ యూరపులో కార్మిక వర్గోద్యమంలో వచ్చిన అభివృద్ధిని పట్టి రెండు ధోరణులు కనిపిస్తున్నాయి. మేము బాగ ధోరణి, అవకాశవాద ధోరణి-మీరేమో నీవు అవకాశవాద ధోరణిని బలపరుస్తున్నావు. కామ్రేడ్ లెనిన్!... మార్క్సిస్టు నాయకుడివిగా వున్నవాడివి అవకాశవాద నాయకుడిని అలా పోషిస్తావు."

ప్రపంచ చరిత్రలోకే మహత్తరమైన ఆ విప్లవకారుడిమీద విసిరిన ఆ విమర్శలు నేడెందరికి గుర్తున్నాయి?

విచ్ఛిన్నకారులైన చైనావారు అపలంబించిన పద్ధతులు ప్రపంచంలోని మార్క్సిస్టు-లెనినిస్టులు నవరినీ మోసగించవు. ఈ పార్టీలలోని అత్యధిక సంఖ్యాకులు చైనా పార్టీ కేంద్ర కమిటీ నాయకులవలంబిస్తున్న, లెనినిజానికి వ్యతిరేకమయిన దుందుడుకు ధోరణిని బహిరంగంగా ఖండించారు. చైనా నాయకుల మూఢాత్మతంతో కూడిన విచ్ఛిన్నకర చర్యలను ఖండిస్తూ ప్రపంచ కమ్యూనిస్టు పుడ్యమం ఈనాడు సరియైన ఒకే వంతాను హర్మిస్టు - లెనినిస్టు వంతాను అనుసరిస్తూందని చెప్పవచ్చును.

లెనిన్ నిర్మించిన మనపార్టీ ఇతర సోదర పార్టీలలోకలసి, అటు మితవాదులనుంచీ, ఇటు అతివాదులనుంచీ వచ్చే అవకాశవాద ధోరణులకు వ్యతిరేకంగా అవిరామంగా పోరాడుతుంది. సోదరపార్టీలలో ఐక్యతకోసమూ, ప్రపంచ విప్లవోద్యమ దళాలన్నిటి ఐక్యతకోసమూ, విజయవంతమైన మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంతాల పరిరక్షణకోసమూ అవిశ్రాంతంగా పోరాడుతుంది.

7

పెట్టిబూర్జువా, జాతీయవాద సవ్య-ట్రాట్స్కీవాద తప్పు ధోరణుల ప్రమాదం

చైనా కమ్యూనిస్టు నాయకుల లెనినిస్టు వ్యతిరేక తప్పుడుధోరణుల్ని విమర్శించడమూ, రాజకీయ అంచనాలు తేల్చడం పరకే సోవియట్ కమ్యూనిస్టులూ, ప్రపంచంలోని ఇతర మార్క్సిస్టు-లెనినిస్టులూ సంతృప్తిపడి వూరుకోరు. మన మందరం తప్పకుండా ఒక ప్రశ్న వేస్తాం: ఎంతో విప్లవ పోరాటానుభవమూ, నూతన సమాజ నిర్మాణానుభవమూ గల చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం వంటిది ప్రపంచ కమ్యూనిస్టు పుడ్యమాన్ని వ్యతిరేకించే వంథాను ఎందుకు చేపట్టింది? చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని వ్యతిరేకిందలో మనం ఎవరిని వ్యతిరేకిస్తున్నాం?

ఈవేళ చైనా నాయకత్వం బాహాటంగా వ్యక్తపరుస్తున్న భావాలు, ప్రతిపాదనలూవంటి వానితో అనేకసందర్భాలలో లెనినిజం బాహాటాటా తలపడవలసివచ్చిందని మన పార్టీ అనుభవమూ, అంతర్జాతీయ కార్మిక వర్గోద్యమపు అనుభవమూ కూడ మనకు చెప్తుంది. అయితే తమ వెనుకటివారు చెప్పినవే ఈ నాడు వీరు మళ్ళీ వల్లె వేస్తున్నా రనలేము. పాత భావాలను నూతనపరిస్థితులకూ, తమ అవసరాలకూ అనుగుణంగా సవరించుకొన్నారు.

ముఖ్యంగా మితవాద, అవకాశవాదానికి వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో బోల్షెవిజం పెరిగింది, బలపడింది. రాటదేరింది అని లెనిన్ చెప్పారు. ఆయన ఇట్లా వ్రాశారు: కార్మిక వర్గోద్యమంలో బోల్షెవిజాన్ని ప్రవాన శత్రువు ఇదే" రెండో వేపున బోల్షెవిక్కులు అనుభవాలలో మరొక అంశం కూడా ఉన్నదన్నారు ఆయన. ఆ విషయం బయటి ప్రపంచానికి ఆట్టే తెలియదు. "వామపక్ష కమ్యూనిజం ఒక బాలరిష్టం"అనేవు స్తకంలో ఇలావ్రాశారు: 'పెటీ బూర్జువా విప్లవవాదంలో అరాజ్యవదవు వాసనలు ఉంటాయి. దీనినుంచి కొన్నిటినీ అది సంగ్రహిస్తుంది. పట్టువిడువులేని కార్మిక వర్గ పోరాటానికి కావలసిన సరిస్థితు లు. అవసరాలు ప్రధానంగా దానిలో ఉండవు. దానితో సుదీర్ఘ కాలం జరిగిన పోరాటంలో బోల్షివిజం పెరిగింది, రూపు పొందింది. రాటు తేలింది."

[కలెక్టెడ్ వర్క్స్, సం.31, పుట 15,16]

వెనకటికాలపు సిద్ధాంత విషయాలను గురించి ఆవసరం వున్నా, లేకున్నా పునరావృత్తం. చరిత్రలో పోలికలు తీయడం అంటే మహా హుషారు చూపించే చైనా నాయకులు బోల్షివిక్కులు అనుభవాలను గురించిన ఈ అంశం గురించి అసలు హడావిడిగా మాట్లాడుతూనా దాటవేయడం గమనించదగిన విషయం ఇదేనో యాదృచ్ఛికం కాదు. పెటీబూర్జువా "విప్లవ కారితత్వం" అని ఎగతాళిచేస్తూ చేర్కొన్న పెటీ బూర్జువా విప్లవవాదాల్ని గురించి లెనిన్ చెప్పిన మాటలన్నీ చైనా నాయకత్వం తెస్తున్న సిద్ధాంత రాజకీయ భావాలకూ, ప్రతిపాదనలకూ సరిగా అతుకుతాయి.

లెనిన్ ప్రాసిన అసంఖ్యాక రచనలలో పెటీ బూర్జువా విప్లవ వాదాన్ని అన్ని కోణాల నుంచీ వివరించాడు, మన పార్టీ నిర్ణయాలలో, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సభలలో అ వివరణ వుంది. చిన్న అస్తిమని ప్రత్యేక స్థితి అటువంటిదనీ, అతను 'అతి తీవ్ర విప్లవవాదాన్ని' అతిసులభంగా అందుపోగలడనీ అయితే ఆత్మ నిగ్రహం గాని, నిర్మాణ పటుత్వం గాని, క్రమశిక్షణగాని స్థిరత్వం గాని చూపలేడనీ, ఆ మూలమంచి బూమూలకు అతి సులభంగా దూసుకు పోతాడనీ ఆయన చెప్పారు.

ఇతర పార్టీలు "చేనికన్నా పెట్టీ బూర్జువా తోంది.

కాబో క్రేసులపద్ద పనిచేయడానికి ఒక విండ్‌మేల్ పరిపోవాడని రాక్ లేబర్‌పార్టీ చేసిన నిర్ణయానికి అనమ్మతిగా ఈ సమ్మె ప్రారంభించబడింది.

శ్రీ లక్ష్మణస్వామి ముదలియార్ కమిటీ

విచారణ ప్రారంభం

బెంగుళూరు, ఏప్రిల్ 19

డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి ముదలియార్ అధ్యక్షతన, ఒకే రకమైన కళాశాలకు నిధులుండడానికి నియమించిన ప్రత్యేక కమిటీ నేడిచ్చట సమావేశమైంది.

కర్నాటక, మైసూరు రెండు విద్యాలయాల్లో ఒకే రకమైన జీతాలు ఉండాలనే విషయం పై అనేక మంది రాయబారు వర్గాలు చెప్పిన అభిప్రాయాలను విన్నాడు.

ఈ నెలాఖరు లోపల యీ కమిటీ తన పర్యవసానపు నివేదికను సమర్పించు తుందని అనుకుంటున్నారు.

జీతాల వ్యవస్థ, వేతనాలస్కేళ్లు, ఉచ్చుడి సిలబస్ క్రమశిక్షణ మొదలయిన విషయాలపై తన సూచనలు యివ్వవని ఈ కమిటీ ని కోరారు.

డా. సోకర్నో భారతదేశ సందర్శన

వర్షఋతువుకు ముందే రాపచ్చునని భావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

మలేషియా వివాదం మూలకంగా అధ్యక్షులు సోకర్నో భారతదేశ సందర్శన తేదీ నిశ్చరంగా నిర్ణయించ నప్పటికీ రెండవ తేదీకి ముందుగానే రావచ్చునని తెలుస్తోంది.

కేంద్ర ఆహార, వ్యవసాయశాఖా మంత్రి శ్రీ సర్దార్ స్వరణ్‌సింగ్‌ను అధ్యక్షులు సోకర్నోకలుసుకొన్నప్పుడు, తనకు భారతదేశం రావాలని ఉందనీ, ప్రధాని నెహ్రూను కలుసుకోవాలనే మంచి రాయబార వర్గాలు చెప్పిన అభిప్రాయాలను విన్నాడు.

ఈ నెలాఖరు లోపల యీ కమిటీ తన పర్యవసానపు నివేదికను సమర్పించు తుందని అనుకుంటున్నారు.

జీతాల వ్యవస్థ, వేతనాలస్కేళ్లు, ఉచ్చుడి సిలబస్ క్రమశిక్షణ మొదలయిన విషయాలపై తన సూచనలు యివ్వవని ఈ కమిటీ ని కోరారు.

ధరల అదుపుకై బీహారు శాసనసభ ఎదుట ప్రదర్శనలు

పాట్నా, ఏప్రిల్ 20

పారిశ్రామిక కార్మికులు, వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు, మధ్య తరగతి ఉద్యోగులు మొదలైనవారు దాదాపు 25 వేల మందికి పైగా, వేతనాలు పెంచాలని అధికధరలను అదుపులో పెట్టాలని, అధిక పన్నుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8 న బీహార్ శాసనసభముందు